RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 14.10.2025 | సంపుటి :12 సంచిక : 84 | పేజీలు :12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సంక్షేమ హాస్టళ్లలో మౌలికవసతులు కల్పించండి

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చిత్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు

అత్యవసర ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి రూ.60కోట్లు విడుదల

- భోజనం, జీతాలు, మౌలిక సదుపాయాలకు కేటాయింపు
- హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
- విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్
- విద్యార్థులకు అందించే భోజనంపై టెక్నాలజీ ద్వారా క్వాలిటీ చెక్
- వైద్య కళాశాలలతో హాస్టళ్ల అనుసంధానం.. విద్యార్థులకు వైద్య పరీక్షలు
- సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష
- వైద్య సేవలు, విద్యా సాంకేతికత, తనిఖీలకు ప్రత్యేక యాప్‌లు

హైదరాబాద్(జనంసాక్షి): బీసీ, ఎస్సీ , ఎస్టీ , మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో అత్యవసర పనులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.60 కోట్లు కేటాయించింది. ఈ నిధు లను హాస్టళ్లలో డైట్ ఛార్జీలు , తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, హాస్టళ్లలో మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వాటిని వినియోగించుకునే వెసులుబాటు కలిగించింది. హాస్టళ్లకు కేటాయించిన నిధుల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా శాఖల సీనియర్ అధికా రులకు అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ గృహాలు, విద్యా సంస్థలపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు, బోధన , బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపుకు ఏర్పాట్లు చేయా లని సీఎం ఆదేశించారు. పూర్తి స్థాయి డేటా... జవాబుదారీతనం ఉండాలని ఆయన అన్నారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను తెలుసుకునేందుకు యాప్‌ను ఉపయోగించాలని సీఎం సూచించారు. విద్యార్థులకు విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన, పోషకా హారం అందేలా చర్యలు తీసుకోవాలని... దాంతో వారికి లభించే కేలరీలను తెలుసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫాంలు, పుస్తకాలు సకాలంలో సక్రమంగా అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులు నిర్ధరించాలని సీఎం సూచించారు. హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, ఇతర వసతులు, వాటి నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని

మిగతా 2లో..

జూబ్లీహిల్స్‌లో మొదలైన నామినేషన్ల సందడి

ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదల • 21 వరకు నామినేషన్ల స్వీకరణ

22న పరిశీలన, 24న ఉపసంహరణ గడువు • వచ్చే నెల 11న పోలింగ్, 14న కౌంటింగ్

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల పక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. నామినేషన్లను స్వీకరించడానికి చివరి తేదీ అక్టోబర్ 21 మంగళవారంగా

మిగతా 2లో..

దరఖాస్తు రుసుంను తిరిగిచ్చేలా ఆదేశించండి

- కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్
- అబ్కారీశాఖ కమిషనర్‌కు ధర్మాసనం నోటీసులు
- విచారణ రెండు వారాలకు వాయిదా

2లో..

తుంగతుర్తికి దేవాదుల నీళ్లు

- రూ.1000 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి
- ఎస్సారెస్పీ నీటి సరఫరాకు కృషి
- కాలువలు,లైనింగ్ మరమ్మతులకు చర్యలు
- ఎస్సారెస్పీ ఫేస్-2 సాధించిన ఘనత ఆర్డీఆర్‌దే
- చరిత్రలోనే పదిలంగా ఉండేలా ఎస్సారెస్పీ-2కు ఆర్డీఆర్ పేరు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల నీరు అందించాలన్నదే కాంగ్రెస్ పార్టీ సంకల్పమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.అందుకు గాను 1000 కోట్ల అంచనా వ్యయం తో ప్రతిపాదనలు సిద్ధమౌతున్నాయని వెల్లడించారు.సూర్యాపేట జిల్లా అభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా కార్యకర్తల అభిప్రాయాలను సేకరించేందుకు గాను సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. పార్టీ పరిశీలకుడు సారత్ రౌత్,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి,డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిగతా 2లో..

లాలూ కుటుంబానికి ఢిల్లీకోర్టు షాక్

- రైల్వే కాంట్రాక్ట్ కేసులో అభియోగాలు నమోదు చేయాలని ఆదేశం
- ఎన్నికల వేళ బీహార్‌లో సంచలనం..

ఢిల్లీ(జనంసాక్షి): బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికిఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఐఆర్‌సీటీసీ కుంభకోణం కేసుకు సంబంధించి బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆయన సతీమణి రబ్రీ దేవి, తేజస్వీ యాదవ్‌లపై అభియోగాలు మోపాలని ఢిల్లీ కోర్టు సోమవారం ఆదేశించింది.అభియోగాలను నమోదు చేసింది. దీంతో కేసు విచారణ

మిగతా 9లో..

మేడారం అభివృద్ధికి రూ.212 కోట్లతో

మాస్టర్ ప్లాన్

ఇంకా నిధులు అవసరమైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం

- అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం
- గడువులోగా పనులు పూర్తి చేయాలి
- మంత్రి సీతక్కతో కలసి సమీక్ష పొంగులేటి సమీక్ష
- రూ.70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదని స్పష్టం చేసిన మంత్రి

ములుగు(జనంసాక్షి): మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించాంమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాంమని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు.

మిగతా 12లో..

ఆర్థిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

జోయల్ మోకిర్, ఫిలిప్ అఘియాన్, పీటర్ హెూవిట్‌లను వరించిన పురస్కారం

స్టాక్‌హెూమ్(జనంసాక్షి): ఆర్థిక శాస్త్రంలో ఈ ఏడాది ముగ్గురికి నోబెల్ పురస్కారాన్ని ప్రకటించారు. జోయల్ మోకిర్, ఫిలిప్ అఘియాన్, పీటర్ హెూవిట్‌లను ఈ అవార్డు వరించినట్లు ఇవాళ స్టాక్‌హెూమ్‌లో నోబెల్ కమిటీ వెల్లడించింది. ఆవిష్కరణలతో జరిగే ఆర్థిక ప్రగతిని ఈ శాస్త్రవేత్తలు వివరించినట్లు నోబెల్ కమిటీ తన ప్రకటనలో

మిగతా 2లో..

మంత్రుల మధ్య వివాదాలు సమాచారలోపం వల్లే..

- ఇది చాలా చిన్న అంశం.. ఇది మా కుటుంబంలోని సమస్య
- దీన్ని మేమే పరిష్కరించుకుంటాం: మహేశ్ కుమార్ గౌడ్
- మల్లికార్జున ఖర్గేను పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు

న్యూఢిల్లీ(జనంసాక్షి): మంత్రుల మధ్య వివాదాలు చాలా చిన్న అంశమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఇది తమ కుటుంబం లోని సమస్యని, తామే పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు. సమాచారలోపం వల్లే మంత్రుల మధ్య వివాదాలు తలెత్తాయన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను దిల్లీలో ఆయన పరామర్శించారు. ఇటీవల ఖర్గేకు వైద్యులు పేస్‌మేకర్ అమర్చిన సంగతి తెలిసిందే. ఖర్గేతో భేటీ అనం తరం మహేశ్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే సహా ఇటీవల

మిగతా 2లో..

మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర

ఉదయిస్తోంది

యుద్ధభూమిలో శాంతి వీచికలు మొదలయ్యాయి.. తుపాకులు మూగబోయాయి

ఇజ్రాయెల్‌లో స్వర్ణయుగం ప్రారంభమైంది • ఆ దేశ చట్టసభలో ట్రంప్ ప్రసంగం

- థాంక్యూ బీబీ..గొప్పపని చేశావంటూ నెతన్యాహుకు ప్రశంసలు
- అమెరికా ఇజ్రాయెల్‌కు ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ

టెల్‌అవీవ్(జనంసాక్షి): రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్ప పని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును

మిగతా 2లో..

బందీల విడుదల షురూ..

- అమల్లోకి వచ్చిన గాజా ఒప్పందం
- రెండు విడతల్లో 20 మందిని రెడ్‌క్రాస్‌కు అప్పగించిన హమాస్
- ప్రతిగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసిన ఇజ్రాయెల్

2లో..

నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ అన్నివిధాలా అర్హుడు

- వచ్చే సంవతరం పురస్కారానికి ఆయన పేరును ప్రతిపాదిస్తాం
- అందుకు అన్ని దేశాలు సహకరించాలి
- శాంతి స్థాపన కోసం ఆయన చేస్తున్నంతగా ఎవరూ చేయడం లేదు
- ఇజ్రాయెల్ కనేసెట్ స్టాండింగ్ ఓవేషన్
- ట్రంప్‌కు ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఆనర్' ప్రకటన

వార్త 2లో

పూరణ్ కుమార్ ఆత్మహత్య దారుణం

- నిందితులపై చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది
- ప్రధాని, హోమంత్రి రాజ్యాంగ బాధ్యతను నిర్వర్తించాలి
- ఈ సంఘటన మానవ హక్కుల ఉల్లంఘన : డిప్యూటీ సీఎం భట్టి
- బాధిత కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఫోన్లో పరామర్శ

చండీగఢ్(జనంసాక్షి): తెలంగాణకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి వై.పూరన్ కుమార్ మరణం నన్ను తీవ్రంగా బాధించింది. ఇది నిజంగా చాలా దురదృష్టకరమైన ఘటన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ఇటీవల కుల వివక్ష భావన, ఉన్నతాధికారుల మానసిక వేధింపుల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడిన అడిషనల్ డీజీ పురణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు.

మిగతా 2లో..

ఇందిరమ్మ రాజ్యమంటే ఇల్లు కూలగొట్టడమా?

- జీసీ రిజర్వేషన్లపేరుతో మోసం చేశారు
- బీఆర్ఎస్ విస్తృత కార్యకర్తల సమావేశంలో : కేటీఆర్
- కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి: హరీశ్ రావు

2లో..

కాంగ్రెస్ దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోంది

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అక్రమాలను అరికట్టండి
- ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు

పూరణ్ కుమార్ ఆత్మహత్య దారుణం

ఈ సందర్భంగా కుమార్ భార్య అమ్నీత్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్లో పరామర్శించి సంఘీభావం తెలిపారు. పూరన్ కుమార్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్థానిక మీడియాతో మాట్లాడారు. హరియాణాలో అదనపు డీజీ గా పని చేసిన ఆయన, అత్యంత ప్రతిష్టాత్మకమైన 'రా' విభాగంలో కూడా సేవలందించారు అని తెలిపారు. ఉత్తమ సేవలకు గాను రాష్ట్రపతి మెడళ్ళను కూడా అందుకున్న ప్రతిభావంతులు ఆయన. అలాంటి గొప్ప అధికారి ఈ నెల 7 న ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలచి వేసే అంశం అని డిప్యూటీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు ఆయన రాసిన ,మరణ వాగ్మూలం (సూసైడ్ నోట్) లో డీజీపీ కపూర్, ఎస్పీ నరేంద్ర అనే ఇద్దరు అధికారులు తనను అడుగడుగునా అవమానించి, వేధించడం వల్లే చనిపోతున్నానని స్పష్టంగా పేర్కొన్నారు అని తెలిపారు. చట్టం ప్రకారం ఇలాంటి సాక్ష్యం ఉన్నప్పుడు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి కదా అన్నారు. అయితే, రోజులు ఏడు రోజులు గడుస్తున్నా హర్యానా ప్రభుత్వం, చండీగఢ్ పోలీసులు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది అని డిప్యూటీ సీఎం తెలిపారు.

కాంగ్రెస్ దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోంది

హైదరాబాద్(జనంసాక్షి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలను కాంగ్రెస్ నేతలు ప్రలోభపెడుతున్నారని, ఓటర్లను భయపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు కాంగ్రెస్ పై రాష్ట్ర ఎన్నికల సంఘానికి సోమవారం బీఆర్కే భవన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో పలు అంశాలని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ నేతలు పెద్ద కుట్రకు తెరలేపారని ఆక్షేపించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ అవుతోందని అంటుంటే, జూబ్లీహిల్స్‌లో మాత్రం కాంగ్రెస్ నేతలే ఓటు చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 20 వేల దొంగ ఓట్లని సృష్టించారని ఫైర్ అయ్యారు. ఆధారాలతో సహా రాష్ట్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశానని తెలిపారు. కొవ్వూరి కార్తీక్ పేరుతో మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని.. దీపక్ శర్మ అనే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. కింది స్థాయి అధికారులు కాంగ్రెస్‌తో కుమ్మక్కై దొంగ ఓట్లను సృష్టించారని మండిపడ్డారు. దొంగ ఓట్ల పైన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌తో కుమ్మక్కైన కింది స్థాయి అధికారులపైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేలోపు 20 వేల దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక జరగాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

సంక్షేమ హాస్టళ్లలో మౌళికవసతులు కల్పించండి

ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలని సీఎం ఆదేశించారు. హాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ , ప్రైవేట్ వైద్య కళాశాలలు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు , ఏరియా ఆసుపత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలని సీఎం సూచించారు. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు , అదనపు కలెక్టర్లు తరచుగా హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లకు స్కాలర్‌షిప్‌లు , సిబ్బంది జీతాలు , డైట్ ఛార్జీలు , నిర్మాణ ఖర్చులు , ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వహణకు అయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపుకు అవసరమైన మొత్తానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్‌లను ఆదేశించారు. హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్ ఏర్పాటు చేయాలని, పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఎడ్ టెక్‌ను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వీటన్నింటికీ అవసరమైన యాప్‌లను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీక్షకు ముందు సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ హాస్టళ్లలోని పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. సమీక్షలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల శాఖల అధికారులు జ్యోతి బుద్ధప్రకాష్ జ్యోతి , బి. షఫియుల్లా, అనితా రామచంద్రన్, క్షితిజ, నిర్మల క్రాంతి వెస్లీ, కృష్ణ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత

సిఎం రేవంత్, జర్నలిస్ట్ సంఘాల సంతాపం

హైదరాబాద్(జనంసాక్షి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి (83) కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. సోమవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నగరంలోని మహా ప్రస్థానంలో మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ సంతాపం వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్‌లో మొదలైన నామినేషన్ల సందడి

నిర్ణయించింది. . అలాగే నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 22 బుధవారం నాడు జరుగుతుంది. అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీగా అక్టోబర్ 24 శుక్రవారంగా నిర్ణయించారు. పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి అదేరోజు ఫలితం ప్రకటిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను షేక్‌పేట్ తాసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్లను ఫారం-2బిలో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తప్పనిసరిగా ఫారం-26లో అఫిడవిట్‌ను సమర్పించాలి. అన్ని పత్రాలపై అభ్యర్థి సంతకం, నోటరీ సంతకం, నోటరీ సీల్‌తో నోటరైజ్ చేయాలి. అక్టోబర్ 19 ఆదివారం, అక్టోబర్ 20 దీపావళి తేదీల్లో పబ్లిక్ సెలవులు కారణంగా నామినేషన్లను స్వీకరించబడవు. ఇక ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి కనీసం 25 సంవత్సరాలు నిండి ఉండాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గానికి చెందిన ఒక్క ఓటరు ప్రపోజర్‌గా ఉండాలి. ఇతర అభ్యర్థులకు మాత్రం నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రపోజర్లుగా ఉండాలి. అలాగే సెక్యూరిటీ డిపాజిట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీకి రూ.10,000, ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ.5,000 నగదు చెల్లించాలి.

తొలిరోజు పదిమంది నామినేషన్లు దాఖలు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక సందడి మొదలైంది. సోమవారం నామినేషన్లకు తొలిరోజు కావడంతో ఔత్సాహిక అభ్యర్థులు నామినేషన్లు వేశారు. తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మొదటి రోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ వేసిన వారిలో ఇద్దరు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు ఉండగా.. 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. తెలంగాణా పునర్నిర్మాణ సమితి తరపున పూస శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయగా.. నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్ర శేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్ తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. షెడ్యూల్ ప్రకారం టర్నింగ్ అధికారి సోమవారం నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. షేక్ పేట్ ఎమ్మార్వో ఆఫీసులో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కూడా ప్రారంభం అయ్యింది. అక్టోబర్ 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 22వ తేదీన దాఖలైన నామినేషన్ పరిశీలన ఉంటుంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయిన రోజు సోమవారం ఫస్ట్ నామినేషన్ దాఖలు అయ్యింది. సిలివేరు శ్రీకాంత్ అనే వ్యక్తి రెండు సెట్ల నామినేషన్ పత్రాల దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నాడు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు సిలివేరు శ్రీకాంత్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్. బీఆర్ఎస్ పార్టీ నుంచి మాగంటి సునీత పోటీ చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి ఎవరు అనేది ఇంకా ఫైనల్ కాలేదు. సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గోపీనాథ్ భార్య సునీత బరిలోకి దిగుతున్నారు.

తుంగతుర్తికి దేవాదుల నీళ్లు

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సారెస్పీ నీటి సరఫరాను క్రమబద్ధీకరణ కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పని చేస్తుందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కట్టిన రోజున దాని సామర్థ్యం 112 టీఎంసీలు ఉండగా, మట్టి, ఇసుక పేరుకపోవడంతో దాని సామర్థ్యం 80 టీఎంసీలకు పడి పోవడంతో చివరి వరకు నీరు అందడం లేదని చెప్పారు. దానికి తోడు కాలువలు, లైనింగ్ దెబ్బ తినడం కూడా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని అవాంతరాలను అధిగమించి సూర్యాపేటకు ఎస్సారెస్పీ నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే ఎస్సారెస్పీ ప్రాజెక్టులో పూడిక తీత పనులకు ఉపక్రమించామని, తద్వారా నీటి సామర్థ్యం పెంచాలన్నదే ప్రభుత్వ నిర్ణయమన్నారు. సూర్యాపేట జిల్లాకు ఎస్ఆర్ఎస్పి నీటిని రప్పించిన ఘనత దివంగత నేత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిదేనని ఆయన కొనియాడారు. నాటి సీఎం వైఎస్.రాజశేఖర్ రెడ్డి పీసీసీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో ఆర్డీఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రక్తతర్పణం కార్యక్రమంలో తామందరం పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎస్ఆర్ఎస్ పీ నీటి కోసం దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయన్నారు. అటువంటి మహానేత పేరు ఎస్ఆర్ఎస్పి ఫెస్-2కు పెట్టాలంటూ నీటిపారుదల శాఖమంత్రి హోదాలో తాను చేసిన ప్రతిపాదనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారన్నారు. ఆర్డీఆర్ పేరు చరిత్రలోనే పదిలంగా నిలిచి పోయేలా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. మహానేత ఆర్డీఆర్ లేని లోటు పూడ్చలేనిదని, ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోవడానికి అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు. సూర్యాపేట జిల్లా అభివృద్ధికి నిరంతరం పని చేస్తామన్నారు. నీటిపారుదల రంగాన్ని బలోపేతం చేసి సూర్యాపేట జిల్లాను సస్యశ్యామలం చెస్తామన్నారు. సూర్యాపేట జిల్లా మీదుగా పోతున్న జాతీయ రహదారిని ఆరు లైన్లు గా విస్తరించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. అదే క్రమంలో సూర్యాపేట జిల్లాకు రైలు మార్గం మంజూరు అయ్యిందని ఆయన వెల్లడించారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధమైందని అందుకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగైన మూడు పంటలు రికార్డ్ సృష్టించాయన్నారు. చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో 148.3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాదించామన్నారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు గాను ప్రభుత్వం 24 వేల కోట్లు ఖర్చు చేయబోతుందని ప్రకటించారు.

దరఖాస్తు రుసుంను తిరిగిచ్చేలా ఆదేశించండి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అనిల్‌కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశాడు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల రుసుం పెట్టారని పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశాడు. లాటరీలో షాపు దక్కకపోతే రూ.3 లక్షలు అబ్కారీ శాఖకే వెళ్తాయని.. డబ్బును తిరిగిచ్చేలా ఆ శాఖను ఆదేశించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశాడు. లిక్కర్ పాలసీపై జారీ చేసిన జీవోను కొట్టివేయాలని కోరాడు. దీనిపై అబ్కారీశాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

ఆర్థిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

పేర్కొన్నది. నోబెల్ పురస్కారంలో సగం బహుమతి మోకిర్ వెళ్లనున్నది. మిగితా సగం ఫిలిప్, హెూవిట్‌లకు దక్కుతుందని కమిటీ తెలిపింది.

మంత్రుల మధ్య వివాదాలు సమాచారలోపం వల్లే..

రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలను ఆయనకు వివరించినట్లు తెలిపారు. త్వరలోనే హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేయనున్నట్లు వివరించారు.

ఇందిరమ్మ రాజ్యమంటే ఇల్లు కూలగొట్టడమా..?

హైదరాబాద్(జనంసాక్షి): ఇందిరమ్మరాజ్యమంటే ఇల్లు కూలగొట్టడమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. రహమత్‌నగర్ ఎస్‌పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఒక్క సీటు ఇవ్వకుండా కేసీఆర్‌కు అండగా నిలిచారన్నారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోయింద్రు అన్నారు. ఎంతో మంది నిరుపేద, గరీబోళ్లను రోడ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం చేర్చిందని.. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు కళ్లు బైర్లు కమ్మేలా కొడితేనే 6 గ్యారంటీలు వస్తాయన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఏమీ ఇవ్వకున్నా గెలిచామని.. నాకే వేస్తున్నారని రేవంత్ అనుకుంటాడన్నారు. నెల రోజులు గట్టిగా కొట్లాడుదామని.. గలీజ్ మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని ఎక్కడా చూడలేదన్నారు. నీ గుడ్లు పీకి గోటీలాడుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంటానంటాడని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
డిక్లరేషన్
ఫారం నెం: VII

భూసేకరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసము మరియు పున:స్థాపన హక్కు చట్టము, 2013వ సంవత్సరము కేంద్ర చట్టము 30/2013/లోని సెక్షన్ 19/1/ మరియు రాష్ట్ర ప్రభుత్వ నియమావళి 2014లో నియమము 25/1/ ననుసరించి

జి1/1860/2022 తేది: 30-09-2025
నెం.డి/731/2024 తేది: 22-09-2025

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, సుంకేనపల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.5.10 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం వైడనింగ్ ఆఫ్ పిల్లాయపల్లి కాలువ నీటి పారుదలకు కాలువల నిర్మాణం కొరకు భూమి అవసరం ఉన్నదని భావించినందున, ఈ దిగువ చూపిన భూమి అవసరం ఉన్నది.

కావున ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, సుంకేనపల్లి గ్రామములో విస్తీర్ణం ఎ. 5.10 గుంటల భూమి ఎక్కువ లేదా తక్కువ షెడ్యూలులో చూపబడిన భూమిపై తెలుపబడిన ప్రజా ప్రయోజనార్థం గురించి అవసరమైనందున భూమి సేకరించుటకు రూడి ప్రకటన / డిక్లరేషన్/ జారీ చేయనైనది.

షెడ్యూలు
గ్రామం: సుంకేనపల్లి మండలం: చిట్యాల జిల్లా: నల్లగొండ

క్రమ సంఖ్య	సర్వే నెం.	భూమి విధం	భూమి రకం	భూసేకరణ లో పోవు విస్తీర్ణం ఎ.గుం.	భూమిపై ఆసక్తి (హక్కు) గల వ్యక్తి పేరు పేరు మరియు తండ్రి పేరు	నష్ట పరిహారపు వివరములు
1	2	3	4	5	6	7
1	101	పట్టా	ఖుష్కి	0.23 1/2	పద్మశ్రీ టౌన్‌షిప్ ప్రై. లిమిటెడ్	ఫ్లాట్స్
				0.06 1/2	కోసనం @ దేవిరెడ్డి రమ్యారెడ్డి తండ్రి భారత్ కుమార్‌రెడ్డి	ఒక బోర్
				ఇంతకుముందే ఎ.0.14 1/2 గుంటలు ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఇవ్వనైనది		
2	102	పట్టా	ఖుష్కి	0.21	పద్మశ్రీ టౌన్‌షిప్ ప్రై. లిమిటెడ్	ఫ్లాట్స్
3	104	పట్టా	ఖుష్కి	0.30	పద్మశ్రీ టౌన్‌షిప్ ప్రై. లిమిటెడ్	ఫ్లాట్స్
				0.02 1/4	రోడ్	-
4	105	పట్టా	ఖుష్కి	1.14	బల్గూరి మల్లేశ్ తండ్రి నర్సింహా	-
					బల్గూరి వెంకటేశం తండ్రి నర్సింహా	-
					బల్గూరి సత్తమ్మ / బుచ్చయ్య	-
5	124	పట్టా	ఖుష్కి	1.07 1/2	ఉప్పునూతల మల్లయ్య రాజయ్య తండ్రి యల్లయ్య	-
					ఉప్పునూతల రాజయ్య తండ్రి యల్లయ్య	-
6	125	పట్టా	ఖుష్కి	0.19 1/2	రత్నా హౌసింగ్ ప్రై.లిమిటెడ్	-
		పట్టా	ఖుష్కి	0.05 3/4	తలరి పూజ భర్త పోచయ్య	Finishing net and 15 stones
		మొత్తము విస్తీర్ణము		ఎ.5.10గుం.		

ప్రతిపాదిత భూమి, భూసేకరణ చట్టము, 2013 (నెం.30/2013)లోని సెక్షన్ 15 ప్రకారము సంబంధిత యజమాని నుండి ముసాయిదా నోటిఫికేషన్‌పై ప్రతిపాదిత భూసేకరణ విషయములో ఎటువంటి అభ్యంతరములు రానందున సెక్షన్ 19/1 ప్రకారము డిక్లరేషన్ జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవరు ప్రభావితము కాలేదు, నిర్వాసితునికి కాలేదు. కావున సెక్షన్ 31 (కేంద్ర చట్టము 30/2013) క్రింద విడిగా అర్ అండ్ ఆర్ అవార్డు జారీ చేయవలసిన అవసరము లేదు. తెలంగాణ ప్రభుత్వం, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013లోని చాప్టర్-II & III నిబంధనల నుండి వైడనింగ్ ఆఫ్ పిల్లాయపల్లి కాలువ నీటి పారుదలకు కాలువల నిర్మాణం కొరకు మరియు జి.ఒ.ఎం.ఎస్. నెం. 108, తేది 31.10.2017న జారీ చేసినది.

ప్రతిపాదిత భూసేకరణ భూమిలో ఎటువంటి భూగర్భ గనులు, బొగ్గు, ఇసుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యము అయినచో అట్టివి భూసేకరణ పుద్దేశమునకు స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పై విషయములో తెలపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాను ఏదేని పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణాధికారి మరియు రాజస్వ మండలాధికారి, నల్లగొండ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో వుండును.

సం/- రెవెన్యూ డివిజనల్ అధికారి & భూసేకరణ అధికారి, నల్లగొండ
సం/- అదనపు కలెక్టరు, (రెవెన్యూ) నల్లగొండ
సం/- జిల్లా కలెక్టర్ నల్లగొండ

DIPR RO.No.703/LA/PP/Advt/Pub/2025-26

కరూర్ తొక్కిసలాట కేసు సీబీఐకి

- సుప్రీం ఆదేశం
- జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ(జనంసాక్షి): టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఇటీవల కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ ఘటనపై సుప్రీం కోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనలో కనీసం 41మంది దుర్మరణం చెందారు. తమిళనాట ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు నిరాకరించడంతో పిటిషనర్లు సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తుపై పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఎన్.వి.అంజరియాల తో కూడిన ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. దీనిపై అన్ని పార్టీలు వ్యక్తంచేస్తున్న అనుమానాలు తొలగాలంటే సమగ్ర దర్యాప్తు అవసరమని.. అందువల్లే ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రతినెలా కేసు పురోగతిని కోర్టుకు సమర్పించాలని సీబీఐని ఆదేశించింది. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును విజయ్ ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటైంది. పోలీసుల దర్యాప్తు, అధికారుల పాత్రపై తాము ఇదివరకే ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. రాష్ట్ర పోలీసు అధికారులతోనే మద్రాస్ హైకోర్టు సిట్‌ను ఏర్పాటుచేసిందని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

శాంతిస్థాపన కొనసాగిస్తా..

- తర్వాత ఆపేది పాక్-అఫ్గన్ ఘర్షణలే..
- నోబెల్ ఫలితం నన్ను కుంగదీయబోదు: ట్రంప్

వాషింగ్టన్(జనంసాక్షి): ప్రపంచ శాంతికాముకుడిగా తనను తాను అభివర్ణించుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతిని మాత్రం దక్కించుకోలేకపోయారు. అయితే ఈ ఫలితం తనను కుంగదీయబోదని, శాంతిని నెలకొల్పాలన్న తన ప్రయత్నాలను ఏమాత్రం ఆపబోదని అంటున్నారాయన. తాజాగా ఆయన మరో యుద్ధంపై కన్నేశారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగం, ఈజిప్ట్‌లో జరగబోయే గాజా శాంతి సదస్సు నేపథ్యంతో పర్యటన బయల్దేరిన టైంలో ఆయన మీడియాతో కాసేపు ముచ్చటించారు. ఆ సమయంలో.. , యుద్ధాలను ఆపడంలో తాను నేర్పరినని, తన పాలనలో ఎన్నో ప్రపంచ సంక్షోభాలు పరిష్కారం అయ్యాయని వ్యాఖ్యానించారాయన. అలాగే.. ప్రస్తుతం తన దృష్టి పాక్-అఫ్గన్ ఘర్షణలపై ఉందని అన్నారు. ఇది నేను ఆపిన 8వ యుద్ధంఅఫ్గనిస్తాన్, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరుగుతోందని విన్నాను. తిరిగి వచ్చాక దాని సంగతి చూస్తా. ఎందుకంటే.. యుద్ధాలను ఆపడంలో నేను నేర్పరిని కదా అని వ్యా

విద్యుత్‌రంగ ప్రయివేటీకరణకు బీజేపీ కుట్ర

- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

హైదరాబాద్ (జనంసాక్షి) : దేశంలో విద్యుత్‌రంగాన్ని ప్రయివేటుపరం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని సీపీఐ(ఎ) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. దానివల్ల అదానీకే లాభం కలుగుతుందన్నారు. ప్రజలు, రైతులు, వినియోగదారులు, విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యుత్ సబ్సిడీలు రద్దయ్యే అవకాశముందని చెప్పారు. విద్యుత్ ప్రయివేటీకరణ దేశానికే ప్రమాదకరమని అన్నారు. విద్యుత్ సవరణలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతితో కలిసి రాఘవులు మాట్లాడారు. విద్యుత్ సవరణ చట్టం-2025 పేరుతో ఈనెల 9న కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలను విడుదల చేసిందన్నారు. 30 రోజులపాటు అభ్యంతరాలను తెలపాలంటూ గడువు విధించిందని చెప్పారు. 2021లో విద్యుత్ చట్టానికి సవరణలను ప్రతిపాదిస్తే తీవ్ర ప్రతిఘటనతో వెనక్కి తగ్గిందని అన్నారు. 2022లో మళ్లీ సవరణలు తెస్తే ప్రతిపక్షాలు వ్యతిరేకించాయనీ, దాన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి అప్పగించిందని వివరించారు. అది చట్టరూపం దాల్చలేదన్నారు. పాత అంశాలతోపాటు కొత్తవి జోడిరచి విద్యుత్ సవరణ చట్టం ప్రతిపాదనలను దుర్మార్గం, ప్రమాదకరంగా రూపొందించిందని విమర్శించారు. ఈ సవరణలు అమల్లోకి వస్తే విద్యుత్‌రంగమంతా ప్రయివేటీకరణ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్‌రంగం అదానీ ఆధీనంలోకి వెళ్తుందన్నారు. ఈ ప్రమాదకరమైన మార్పులకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు, ప్రజలు, రైతులు, సంఘాలు ముందుకు రావాలనీ, కేంద్రం తీరుకు నిరసనగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లు కూడా ఇందులో భాగమేనన్నారు. కేంద్రం నిర్ణయాలను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని చెప్పారు. విద్యుత్ కూడా నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. లాభనష్టాలతో నిమిత్తం లేకుండా అదానీకి కట్టబెట్టాలను కోవడం సరైంది కాదన్నారు. విద్యుత్‌రంగం ప్రజలకు సేవగా ఉండాలని సూచించారు. ప్రభుత్వరంగంలో విద్యుత్ రంగం ఉండాలనీ, కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రస్తుతం సీపీడీఎల్, ఎన్‌పీడీసీఎల్ రెండు డిస్కంలు ఉన్నాయని రాఘవులు వివరించారు. కొత్త డిస్కం తేవాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారని చెప్పారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ప్రజలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ అమలవుతున్నదని గుర్తు చేశారు. సబ్సిడీ వినియోగించే వినియోగదారులను కొత్త డిస్కం పరిధిలోకి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు. కేంద్రం కుట్రలో రాష్ట్ర ప్రభుత్వం భాగం కావొద్దని కోరారు. దేశంలోని ప్రజలు, రైతులు, కార్మికులు, విద్యార్థులు విద్యుత్ సవరణలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

న్యాయపోరాటంతోపాటు కేంద్రంతో పోరాడాలి : జాన్‌వెస్లీ

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. కులగణన చేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపించిందని గుర్తు చేశారు. కేంద్రం ఆమోదించకుంటే ఆర్డినెన్స్‌ను తెచ్చి గవర్నర్‌కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసిందని చెప్పారు. దానిపై హైకోర్టు స్టే విధించిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో జరగకపోవడం వల్ల కేంద్రం నుంచి సకాలంలో నిధులు రావడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. న్యాయపోరాటంతోపాటు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాటం చేయాలని కోరారు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చేలా చూడాలని సూచించారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రంలోని కేంద్ర మంత్రులకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తేవాలనీ లేదంటే ఆ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడిరచాలని ఆయన పిలుపునిచ్చారు. పోటీపై నగర పార్టీతో చర్చిస్తామన్నారు. పోటీ చేయకుంటే బీజేపీని ఓడిరచే పార్టీకి మద్దతిస్తామని చెప్పారు. త్వరలోనే దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ నిర్వాసితులకు సంబంధించి రైతుల ఆమోదం లేకుండా భూమిని తీసుకోవద్దని డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు.

అభిప్రాయాల సేకరణతోనే డీసీసీ అధ్యక్షుల నియామకం

- టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్

హైదరాబాద్ (జనంసాక్షి) : లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ఆదేశాల మేరకు దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం నూతన విధానం చేపట్టామని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు...డీసీసీ అధ్యక్షుడి నియామకం కోసం పార్టీలోని జిల్లా స్థాయి సీనియర్ నాయకులు, ఆశావాహులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఒక్కొక్కరిగా వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వారం రోజుల పాటు నియోజకవర్గంలోని బ్లాక్ ల వారీగా నేతలు, నాయకుల అభిప్రాయాలు తీసుకుని హై కమాండ్‌కు నివేదిక ఇస్తామని ఏఐసిసి పరిశీలకులు ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్స్ గా మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, టీపీసీసీ సెక్రటరీలు పారిజాత నర్సింహారెడ్డి, డాక్టర్ రవిబాబు, హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హమ్దాన్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సా రెడ్డి, రైతు కమిషన్ సభ్యులు గంగాధర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజా రెడ్డి, డీసీసీ అధ్యక్షులు మనలా మోహన్ రెడ్డి, బాల్కొండ సునీల్ రెడ్డి, ఆర్మూర్ వినయ్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా, మండల నాయకులు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏఐసిసి పరిశీలకులు, ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్... డీసీసీ అధ్యక్షుడి నియామకం కోసం జరిగే ప్రక్రియ, విధి విధానాలను వివరించారు.

సంజూ గౌడ్‌కు ఉప్పల అభినందన

హైదరాబాద్ (జనంసాక్షి) : ఎల్బీ నగర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజూ గౌడ్‌కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అభినందనలు తెలిపారు. ఎల్బీ నగర్ నియోజకవర్గానికి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సంజు గౌడ్ ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు ఆఫీస్‌లో కలిసారు. ఆ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త శుభాకాంక్షలు తెలిపాఉ. సన్మానం చేసి అలానే పార్టీ కి మరింత బాగా పని చేసి ఎల్బీ నగర్ యువతను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోకేష్, మాణిక్‌సాయి, హర్షిత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అడవిలో సగంకాలిన మహిళ మృతదేహం

నాగర్‌కర్నూల్, అక్టోబర్13 (జనంసాక్షి) : జిల్లాలోని పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామం సమీపంలోని అటవీప్రాంతంలో సగం కాలిన ఒక మహిళ మృతదేహం గుర్తించారు. అడవిలో దుర్వాసన వస్తోందని గుర్తించిన గ్రామస్థులు దగ్గరగా వెళ్లి చూసే సరికి ఈ దృశ్యం కనబడిండి. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించగా, పెంట్లవెల్లి పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహం తీవ్రంగా కాలిపోవడంతో మహిళ ఎవరో గుర్తించడం సాధ్యంకాలేదు. శరీరం పక్కన ఎలాంటి వస్తువులు లభించకపోవడంతో పోలీసులు మృతురాలి గుర్తింపు కోసం సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారాన్ని పంపించారు. అలాగే మిస్సింగ్ కేసుల రికార్డులను కూడా పరిశీలిస్తున్నారు.

పేదరిక నిర్మూలనకు తెలంగాణ మోడల్‌గా టీజీఐఎల్‌పీ మారాలి

- పేదరికంపై జరిగే తుది పోరులో విజయం సాధిస్తాం
- మంత్రి సీతక్క ఆకాంక్ష

హైదరాబాద్, అక్టోబర్ 13 (జనంసాక్షి) : అంతర్జాతీయ సంస్థ బ్రాక్ తెలంగాణలో అమలు చేస్తున్న తెలంగాణ సమ్మిళిత జీవనోపాధి కార్యక్రమం (టీజీఐఎల్‌పీ) పేదరికంపై తుది పోరాటంగా మారాలని పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆకాంక్షించారు. ఆ పోరాటంలో తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని తెలిపారు. పేదరికంపై తుది పోరులో విజయం సాధిస్తామన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సోమవారం సచివాలయంలో మంత్రి సీతక్కను బ్రాక్ ప్రతినిధుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ తెలంగాణలో టీజీఐఎల్‌పీ సాధించిన పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదరిక నిర్మూలన దిశలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి బ్రాక్ సంస్థ తమ వంతు సహకారం అందించాలన్నారు. అత్యంత పేద కుటుంబాలను గుర్తించి, వారికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడమే టీజీఐఎల్‌పీ లక్ష్యమని పేర్కొన్నారు. స్థానిక వనరులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా జీవనోపాధి కార్యక్రమాలను రూపకల్పన చేయాలని సూచిస్తూ, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో విరివిగా లభించే ఇప్ప పువ్వు ఆధారంగా నూనె, ఆహార పదార్థాలు తయారీకి సంబంధించిన కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సలహా ఇచ్చారు. "స్వచ్ఛమైన ఇప్పపువ్వు ఆరోగ్య పరిరక్షణకు ఎంతో మేలు చేస్తుంది. దానిని విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి ఆదాయ వనరుగా మలచవచ్చు" అని మంత్రి అన్నారు. ప్రస్తుతం ఐదు జిల్లాల పరిధిలోని ఎనిమిది మండలాల్లో టీజీఐఎల్‌పీ అమలవుతోందని, ఇప్పటి వరకు 3,554 అత్యంత పేద కుటుంబాలను గుర్తించినట్లు బ్రాక్ ప్రతినిధులు మంత్రి సీతక్కకు నివేదించారు. ఎంపిక చేసిన మహిళా సమాఖ్యల ద్వారా 108 మంది నిపుణులను నియమించి లబ్ధిదారులకు శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు.టీజీఐఎల్‌పీ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు దీర్ఘకాలిక ఆదాయ మార్గాలను కల్పించి, వారిని ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరిన్ని జిల్లాలు, మండలాలకు విస్తరించాలని... ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన, పీవీటీజీ వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మంత్రి సీతక్క సూచనలను సానుకూలంగా స్పందించిన బ్రాక్ ప్రతినిధులు..మరో 8 వేల కుటుంబాలకు నైపుణ్య శిక్షణతో పాటు వారి ఆదాయ మార్గాలను పెంచే విధంగా ఆర్థిక చేయుత అందిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రెగరీ చెన్ (మేనేజింగ్ డైరెక్టర్, ఆల్ట్రా పూర్ గ్రాయ్యూవేషన్ ఇన్నియేటీవ్), శ్వేతా బెనర్జీ (ఇండియా లీడ్), ఉషా రాణి (ప్రోగ్రాం లీడ్), వి. రమేష్ (సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్), అభిషేక్ (ప్రోగ్రాం అసోసియేట్) తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో పేదరిక నిర్మూళన కోసం తమ వంతు సహకారం అందిస్తున్న బ్రాక్ ప్రతినిధులను మంత్రి సీతక్క సత్కరించి వారి ప్రయత్నాన్ని అభినందించారు.

పంచాయతీ ట్రాక్టర్ హైడ్రాలిక్ పిడల్ అపహరణ

- దండోరా వేయించిన కార్యదర్శి

మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 13 (జనంసాక్షి) : గుర్తు తెలియని దుండగులు పంచాయతీ ట్రాక్టర్ వెనుక భాగం హైడ్రాలిక్ పిడల్ ను అపహరించారని పంచాయతీ కార్యదర్శి దండోరా వేయించారు. తెల్లారేసరికి ట్రాక్టర్ హైడ్రాలిక్ పిడల్ యధా స్థానంలో ఉంచాలని దండోరా వేయించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం మామిడి గట్టు పంచాయితీకి సంబంధించిన ట్రాక్టర్ వెనుక భాగం హైడ్రాలిక్ పిడల్ ను ఎవరో దొంగిలించారని పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలకు డప్పు చాటింపు ద్వారా తెలియజేశారు. గతంలో కూడా ఇదే మాదిరిగా దొంగతనం జరిగితే ఆ విషయాన్ని కూడా డబ్బు చాటింపు చేశారు. తెల్లారే సరికి పైపులను తిరిగి ఉండకుంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక చేశారు. దానితో దొంగలు ఆ పైపులను అదే స్థలంలో రాత్రి వదిలి వెళ్లారు. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ వెనుక భాగం హైడ్రాలిక్ పిడల్ ను అపహరించారని అదే మాదిరిగా ఇప్పుడు కూడా గ్రామ పంచాయితీ కార్యదర్శి డప్పు చాటింపు వేయించారు. రేపటి వరకు అపహరించిన ట్రాక్టర్ హైడ్రాలిక్ పిడల్ ను యధా స్థానంలో పెడతారో లేదో ఏం జరుగుతుందో వేచి చూడాలి?

కాంగ్రెస్ హామీ పథకాలను బీజేపీ కాపీ కొడుతోంది

- ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్..

నిర్మల్ బ్యూరో, అక్టోబర్13 (జనంసాక్షి) : కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీ పథకాలను బీజేపీ కాపీ కొడుతోందని ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హోటల్ లో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుతో కలిసి సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసేందుకు "సంఘటన్ సుజన్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంపిక చేయనున్నారని దీని కోసం ఏఐసీసీ పరిశీలకులను నియమించిందని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజలను విభజించి పాలిస్తుందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు మూడేళ్ల గడువు ఉందని, కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ స్థాయిలో ఇంటింటికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖ శ్యాం నాయక్, సారంగాపూర్ నిర్మల్ భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమా భీమ్ రెడ్డి, ఆనంద్ రావు పటేల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ, ఆత్మ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గాభవాని, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరు కృష్ణవేణి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సమరసింహారెడ్డి, వివిధ మండల పార్టీ అధ్యక్షుడు విజేందర్ వివిధ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్, కుంట వేణుగోపాల్, నక్కల మధుకర్ రెడ్డి, తక్కల విద్యాసాగర్ రెడ్డి, బొల్లోజు నరసయ్య, పట్టణ అధ్యక్షుడు శివకృష్ణ, (చిన్ను) తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి వైద్యం ఉత్తమం

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 13 (జనంసాక్షి) : దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి వైద్యం మెరుగైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హోమియోపతి వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డా. అనిత, వైద్య శిబిరం ఇంచార్జ్ డా. స్పందనలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వైద్య విధానం ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రణలో హోమియోపతి మెరుగైన వైద్య విధానం అని తెలిపారు. ఆయుర్వేదం, యునాని, అల్లోపతి లాంటి అనేక ప్రత్యామ్నాయ వైద్య విధానాల ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చని, మధుమేహం, రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి మెరుగైన ఫలితాలను ఇస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా జాతీయ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. హోమియోపతి వైద్యం తక్కువ ఖర్చుతో కూడుకుందని, మందుల వినియోగం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. మీడియా ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించి శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్ సేవలపై అవగాహన కల్పించాలి

- హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

బీబీనగర్, అక్టోబర్ 13 (జనంసాక్షి) : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎయిమ్స్‌లో అందే సేవలపై అవగాహన కల్పించాలని, బీబీనగర్ ఎయిమ్స్ వైద్య రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్‌ను అయన సందర్శించారు. ఎయిమ్స్‌లో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ముచ్చటించి భోదన, హాస్టల్ వసతి, ఇతర సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపీ విభాగాన్ని పరిశీలించి రోగులతో మాట్లాడారు. అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎయిమ్స్ అభివృద్ధికి కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాలకు చెందిన ప్రజలకు ఎయిమ్స్‌కు రావడానికి తక్కువ సమయం పడుతుందని, రానున్న కాలంలో ఎయిమ్స్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఓపి ద్వారా ప్రస్తుతం సుమారు 2 వేల మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారని, భవన నిర్మాణాలు పూర్తయితే ప్రతి నిత్యం 10 వేల మంది రోగులు వైద్య సేవలు పొందే ఆస్కారం ఉందన్నారు. ఎయిమ్స్‌కు ఆనుకుని జాతీయ రహదారి, రైల్వే స్టేషన్ ఉందని అక్కడి నుండి వచ్చే ప్రజలకు ఎయిమ్స్ వరకు ప్రయానించడానికి బస్సులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఇక్కడ నుండి ప్రయానించే బస్సులు కూడా సర్వీసు రోడ్డు ద్వారా ప్రయానించాలని ప్రయానికులకు బస్ స్టాప్ ఏర్పాటు చేయాలన్నారు. భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయని అవి పూర్తయితే అందుబాటులోకి రావడానికి సంవత్సర కాలం పడుతుందన్నారు. ఎయిమ్స్‌లో చదివే వైద్య విద్యార్థులు దేశంలో మంచి సేవలు అందించి మంచిపేరు పొందాలన్నారు. అనంతరం ఎయిమ్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ అహెంతం శాంటా సింగ్‌తో కలిసి ఎయిమ్స్ ఆవరణలో మొక్కను నాటి నీళ్లు పోశారు.

మాదకద్రవ్యాల వినియోగం.. సమాజ బాధ్యత



విచక్షణ జ్ఞానం గల మనిషిని మాదకద్రవ్యాలు మృగంగా మార్చేస్తూ, ప్రజా ఆరోగ్యానికి, శాంతి భద్రతలకు ప్రథమ శత్రువులుగా పరిణమించాయి. గంజాయి, హెరాయిన్, కొకైన్, మెఫీడ్రిన్ వంటి పదార్థాలు నిత్యం ఎక్కడో ఒకచోట పట్టుబడుతూనే ఉన్నా, అదే సమయంలో ఎన్నో రెట్లు ఎక్కువ పరిమాణంలో మత్తు పదార్థాలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరి వినియోగదారుల కోరికలు తీర్చేస్తున్నాయి.

విదేశాల నుంచి భారత్‌లోకి చోరబాట్ల ద్వారా ప్రవేశిస్తున్న ఈ మత్తు పదార్థాలకు తోడు, స్థానిక పరిశ్రమల్లో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న డ్రగ్ తయారీ దందాలు దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారాయి. ఇటీవల హైదరాబాద్‌లోని చర్లపల్లి ప్రాంతంలో పోలీసుల దాడిలో కోట్ల రూపాయల విలువైన మెఫీడ్రిన్ మత్తుమందు, ముడిసరుకులు స్వాధీనం కావడం ఈ వ్యవస్థీకృత నేరాల విస్తృతిని సూచిస్తోంది. గుజరాత్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో కూడా ఇలాగే రూ.230 కోట్ల విలువైన డ్రగ్స్ ఉత్పత్తి సామగ్రి పట్టుబడింది.

ఇవన్నీ ప్రాణాధార ఔషధాల ముసుగులో జరుగుతున్న నేర కార్యకలాపాలు. వీటిని సమూలంగా అరికట్టకపోతే దేశాన్ని అనారోగ్యం, అల్లకల్లోలం వైపు నెడతాయి. పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు, వృత్తి మరియు సాంకేతిక విద్యాలయాల వరకు మత్తుమందుల ప్రభావం విస్తరిస్తోంది. యువతలో 'ఒత్తిడి' తగ్గించుకోవడం పేరుతో లేదా స్నేహితుల ప్రోత్సాహంతో డ్రగ్స్ వైపు అడుగులు వేస్తున్నారు. ఉన్నత విద్యావంతులు, డాక్టర్లు, ఇంజినీర్లు సైతం ఈ మాదక రక్కసి కబంధహస్తాల్లో చిక్కి విలవిల్లాడుతున్నారు.

మత్తు అలవాటుతో మానసిక స్థైర్యం కోల్పోయి నేరాలకు పాల్పడడం, ఆత్మహత్యలు చేసుకోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. డ్రగ్స్ ట్రీట్మెంట్ క్లినిక్‌లకు వెళ్ళే వారి సంఖ్య ఐదేళ్లలో 1300 శాతం పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. ఇందౌర్, ముంబై, చెన్నై, లఖ్‌నౌ వంటి నగరాల్లో ఈ మహమ్మారి విస్తరిస్తూ ఉంది.

తెలంగాణలో పరిస్థితి ఆందోళనకరం..

మన రాష్ట్రంలోనే మత్తు మార్కెట్ విలువ దాదాపు □1000 కోట్లకు పైగా ఉందని అధికారులు చెబుతున్నారు. పట్టుబడుతున్న మత్తుమందులు మొత్తం వ్యాపారంలో 10 శాతానికి కూడా చేరవు. స్థానికంగా ఉత్పత్తి అవుతున్న గంజాయి, లాటిన్ అమెరికా నుంచి చేరే హెరాయిన్, అలాగే ఔషధ కర్మాగారాల రూపంలో తయారవుతున్న రసాయన డ్రగ్స్ మార్కెట్లో సులభంగా లభ్యమవుతున్నాయి. ప్రస్తుతం 44కు పైగా రకాల మత్తు పదార్థాలు వినియోగంలో ఉన్నాయని అధికారుల అంచనా.

ఇటీవల మహారాష్ట్ర పోలీసులు చర్లపల్లి పారిశ్రామికవాడలో రూ.12 కోట్ల విలువైన మత్తు మందులు స్వాధీనం చేసుకోవడం, గత ఏడాది రూ.139 కోట్లు, ఈ ఏడాది జూలై వరకు రూ.68 కోట్ల విలువైన డ్రగ్స్ ఈగల్ అధికారులు పట్టుకోవడం పరిస్థితి తీవ్రతను తెలియ జేస్తున్నాయి. పట్టణాలు, నగరాల ప్రతి మూలలో గంజాయి మత్తులో తేలుతున్న యువతను చూడడం ఇప్పుడు సాధారణ దృశ్యమైంది.

హైదరాబాద్‌లో ఖరీదైన హెరాయిన్, కొకైన్ డ్రగ్స్‌తో పార్టీలు నిర్వహించడం 'ఫ్యాషన్'గా మారింది. ముఠాలు మొదట ఉచితంగా సరఫరా చేసి, తరువాత ఆ వ్యక్తులను అమ్మకందారులుగా మార్చే వ్యూహం అవలంబిస్తున్నాయి. ఈ వ్యాపారం వ్యవస్థీకృతంగా సాగుతోంది. ప్రభుత్వం దీని కట్టడికి చర్యలు ప్రారంభించినా, అధికారుల కన్నుగప్పి వ్యాపారం విస్తరిస్తూనే ఉంది. 2023లో ఈగల్ అధికారులు 104.75 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకోగా, 2024లో అది 336.56గ్రాములుగా పెరిగింది. అలానే హెరాయిన్ విషయంలో కూడా ఇదే ధోరణి 2023లో 419 గ్రాములు, 2024లో 2,160.67 గ్రాములు పట్టుబడ్డాయి. నిన్నటికి నిన్న వ్యాసం రాస్తుండగానే హైదరాబాదులో నిషేధిత ఎఫి డ్రీన్ మత్తు పదార్థాన్ని భారీగా తయారు చేసి విక్రయించేందుకు సిద్ధమైన ముఠా ను గుట్టు రట్టు చేసినది.. తెలంగాణ ఈగల్ (ఎలిటీ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ ఫోర్స్ మెంట్) పట్టుకుంది.220 కిలోల ఎఫీడ్రిన్ స్వాధీనం చేసుకున్న దీని విలువ రూ. 72 కోట్ల విలువ అంతర్జాతీయ మార్కెట్లో అంటుందంటున్నారు.ఈ పరిస్థితులు, గణాంకాలు భయంకర దిశను చూపుతున్నాయి.

ఇలా ఊడలు దిగిన డ్రగ్స్ విష వ్యాపారాన్ని నిర్మూలించాలంటే? కేంద్రం అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాలి. దీనికి సంబంధించిన ముడి సరుకులు ఎక్కడినుంచి వస్తున్నాయి, ఏ ప్రాంతాల్లో మత్తు మందులను ఎలా తరలిస్తున్నారు అనే అంశాలపై లోతుగా ఆరా తీయాలి.ఆ రవాణా వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేయాలి. దేశవ్యాప్తంగా అన్ని పారిశ్రామిక ల్యాబ్ల కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు గమనిస్తుండాలి. డ్రగ్స్ కేసులను పగడ్బందీగా దర్యాప్తు చేసేలా సిబ్బందికి తగిన శిక్షణ అందించాలి. దీని వెనుక అసలు సూత్రధారులను కటకటాల్లోకి నెట్టడం అత్యవసరం. వారికి వెంటనే కఠిన శిక్షలు పడాలంటే డ్రగ్స్ కేసుల విచారణ ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలి.నిర్లక్ష్యం వహిస్తే భావితరం ఇంకా బలహీనమై జాతి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతోంది.

లిసమాజం మరియు కుటుంబాల పాత్రలి

మాదకద్రవ్యాలు మనిషి విచక్షణను నశింపజేస్తూ జాతి భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయి. ఆధునిక జీవనశైలి విస్తరిస్తున్న కొద్దీ తల్లిదండ్రుల బాధ్యత కూడా పెరుగుతోంది. పిల్లల పట్ల అవగాహన, మానసిక బలం, చైతన్యం పెంచడం అత్యవసరం. పాఠశాలలు, కళాశాలలు, సమాజ సంస్థలు డ్రగ్ అవగాహన కార్యక్రమాలను తరచుగా నిర్వహించి యువతను మేలుకొలపాలి.

ప్రభుత్వం కఠిన చట్టాలతో పాటు పునరావాస కేంద్రాల ద్వారా మత్తుకు బానిసలైన వారికి సహాయం చేయాలి. ఇదే సమయంలో సమాజం కూడా నిర్లక్ష్యంగా ఉండకూడదు. ప్రతి పౌరుడు ఈ సమస్యపై బాధ్యతగా స్పందిస్తేనే రేపటి తరాన్ని రక్షించగలం. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత అలవాటు కాదు అది సామాజిక విపత్తు.ప్రతీ ఒక్కరూ కర్తవ్యభావంతో ముందుకు రావాలి.



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650

కాన్షిరాం కుల రాజకీయ ప్రకంపనలు

ఓటు హమారా-రాజ్ తుమారా, నహీ చలేగా.. నహీచలేగా"(ఓట్లు మావి-రాజ్యం మీది, ఇకపై చెల్లదు, ఇకపై చెల్లదు) మరియు జిస్కి జితినీ సంఖ్యా భారి, ఉస్కి ఉత్ని ఇస్సేదారి (ఎవరెంతో, వారికంతా) వంటి నినాదాలతో దేశ రాజకీయాల్లో ప్రకంపలను సృష్టించిన వీరుడు కాన్సిరాం. స్వాతంత్రానంతరం రాజ్యాంగం అమల్లోకి వచ్చాక అటు దేశంలో, ఇటు రాష్ట్రాల్లోనూ అగ్రకుల ఆధిపత్య రైటిస్ట్, లెఫ్టిస్ట్ పార్టీలే అధికారంలో ఉండేవి. 1975 ఎమర్జెన్సీ తరువాత కూడా ఆ పార్టీలే అధికారంలోకి రావడం గమనార్హం. వీటికి అభిముఖంగా కాన్షిరాం బహుజన ఉద్యమం బయలుదేరింది. ములాయం సింగ్ యాదవ్ 1992 ముందు జనతా దళ్(సోషలిస్ట్) నుంచి ముఖ్యమంత్రి అయ్యాడు. కాన్సిరాం ఆ పార్టీ నుంచి బయటికి రప్పించి ఆయనతో సొంతగా బీసీల రాజకీయ పార్టీనీ పెట్టించాడు. 1993లో ఆ పార్టీ పొత్తుతో యూపీలో బహుజన రాజ్యాధికారం చేజిక్కిచ్చుకున్నాడు. ఇది ఆనాటి సాంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా కాన్సిరాం సృష్టించిన రాజకీయ ప్రకంపనలు. డిఆర్డిఓలో శాస్త్రవేత్తగా జీవితాన్ని ఆరంభించిన కాన్సిరాం 31వ ఏటా అంబేద్కర్ రాసిన 'కుల నిర్మూలన' గ్రంథం చదివి ప్రేరేపితుడయ్యాడు. ఈ దేశంలో అట్టడుగు వర్గాల విముక్తికి ఉద్యమాలు సాగించిన పూలే, సాహు మహరాజ్, పెరియార్, నారాయణ గురు, అంబేద్కర్ ప్రతిరూపంగా నిలిచాడు. బహుజన కులాలను ఏకం చేసేందుకు బామ్ సేఫ్, డీఎస్-4 వంటి సంస్థలను ఏర్పాటు చేసి సామాజిక సాంస్కృతిక రాజకీయ చైతన్య బేరి మోగించాడు. 1984 ఏప్రిల్ 14న బహుజన సమాజ్ పార్టీని స్థాపించాడు. ఇదీ 1996 నాటికి జాతీయ పార్టీగా ఎదిగి బహుజన రాజ్యానికి దిక్సూచిగా నిలిచింది. కాన్షిరాం మన నుంచి దూరమై రెండు దశాబ్దాలు కావస్తున్నా ఆయన స్వరాజ్య, సామాజిక న్యాయ పోరాటం కొనసాగుతుంది. ఇటీవల దేశవ్యాప్తంగా వెనుకబడిన వర్గాల కుల గణన, రిజర్వేషన్లు పెంపు వంటి సామాజిక న్యాయ డిమాండ్లు ఇందుకు నిదర్శనం. కానీ అగ్రకుల రాజకీయ నీడలో అని విఫల మవుతున్నాయి. ఇటీవల తెలంగాణ హైకోర్టులో స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ పై స్టే రావడమే ఇందుకు నిదర్శనం. కోర్టు విధించిన 50 శాతం రిజర్వేషన్ పరిమితి తొలగించలేని పరిస్థితి. ఈ క్రమంలో కాన్సిరాం కుల రాజకీయ ఉద్యమపోరాటం పునరుద్ఘాటించాల్సిన సందర్భం ఇదీ.

కులాల కేంద్రంగా రాజకీయాలు.

కాన్షిరాం కులాన్ని రాజకీయ అస్త్రంగా వాడిని రాజనీతిజ్ఞుడు. కులం పునాదుల మీద ఒక జాతిని కానీ, ఒక నీతిని కానీ నిర్మించలేమని" ఆనాడు అంబేద్కర్ పేర్కొన్నారు. ఆయన ఆధిపత్య కుల పునాదుల మీద జాతీయవాదాని నిర్మించాలన్న అగ్రకులాలను ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశాడు. దీనిలోని తాత్వికతను అర్థం చేసుకున్న కాన్సిరాం గారు "కులాన్ని రెండంచుల కత్తి"గా పేర్కొంటూ కులాల కేంద్రంగా రాజ్యాధికారాన్ని సాధించాడు. మినీ ఇండియా లాంటి ఉత్తరప్రదేశ్‌కు ఒక దళిత మహిళలైన మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాడు. ఆమె హయాంలో ప్రజల సామాజిక, ఆర్థిక స్వావలంబనకు పునాది పడ్డది. అట్టడుగు వర్గాల చేతిలో అధికారమే ఇలాంటి మార్పులకు కారణమైనది. కాన్సిరాం బహుజనోద్యమం పంజాబ్, రాజస్తాన్, కర్ణాటక, హర్యానా, ఢిల్లీ,కాశ్మీర్, బీహార్, మధ్యప్రదేశ్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా ప్రభావం చూపింది. ఆయన రాజకీయ చైతన్య పోరాటం బీసీ వర్గాలలో రాజకీయ కాంక్షను రగిలించింది. ఆ వర్గాలలో నుంచీ యూపీలో ములాయం సింగ్ యాదవ్, బీహార్ లో లాలూ ప్రసాద్ యాదవ్, రామ్ విలాస్ పాశ్వాన్, నితీష్ కుమార్ మొదలైనవారు తమ సొంత రాజకీయ పార్టీలతో శాసించగలిగారు. దక్షిణాన తమిళనాట ఆత్మగౌరవ రాజకీయాలు ఇందుకు నిదర్శనమే.

రాజకీయాల్లో సరికొత్త విప్లవం

రాజకీయాల్లో సరికొత్త నినాదానికి తెరలేపిన కాన్షిరాం గారి బాట నేటికి మరువలేనిది. ఒక ఓటు-ఒక నోటు నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన రాజ్యాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా తనదైన శైలిలో రాజకీయ ఉద్యమం సాగించాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? అని ప్రశ్నించాడు. నీ కాళ్లమీద నీవే పార్లమెంటు, అసెంబ్లీకి నడువు అంటూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు స్వాభీమానన్నీ నేర్పిన యోధుడు. ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి, ప్రజల భూమి మీద ప్రజలకు హక్కులేదా? అంటూ అగ్రకుల పాలకులపై ప్రశ్నల వర్షం కురిపించాడు. అనాడు మండల్ కమిషన్ (1980) ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫార్సు చేసింది. వీటి అమలుకై ఢిల్లీ బోట్స్ క్లబ్ ముందు 48 రోజుల ధర్నా చేశాడు. కాన్సిరాం బీసీ రిజర్వేషన్ ఉద్యమం విప్లవానికి కారణమైనది.

"విప్లవం అంటే రేషన్ కార్డు, పెన్షన్ కోసం వంటి సంక్షేమ పథకాల కోసం ఉద్యమాలు, ధర్నాలు చేయడం కాదు. వేల సంవత్సరాల నుంచి దోపిడి చేస్తున్న అగ్రకులాలు మాకు న్యాయం కావాలని రోడ్లపైకి రావడమే విప్లవం. ఇదీ భారతదేశ చరిత్రలో రెండు సందర్భాల్లో జరిగింది. మొదటిది రాజ్యాంగం అమలైన తరువాత, అగ్రకులాలు అదనపు హక్కులు కోల్పోతున్నామని ఎన్.డి తివారి నాయకత్వంలో వేల సంఖ్యలో రోడ్లపైకి వచ్చి రాజ్యాంగాన్ని కాల్చి ధర్నా చేశారు. రెండోది 1990లో మండల్ కమీషన్ కు వ్యతిరేకంగా రోడ్లపైన ధర్నా చేస్తూ న్యాయాన్ని అభ్యర్థించారు. ఇలాంటి అనివార్యతను సృష్టించిన అధినాయకుడు కాన్సిరాం గారు. ఇప్పుడు మనం కూడా ఆ సందర్భాలు సృష్టించడమే విప్లవం"

జాక్ రూపంలో కాన్షిరాం ఉద్యమం.

వేల సంవత్సరాలుగా అణిచివేయబడిన వర్గాలకు పడ్డ బానిస సంకెళ్లు తెంపడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాశాడు. కోట్లాది ప్రజలకు ఓటు అనే ఆయుధమిచ్చి మరణించాడు. అయినా బడుగు బలహీన వర్గాల కన్నీళ్లు, కష్టాలు తీరలేదు. 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు అగ్రకులాల చేతులకు అధికారమిచ్చి అదుక్కోవడమే దీనికి కారణం. ఈ క్రమంలో భారత రాజ్యాంగం ద్వారా బాగుపడ్డ వారు పీడిత వర్గాల విముక్తికి తోడ్పడాలి. కాన్షిరాంహయూపీ తర్వాత ఏపీలో రాజ్యాధికారం కోసం విశ్వప్రయత్నం చేశాడు. ఇక్కడ అగ్రకుల నీడలో నడిచిన బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఆయనకు సహకరించలేదు. ఇప్పుడు తెలంగాణలో కాన్సిరాం ఉద్యమానికి కొనసాగింపూగా బీసీ ఎస్సీ ఎస్టీల ఐక్య కార్యాచరణ సమితి (జాక్) ఆవిర్భవించింది. ఇది రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవులు, డాక్టర్ విశారదన్ మహరాజ్, ఉమ్మడి ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్, ప్రో.నాగం కుమారస్వామి, ప్రో. రామయ్య షెపర్డ్ మొదలైన వారి ఆధ్వర్యంలో ఏర్పడింది. ఈ జాక్ సారథ్యంలో లక్ష కిలోమీటర్ రథయాత్ర సాగుతున్నది. ఇదీ తెలంగాణలో మూడున్నర కోట్ల పీడిత ప్రజల విముక్తి కోసం సాగే మహా ప్రయాణం. ఇప్పుడు వీరంతా సంఘటితమై, భారత రాజ్యాంగ బలంతో రాజ్యాధికారం వైపు నడవాలి. అప్పుడే సామాజిక న్యాయం సాకారమవుతుంది.

సంపతి రమేష్ మహారాజ్
సామాజిక విశ్లేషకులు
7989579428.

ట్రంప్ నోబెల్ ఆశలు భగ్నం

గాజా శాంతి ఒప్పందంపై ప్రభావం

2025 అక్టోబర్ 10న, నార్వేలోని నోబెల్ కమిటీ వెనిజువెలా విపక్ష నాయకురాలు మారియా కోరినా మచాడోకు శాంతి బహుమతిని ప్రకటించింది. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా వివాదాస్పదమైంది, ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు బహుమతి రాలేదని తెలిసిన తర్వాత. ట్రంప్, తన రెండో మండేట్‌లో గాజా యుద్ధాన్ని ఆపడం, ఇజ్రాయిల్-హమాస్ మధ్య సీజ్‌ఫైర్ డీల్‌ను బ్రోకరేజ్ చేయడం వంటి చర్యలకు క్రెడిట్ తీసుకున్నాడు. అయినా, కమిటీ అతని నామినేషన్‌ను తిరస్కరించడం వెనుక దాగి ఉన్న రాజకీయ, నైతిక కారణాలు లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

ట్రంప్‌కు నోబెల్ రాలేదనేది చిన్న విషయం కాదు. సుయ్యోధన సార్వభౌముడు మహిసభలో గర్వభంగం లాంటిది.అది అతని రాజకీయ ఇమేజ్‌తో ముడిపడి ఉంది. మొదటి కారణం, ట్రంప్ తాను లాబీ చేయడం. 2025 జనవరి నుంచి, అతను తన ట్విటర్ (ఇప్పుడు %శ%)లో, ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో "నేను ఎనిమిది యుద్ధాలు ఆపాను, నోబెల్ నాకే ఇవ్వాలి" అని పదేపదే ప్రకటించాడు. ఇది నోబెల్ కమిటీ చైర్మన్ జోర్గెన్ వాట్నే ఫ్రిడ్నెస్‌కు అసహ్యమైంది. కమిటీ సభ్యులు, ఆఫ్రిడ్ నోబెల్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం, "జాతుల మధ్య స్నేహాన్ని ప్రోత్సహించిన వారికి" బహుమతి ఇస్తారు. లాబీ చేసే వారికి కాదు. రెండవది, ట్రంప్ యొక్క అంతర్జాతీయ సంస్థల పట్ల అగౌరవం. అతని మొదటి మండేట్‌లో పారిస్ క్లైమేట్ అగ్రిమెంట్ నుంచి ఉపసంహరణ, ఐరోపా యూనియన్‌పై టారిఫ్‌లు వంటివి కమిటీలో నెగెటివ్ ఇంప్రెషన్‌ను సృష్టించాయి. మూడవది, నామినేషన్ డెడ్‌లైన్ (జనవరి 31, 2025) తర్వాత జరిగిన గాజా డీల్‌ను కమిటీ పరిగణించలేదు. చివరగా, మచాడో యొక్క వెనిజువెలా డిక్టేటర్ మాదురో పాలిటిక్స్‌కు వ్యతిరేకంగా చేసిన పోరాటం, డెమాక్రసీకి మార్గం సుగమం చేయడం వంటి "స్వచ్ఛమైన" కృషి కమిటీకి మరింత సముచితంగా కనిపించింది.

ఈ కారణాలు ట్రంప్‌ను "శాంతి సాధకుడు"గా కాకుండా, "స్వార్థపరుడు"గా చిత్రీకరించాయి. ఒక విమర్శనాత్మక దృక్పథంలో, ఇది అతని "అమెరికా ఫస్ట్" విధానానికి సరిపోతుందేమో కినీ,ప్రపంచ శాంతికి ఆటంకం.ఇందుకు ట్రంప్ స్పందన తీవ్రమైంది. ప్రకటన తక్షణం, అతను "వారు లిబరల్స్‌కు మాత్రమే ఇస్తారు, నాకు ఇవ్వరు" అని పోస్ట్ చేశాడు. వైట్ హౌస్ ప్రతినిధి "శాంతి బహుమతి అంగడి సరుకు కాదు" వ్యాఖ్యానించింది. అదే సమయంలో "ట్రంప్ యుద్ధాలు ఆపడం కొనసాగిస్తాడు" అని వ్యంగ్యంగా హెచ్చరించింది.

ఈ కామెంట్స్ ట్రంప్ యొక్క సాధారణ శైలి - ఓటమిని విమర్శకుల మీదకు మలచడం. విమర్శకులు దీన్ని "వానిటీ"గా చూస్తున్నారుబీ ఒబామాకు 2009లో బహుమతి వచ్చినప్పుడు ట్రంప్ అదే విధంగా ఆరోపించాడు. ఇది ట్రంప్ ఇగోను చూపిస్తుంది, శాంతిని కాకుండా ప్రతిష్టాత్మకతను కోరుకున్నట్టుగా. మాగా సపోర్టర్లు ×లో మీమ్స్‌తో స్పందించారు, "ట్రంప్‌కు ప్రైవేట్ పీస్ ప్రైజ్" అని హాస్యం చేశారు.

ప్రపంచ మీడియా రియాక్షన్ విభిన్నమైంది, కానీ ఎక్కువగా విమర్శాత్మకం. టైమ్ మ్యాగజైన్ "ట్రంప్ షామ్‌లెస్‌లీ క్యాంపెయిన్ చేశాడు, స్నబ్ వర్డ్" అని రాసింది. గార్డియన్, బ్లూంబెర్గ్‌లు నార్వే మీద ట్రంప్ రివెంజ్ టారిఫ్‌లు, నాటో డిమాండ్‌లు... భయపడ్డాయి. ఇండియాలోని టైమ్స్ ఆఫ్ ఇండియా, ఎన్.డీ.టీ "ట్రంప్ ఇగో హర్ట్, ప్రపంచానికి టెన్షన్" అని విశ్లేషించాయి. ఫాక్స్ న్యూస్ ట్రంప్‌కు సపోర్ట్ చూపించి, "గాజా డీల్ ఇగ్నోర్ చేశారు" అని అన్నది. రష్యా ప్రెసిడెంట్ పుటిన్ కూడా "నోబెల్ మీనింగ్‌లెస్ అయింది" అని కామెంట్ చేశాడు, ట్రంప్‌ను సపోర్ట్ చేయడం ద్వారా. మీడియా ఈ స్నబ్‌ను "ట్రంప్ ఎరా యొక్క మరో రిజెక్షన్"గా చూస్తోంది, అతని డిప్లొమసీని ప్రశ్నిస్తూ. ×లో మీమ్స్, హ్యాష్‌ట్యాగ్‌లు (ట్రంప్ నోబుల్ స్నబ్) ట్రెండింగ్ అయ్యాయి, హాస్యం మరియు విమర్శల మిశ్రమంగా వెలూవడింది.

రారాజుకు జరిగిన అవమానం గాజా పై ప్రభావం:

ఈ స్నబ్ గాజా, పాలస్తీనా మీద నెగెటివ్ ప్రభావం చూపవచ్చు. ట్రంప్ గాజా సీజ్‌ఫైర్‌ను తన "గ్రేటెస్ట్ డీల్"గా ప్రచారం చేశాడు, కానీ స్నబ్ వల్ల అతని ఫ్రస్ట్రేషన్ పాలస్తీనా మీద మరింత ప్రెషర్‌గా మారవచ్చు. వాషింగ్టన్ పోస్ట్ విశ్లేషణ ప్రకారం, ట్రంప్ "పీస్ డీల్ క్రెడిట్ తీసుకున్నా, అది ఫ్రాజిల్" స్నబ్ తర్వాత ఇజ్రాయిల్ మీద మద్దతు పెంచి, పాలస్తీనా ఫండింగ్ కట్ చేయవచ్చు. న్యూస్‌వీక్ "2026కి ట్రంప్ చాన్స్ ఉంది, కానీ ఇప్పుడు రివెంజ్ రిస్క్" అని హెచ్చరించింది. విమర్శనాత్మకంగా చూస్తే, ఇది ట్రంప్ డిప్లొమసీ యొక్క బలహీనత .శాంతి డీల్స్ ప్రతిష్ట కోసమే, స్థిరత్వం కోసం కాదు. పాలస్తీనా ప్రజలకు, ఇది మరో అనిశ్చితి ట్రంప్ ఇగో హర్ట్ వల్ల డీల్ కుప్పకూలవచ్చు, హింస తిరిగి మొదలవ్వవచ్చు.

మొత్తంగా, ఈ స్నబ్ నోబెల్ ప్రైజ్ యొక్క స్వతంత్రతను చూపిస్తుంది, కానీ ట్రంప్ రాజకీయాల ద్వారా దాన్ని రాజకీయీకరణ చేస్తున్నాడు. శాంతి ఒక గేమ్ కాదుబీ అది స్వార్థరహిత కృషి. ట్రంప్‌కు బహుమతి రాలేదనేది ఆయన విజయం కాదు. ప్రపంచ శాంతికి మరింత అవసరమైన సందేశం.

డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

జీవితం

'టీవీ హాల్ ' వదిలి బెడ్రూమ్ చేరుకున్నాను కలాన్ని
కాగితాల్ని తెచ్చుకున్నాను
కిరణాలై హెూరెత్తిన కలలఅలల్ని రికార్డు చేస్తూ
హరిణాలై జోరెత్తిన అలలకలల్ని ఫైల్ చేస్తూ ఆమె వచ్చింది
వంటిల్లు సర్దేసి
సిట్‌ఔట్ మూసేసి
ఆమె వచ్చింది
పిల్లలిద్దరినీ నిద్ర బుచ్చి
నవ్వుల్ని పువ్వుల్ని తెచ్చి
ఆమె వచ్చింది
రమ్మని పిలవదు ఏదో మిష
నేను వచ్చే వరకు అనిమిష
ఆమె కాలం పూలకొమ్మకి రాలిన క్షణపల్లవరాశి
నిశ్చల నిశ్శబ్ద నిశీథిలో నివురుగప్పిన శశి వంటివిరుపులో
మింటి మెరుపులు కనుగొనలేనా
ఇప్పుడు సమన్యాయం సత్వరన్యాయం కావాలి
కెగిలిసౌధం నిర్మించి కలలలోకం విహరించి తక్షణమే
ఆమెకు నిద్ర దానం చేయాలి
నాలో విలీనం కావాలనే వాంఛకి
మలినం లేని హృదయం చాలదా
ఇక
అనామిక చిత్రసుందరం
అలౌకిక శిల్పమందిరం
ఈ రేయికి ఖననం
గీసిన రేఖల్లో వర్ణాంబరం
వేసిన బొమ్మల్లో ప్రాణార్ణవం
రేపటి వేకువలో జననం

కోటం చంద్రశేఖర్
9492043348

73 రాజ్యాంగ సవరణ లక్ష్యాలకు దగ్గరగా ఉన్నామా

3వ రాజ్యాంగ సవరణ చట్టం భారత రాజ్యాంగంలోని ముఖ్యమైన సవరణలు ఒకటి ఇది గ్రామీణ స్థానిక సంస్థల కు రాజ్యాంగ హెూదా కల్పించింది ఈ సవరణ ఎప్పుడు 24 1993 నుంచి అమల్లోకి వచ్చింది భారత రాజ్యాంగంలోని 11వ భాగాన్ని చేర్చి 20043 నుండి 243 0 వరకు నిబంధనలు ఉన్నాయి అలాగే 11వ షెడ్యూల్ కూడా చేర్చబడింది ఇక్కడ మనం చర్చిస్తున్న అంశాలు ఏంటంటే అసలు ఈ చట్టం స్థానిక సంస్థల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎంతవరకు అవగాహన ఉంది పంచాయతీరాజ్ వ్యవస్థను రాజ్యాంగబత్యం చేయడం గ్రామ స్వయం పాలనకు రాజ్యాంగ వృధా కల్పిస్తూ గ్రామస్థాయిలో పంచాయతీ మండల మధ్యస్థయిసమితి జిల్లా స్థాయి పరిషత్ ప్రతి గ్రామంలో ఓటు హక్కును కలిగిన వ్యక్తులందరిని కలుపుతూ గ్రామ సభను ఏర్పాటు చేయడం ప్రతి రాష్ట్రం పంచాయతీలను ఏర్పాటు చేయాలి పంచాయతీలో పదవీకాలం ఐదు సంవత్సరాలు ఎస్టీ మరియు మహిళలకు ఒకటి పై మూడు వంతు రిజర్వేషన్ కల్పించబడింది రిజర్వేషన్ సర్పంచి పదవులతో పాటు ఎంపీటీసీ జెడ్పీటీసీలకు కూడా వర్తిస్తుంది పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయాలి పంచాయతీల ఆర్థిక మండల పై పర్యవేక్షణ కోసం రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయాలి ఇది ప్రతి ఐదు సంవత్స రాలకు ఒకసారి నివేదిక సమర్పించాలి. స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్

వరి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

● అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్

వనపర్తి బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి) : జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్ ఆదేశించారు. సోమవారం ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంసిద్ధత పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్, డిఆర్‌డిఓ పీడీ ఉమాదేవి తో కలిసి వీసీ కి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం వరి ధాన్యం గ్రేడ్-%ఖ% రకానికి రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తోందని, సన్న రకం వరికి రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. కాబట్టి, సకాలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పీపీసీ లకు ధాన్యం తెచ్చిన తర్వాత

ఆలస్యం కాకుండా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోళ్ళ పర్యవేక్షణకు సూపెర్వైజరి కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గన్నీ బ్యాగులు, ధాన్యం క్లీన్ చేసే యంత్రాలు, బరువు కొలిచే యంత్రాలు, తేమ కొలిచే డిజిటల్ కాలిపర్స్, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదనంగా సామాగ్రి ఏదేనా అవసరం ఉంటే ఇండెంట్ పంపాలన్నారు, ఇదివరకే పంపి ఉంటే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా, ఈ సీజన్ బ్యాంకు గ్యారంటీ లు సమర్పించిన మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సీఎంఆర్ ధాన్యాన్ని వేగంగా సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ నెలాఖరుకు దాదాపు అన్ని పీపీసీ లకు పూర్తి స్థాయిలో ధాన్యం వచ్చే అవకాశం ఉందని, ఆలోపు అన్ని సిద్ధం చేయాలన్నారు. పీపీసీ లలో కావాల్సిన అన్ని సామాగ్రి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గన్నీ బ్యాగులు, ధాన్యం క్లీన్ చేసే యంత్రాలు, బరువు కొలిచే యంత్రాలు, తేమ కొలిచే డిజిటల్ కాలిపర్స్ సహా అన్ని రకాల సామాగ్రి అన్ని పీపీసీ లలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పీపీసీ లలో రైతుల ధాన్యం తడవకుండా కావాల్సినన్ని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సన్న దొడ్డు రకం ధాన్యానికి ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చేయాలన్నారు. పీపీసీ ఇంచార్జి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీసీఓ రాణి, డీటీఓ మానస, డిఏఓ ఆంజనేయులు గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువతలో ఐక్యత, స్నేహభావం పెంపొందించేలా టోర్నమెంట్

● నందివనపర్తిలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

యాచారం, అక్టోబర్ 13 (జనం సాక్షి) : ఉత్సాహభరితంగా రసవత్తరంగా సాగిన క్రికెట్ పోటీలు క్రీడాకారుల కోలాహలం నడుమ, వీక్షకుల సందడి నడుమ అట్టహాసంగా టోర్నమెంట్ ముగిసింది. నందివనపర్తిలో బిఎన్ఆర్ క్రీడా ప్రాంగణంలో దసరా సందర్భంగా ప్రారంభమైన మెగా క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. యువతలో ఐక్యత, స్నేహభావం పెంపొందించేలా టోర్నమెంటు ఏటా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించేలా క్రీడలు దోహదపడతాయన్నారు. నిరంతర పట్టుదల సాధన క్రీడాకారుల్ని విజయతీరాలకు చేరుస్తాయన్నారు. అనంతరం విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సూపర్ కింగ్స్ టీం పొందగా రెండవ బహుమతి పొందిన రాయల్ టీమ్, మూడవ బహుమతి మాస్టర్ బ్లాస్టర్ టీంలు బహుమతులు సాధించాయి. నూకం కృష్ణ, పగిళ్ళ వెంకటేష్ మరియు బండి సర్దార్ పటేల్ లు దసరా క్రికెట్ పోటీలకు స్పాన్సర్లుగా వ్యవహరించారు. టోర్నమెంట్లో నిర్వాహకులతో పాటు పలువురు క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాలల రణ భేరి మహాసభను విజయవంతం చేయాలి

శామీర్‌పేట్, అక్టోబర్ 13 (జనం సాక్షి) : మాలల హక్కుల కోసం పోరాటం కోసం ఈ నెల 23న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మాలల రణ భేరి మహాసభను విజయవంతం చెయ్యాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య అన్నారు. సోమవారం రోజు మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో శామీర్ పేట్ మండల కార్యాలయం ముందు గల అంబేద్కర్ విగ్రహం నుండి ఉప్పరి పల్లిలోని అంబేద్కర్ విగ్రహం వరకు బైకు ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాలల జాతీయ అధ్యక్షులు చెన్నయ్య విచ్చేసి నిర్వహించారు. మాలల మహాసభ వాల్ఈ ఫోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి లలిత, లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిష్కరించాలి

● రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
● ప్రజావాణికి (48) ఫిర్యాదులు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13 (జనం సాక్షి) : ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (48) ఫిర్యాదులు అందాయని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ-15, ఇతర శాఖలు-

33, మొత్తం 48 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల కొరత లేకుండా రైతులందరికి ఎరువులు అందేలా చూడాలని, పత్తి కొనుగోలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో సరిపడా గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు స్టేజ్ వారీగా పేమెంట్ అయ్యేలా చూడాలని, స్థానిక ఎన్నికల కోడ్‌కు ముందు వచ్చిన లిస్ట్ ప్రకారం ఇండ్ల గ్రౌండింగ్ చేయాలని పిడి హౌసింగ్ అధికారికి సూచించారు. గ్రామ, మున్సిపల్ స్థాయిలో పరిశుద్ధ్యం పై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను ముందు ఉంచేలా ప్రతిఒక్కరూ పని చేయాలని అన్నారు. ప్రతి వారం సంబంధిత అధికారులతో ప్రభుత్వపథకాల అమలు పై, చేపట్టిన చర్యల పై కింది స్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ లేదా టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలని తెలిపారు. నెలకు ఒకసారి ఫిజికల్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో పల్స్ పోలియో చుక్కలను ఏ ఒక్కరినీ వదలకుండా ఇంటింటికి వెళ్ళి వేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక మరణాలను నియంత్రించేందుకే సీపీఆర్

● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి) : ఆకస్మిక మరణాలను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ సీపీఆర్ నిర్వహించే విధానాలను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసిసిటేషన్)పై అవగాహన కల్పించేందుకు సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ జిల్లా అధికారులకు సీపీఆర్ ప్రక్రియను వివరంగా చూపించారు. డీఎంహెచ్వో డాక్టర్ రవికుమార్ జిల్లా అధికారులతో సీపీఆర్ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేలాది మంది గుండెపోటుతో ఆకస్మికంగా మరణిస్తున్నారని, ఈ మరణాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ సీపీఆర్ ప్రక్రియ నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటిలో కనీసం ఒకరు అయినా సీపీఆర్ నేర్చుకుంటే, ఎవరైనా గుండెపోటుతో కుప్పకూలినప్పుడు వెంటనే ప్రథమ చికిత్స ఇవ్వగలరు. ఇది ఒక ప్రాణాన్ని కాపాడడమే కాకుండా, ఒక కుటుంబాన్ని కాపాడినట్లే అవుతుంది, కలెక్టర్ తెలిపినారు. సీపీఆర్‌పై ప్రజల్లో అవగాహన పెరిగితే గుండెపోటుతో కుప్పకూలిన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించగలమని, వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారమిచ్చి,వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తే అనేక ప్రాణాలు కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలు పోసే వారిపై కఠిన చర్యలు తీసుకోండి

● ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

హయత్‌నగర్, అక్టోబర్ 13 (జనం సాక్షి) : మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డు పోయే రహదారిపై అటు, ఇటు ప్రతి రోజు గుర్తు తెలియని వ్యక్తులు వ్యర్థ పదార్థాలు, చెత్త చెదరాలు వేస్తున్నారని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి సమాచారం ఇవ్వగా వారు స్థానిక జీ.హెచ్.ఏం.సీ. అధికారులకు సమాచారం ఇవ్వగా వారు కొంతమేర రోడ్డు ప్రక్కన ఉన్న వ్యర్థాలను తొలగించడం జరిగింది. దానిలో భాగంగా సుధీర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డంపింగ్ యార్డు చుట్టు పక్కల ఇండ్లు లేవు కాబట్టి ఓటు హక్కు లేని కారణంగా ఈ రొడ్డును ఎవరు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతం లో సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి ల చొరవతో ఇక్కడ ఉదయం, సాయంత్రం పూట వాకింగ్ చేయడం జరిగేదని అన్నారు. ప్రస్తుతం ముక్కు మూసుకొని నడిచే పరిస్థితి ఉందని వారు అన్నారు. సుధీర్ రెడ్డి వస్తున్నారు అని అధికారులు తూతు మంత్రంగా కొన్ని వ్యర్థాలను తీయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రోడ్డు ప్రక్కన హరిత హారం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటడం జరిగిందని వారు గుర్తు చేశారు. ప్రతి రోజూ వేలాది మంది వాకింగ్ చేయడం జరిగేదని వారు అన్నారు. ఇప్పుడు రోడ్డు ప్రక్కన వ్యర్థ పదార్థాలు వేసి ప్రజలను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని వారు అసహ్యం వ్యక్తం చేశారు. ఇక్కడ రాత్రి పూట వ్యర్థ రసాయనాలు పోస్తున్న నేపథ్యం లో సీ.సీ.కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పుడు అట్టి సీ.సీ.కెమెరాలు కూడా దొంగతనం చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుధీర్ రెడ్డి స్థానిక జీ.హెచ్.ఏం.సీ. అధికారులకు ఫోన్ చేసి ఇక్కడ ఎవరు వ్యర్థ పదార్థాలు వేయకుండా చూడాలని వారు తెలియజేశారు. ప్రతినిత్యం పరిశీలించి, ఇక్కడ వ్యర్థాలు పోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, యాదగిరి నేత, పలువురు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (జనం సాక్షి) : భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం ఓటు చోరీ సంతక సేకరణ ప్రచార సమావేశం కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో గాజుల రామారం లోని సత్య గౌరీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఓటు చోరీ నీ వ్యతిరేకిస్తూ చేపట్టిన కార్యక్రమానికి అనుకూలంగా సంతకాలు చేశారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోరీ సతక సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు బలమైన శక్తిని దాని అంతం చేయడం ఎవరికి సాధ్యం కాదన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవడమే ధ్యేయంగా రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందన్నారు. రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ఈరోజు సంతక ప్రచార సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ హిల్స్, కురుమనగర్, లక్ష్మీనరసింహ కాలనీలకు మహర్దశ

ఉప్పల్, అక్టోబర్ 13 (జనం సాక్షి) : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిధులు రాక, అభివృద్ధి పనులను చేయకపోవడంతో కాలనీలలో సమస్యలు పెరిగిపోయాయని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. నాడు మల్కాజ్‌గిరి ఎంపీగా, నేడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరేమేశ్వర్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా కావాల్సినన్ని నిధులను మంజూరు చేయిస్తున్నారన్నారు. ఉప్పల్‌లోని ఉప్పల్ హిల్స్ లో రూ.55 లక్షలతో స్ట్రాం వాటర్ పైపు లైన్, లక్ష్మీ నరసింహ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఉప్పల్‌లో రూ.27 కోట్లతో నల్లచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాజ్‌కుమార్, దుర్గం నవీన్ తదితరులు పాల్గొనారు.

పట్నం వాసులకు అరుదైన గౌరవం

● ఢిల్లీ, మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రధానోత్సవం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13 (జనం సాక్షి) : పట్నం వాసులకు అరుదైన గౌరవం.. వివిధ సామజిక సేవా, దైనందిక విభాగలలో విశిష్ట సేవాలాందించినందుకు ఆదిభట్ల మున్సిపల్ కు చెందిన పల్లె గోపాల్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చెందిన జెలమోని రవీందర్, సూరమోని సత్యనారాయణ లకు మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఢిల్లీ నుండి డాక్టరేట్ బహూకరించింది. ఈ నేపథ్యంలో పలు సేవా కార్యక్రమాలు, దైనందిక కార్యక్రమాలు చేసిన పల్లె గోపాల్ గౌడ్‌కు, గౌరవ డాక్టరేట్ యూనివర్సిటీ అందజేసింది. అనేక దేవాలయాల్లో ఆలయ అభివృద్ధిలో ప్రజల కష్టనష్టాల్లో పాలుపంచుకుంటూ, ప్రజాసేవి పరమావధిక భావించి, గతంలో ఆదిభట్ల ఉపసర్పంచిగా, మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్‌గా కొనసాగారు. నాటి టిడిపి నుండి ప్రస్తుత బీఆర్ఎస్ లో కూడా రాజకీయ ప్రావీణ్యం సంపాదించారు. అలాగే ఇబ్రహీంపట్నం మున్సిపల్ చెందిన జెలమోని రవీందర్

ముదిరాజ్, అనేకమంది క్యాన్సర్ రోగులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేయూతను అందించారు, అనేక ప్రజా సమస్యలు, మత్స్య కార్మికుల సమస్యలపై పోరాడారు. కూడా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ, కరోనా కష్టకాలంలో కూడా తనదైన శైలిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యపరిచారు, అలాగే రాజకీయంలో కూడా గ్రామస్థాయి అధ్యక్షుడి నుండి రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగారు, గత 30 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నన పొందిన పల్లె గోపాల్ గౌడ్, జెలమోని రవీందర్‌ల సేవలను గుర్తించి దేశ రాజధాని ఢిల్లీలో మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టర్ అవార్డును యూనివర్సిటీ బృందం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డాక్టర్ అవార్డు ద్వారా మరింత బాధ్యతను పెంచారని పల్లె గోపాల్ గౌడ్,రవీందర్ తెలిపారు, దీంతో స్థానికంగా పల్లె గోపాల్ గౌడ్, రవీందర్ ల సన్నిహితులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, అలాగే జర్నలిస్టుగా పనిచేస్తున్న సూరమోని సత్యనారాయణ కు గౌరవ డాక్టరేట్ అవార్డు ఢిల్లీలోని మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ద్వారా విద్యాలయం బృందం అందజేశారు. అలాగే దైనందిక కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ కార్యకర్తగా పలు దేవాలయాల్లో సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది,ఈ అవార్డు రావడం పట్ల పలువురు బీసీ నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, హర్షం వ్యక్తం చేశారు, శంషాబాద్ విమానాశ్రయంలో, ఇబ్రహీంపట్నం లో స్వాగతం పలికి వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు

కాప్రా, అక్టోబర్ 13 (జనం సాక్షి) : ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కట్న చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు జమ్మిగడ్డలోని 199/1, 376 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను ఈ సందర్భంగా వారు పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలలో వెలుస్తున్న బహుళ అంతస్తుల భవనాలను చూసి అధికారులు ఆశ్చర్య పోయారు. స్థలాన్ని చదును చేసే కార్యక్రమం కొనసాగుతుందని, త్వరలో స్థలానికి ఫెన్సింగ్ వేస్తామని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా 199/1, 376 సర్వే నెంబర్ల లోని ప్రభుత్వ స్థలంపై హైడ్రా అధికారులు దృష్టి సారించినట్లు తెలిసింది. సంఘటనా స్థలంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి తహసిల్దార్ సుచరిత పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో చేపట్టిన నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న 12 గంటల భూమిని స్వాధీనం చేసుకుంటున్నామని తెలిపారు. ఖాళీ స్థలానికి ఈరోజు ఫెన్సింగ్ వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఏసిపి ఎన్ కృష్ణమోహన్, కాప్రా డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, సర్వేయర్ మహేందర్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి) : జిల్లాలో బాల్య వివాహాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.సెప్టెంబర్ 17 నుండి ప్రారంభమైన పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన లక్ష్యాలు, చేపట్టిన కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లాలో 498 మంది ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలను ఎన్.ఆర్.సి. సెంటర్ లో వైద్యంతో పాటు పౌష్టికాహారం అందించి వైద్యం చేయించినట్లు తెలిపారు. జనవరి, 1 నుంచి ఇప్పటి వరకు వనపర్తి జిల్లాలో 31 బాల్య వివాహాలు కేసులు నమోదు అయినట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో 181 మంది విద్యార్థులు కళాశాల నుండి మధ్యలోనే చదువు మానేసినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో 121 అబ్బాయిలు ఉండగా 60 మంది అమ్మాయిలు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.స్పందించిన జిల్లా కలెక్టర్ చదువు మానేసిన అమ్మాయిలు ఎక్కడున్నారో గుర్తించి

తిరిగి కళాశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ, సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోను జిల్లాలో బాల్య వివాహాలు నిర్వహించడానికి వీలు లేదని ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే మాత్రం అమ్మాయి, అబ్బాయి తల్లిదండ్రులతో పాటు వివాహంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి పై చట్టరీత్య కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అక్టోబర్ 15న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామస్థాయి కమిటీలు సమావేశాలు నిర్వహించి అదే రోజున మండల కమిటీలో ఏర్పాటు చేయాలని డి.పి.ఓ, డి.ఆర్.డి. ఎ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 17న జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలకు సంబంధించిన ముందస్తు సమాచారం 1098 లేదా 100 లేదా 112కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.పౌష్టికాహార లోపంతో ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలను క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్యవంతులుగా ఉండేటట్లు సంబంధిత అంగన్వాడి కార్యకర్తలు చూసుకోవాలని సూచించారు.ఈ వారంలో తల్లి పాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, అవగాహన కార్యక్రమానికి గర్భిణీ, బాలింత మహిళల భర్తలు సైతం సదస్సుకు హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు.అనంతరం ఆర్.డి.ఎస్. స్వచ్ఛంద సంస్థ చిన్నమ్మ థామస్ వారు రూపొందించిన ఇచ్చట బాల్య వివాహం నిర్వహించబడవు అనే గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిల్లలకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతం కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు పాల్గొని అన్న ప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు, గర్భిణులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. భీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి పి డి ఆర్ డి ఓ ఉమాదేవి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించండి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి) : ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ భీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్ రంజిత్‌తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహా సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.సోమవారం ప్రజావాణికి మొత్తం 34 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటా..

● వారి కష్టాలను నా కష్టాలుగా బావిస్తా..

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 13 (జనం సాక్షి) : నూతన ప్రెస్ క్లబ్ హడక్ కమీటీ ఎన్నికైన సందర్భంగా కమిటి సభ్యులు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కలిశారు..ఈ సందర్భంగా హడక్ కమిటీలో ఎన్నికైన సభ్యులు శ్రీనివాస్, గొకరన్న, లోకేష్, రాఘవా బంగారు, ముస్తఫా లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సన్మానించారు. అలాగే కమిటి సభ్యులతో పాటు పలువురు జర్నలిస్టులు ఎమ్మెల్యేను సన్మానించి వారి సమస్యలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ జర్నలిస్టులకు అన్నివిధాలా నా సహాయ,సహకారాలు ఉంటాయని ప్రస్తుతం గద్వాల జర్నలిస్టులకు ఉన్న ప్రధాన ఇండ్ల సమస్య తీర్చడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

● గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 13 (జనం సాక్షి) : ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని,దీనిపై ప్రతి ఒక్కరికీ అవగహన అవసరమని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఆర్ కార్డియో పల్మోనరీ రిససిటేషన్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీపీఆర్ పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,ప్రజా జీవితంలో అకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణా పాయ స్థితి నుంచి బయట పడుతారన్నారు. ఓ వ్యక్తికి

ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 30 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇవ్వడం ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకు రావచ్చని తెలిపారు. కార్డియాక్ హెల్త్ కేర్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు జిల్లాలోనూ ఈనెల 13 నుంచి 17 వరకు వారం రోజులపాటు సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ విధానంపై గ్రామాల నుంచి పట్టణాల దాకా అందరిలోనూ అవగాహన పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చేతులతో సీపీఆర్ విధానాన్ని చేసి చూపించారు. దీని ప్రాధాన్యతను అధికారులకు వివరించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ రాజు,డాక్టర్ మధు ప్రయోగపూర్వకంగా సిపిఆర్ ఎలా చేయాలో క్షుణ్ణంగా వివరించారు. అవగాహన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో వైద్యాధికారులు సిపిఆర్ ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,జిల్లా వైద్య అధికారి డాక్టర్ సిద్ధప్ప, డిప్యూటీ డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, వివిధ శాఖల అధికారులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

● జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 13 (జనం సాక్షి) : సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టం - 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ... ప్రతి సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరమన్నారు. సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అధికారులు వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారుల వివరాలతో బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ చట్టం అమలు ద్వారా పని సామర్థ్యం పెరుగుతుందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. ఈ చట్టంలో పొందుపర్చిన మినహాయింపులు తప్ప మిగతా అన్ని

విషయాల్లో ప్రజలు కోరిన సమాచారాన్ని చట్టం ప్రకారం అందించాలి. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సామాన్య ప్రజలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం తెలుసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఈ చట్టం కింద వచ్చినా ఈ చట్టం కింద వచ్చిన దరఖాస్తులను నిర్మిత గడువు లోగా సమాచారం అర్జీదారులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయదారులపై పోలీసుల ప్రత్యేక నిఘా

● జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి క్రైమ్, అక్టోబర్ 13 (జనంసాక్షి) : ప్రజల భద్రత, క్షేమం దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దీపావళి పండుగ సందర్భంగా

బాణాసంచా విక్రయాల కోసం డివిజనల్ స్థాయి పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా నిల్వచేసిన, తయారుచేసిన, దుకాణాలను నెలకొల్పిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా విక్రయాలు జరిపినా, ప్రేలుడు పదార్థాల చట్టం 1884, రూల్స్-1933 సవరణ 2008 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు బాణసంచ విక్రయాలను తగు జాగ్రత్తలు తీసుకొంటూ జరుపుకోవాలని తెలిపారు.

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 13 (జనం సాక్షి) : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారము నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 72 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా ఉంటా

రేవల్లి, అక్టోబర్ 13 (జనంసాక్షి) : నిరుపేద కుటుంబంలో ఉన్నవారికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని కేబిఆర్ ట్రస్ట్ అధినేత కర్రోళ్ల స్వప్న భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో చెంద్రాయుని గడ్డ కాలనీ చెందిన గోకం మహేష్ గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేకుండా రోడ్లపై తిరుగుతున్నాడు. దీంతో కుటుంబ పోషణకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఉదయం వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ పరిస్థితులపై ఆరా తీశారు. మహేష్ చికిత్సకు అవసరమైన ఖర్చులు తాను భరిస్తానని హామీ ఇచ్చారు. మహేష్ తల్లి గోకం బాలేశ్వరమ్మకు తక్షణం సాయంగా 5,000/- ఆర్థిక సాయం చేశారు. పక్కనే ఉన్న పుటిల మాసయ్య కుటుంబ సభ్యులు పూరి గుడిసెలను పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తను అన్ని విధాలుగా మీ కుటుంబాన్ని అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాములు, బాలేశ్వరమ్మ, చేన్నమ్మ, సువర్ణ, గణేష్, మహేందర్, శివ, గోపాల్, శ్రీను కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో సత్తా చాటండి

● అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలుపించండి

● కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలు ఎక్కడ..?

● రెండు సంవత్సరాల్లోనే కాంగ్రెస్‌కు తీవ్ర వ్యతిరేకత

● అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

సంగారెడ్డి, అక్టోబర్ 13 (జనం సాక్షి) : వచ్చే స్థానిక సంస్థ ల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని మండల పరిధిలోని పోల్కంపల్లి - ఖమ్మంపల్లి గ్రామాల శివారులో గల పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి చంటి క్రాంతి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆందోల్ నియోజకవర్గం లో మెజార్టీ స్థానాలు సాధించడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలకి

ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పైతర సాయికుమార్ గత పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దసరా పండుగను పురస్కరించుకొని అందరినీ ఏకం చేస్తూ అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

ప్రజా సేవలోనే ఉంటా..

రాజకీయాల్లోకి ప్రజలకు సేవ చేయడానికి వచ్చానని అందుకే 10 సంవత్సరాల క్రితం పీఎస్ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మునిపల్లి మాజీ జెడ్పిటిసి పైసల మీనాక్షి, పిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ పేర్కొన్నారు. అలయ్ బలయ్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... తాము ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి తనతోపాటు మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి ఇద్దరం వచ్చానని ప్రజా సేవలోనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నారాయణ, పుల్కల్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశి కుమార్, మాజీ సర్పంచులు శంకర్, శ్రీనివాస్, నాయకులు వెంకటేశం గౌడ్, శంకరయ్య, బాగయ్య, విట్టల్, పైతర మొగులయ్య, మంద రాజశేఖర్,నాగేష్, పీఎస్ ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు వనంపల్లి రాజ్ కుమార్, రమేష్, గడ్డం భాస్కర్, పరుశరాం గౌడ్, మౌలాన, మొగులయ్య, మేతరి మానయ్య కలాల్ యాదయ్య గౌడ్, ఫారుక్ పటేల్, సిద్ది పవన్ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై పోలీసు అధికారులు, తక్షణమే స్పందించాలి

● జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి క్రైమ్, అక్టోబర్ 13 (జనంసాక్షి) : వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 5 మంది పిర్యాదుదారులు, వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదులు అందించారు.ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి, సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను, కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదుల్లో 5 - భూతగాదాల ఫిర్యాదులు 1 - భార్య భర్తల ఫిర్యాదులు4 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ బ్యూరో, అక్టోబర్13 (జనంసాక్షి) : ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యాసంస్థల్లో వంద శాతం ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులు అందరూ ప్రభుత్వ విద్యాసంస్థలను నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని చెప్పారు. ఈ నెల 15 వ తేదీ నుంచి నవంబర్ 14 వ తేదీ వరకు పశువుల్లో ఫుట్ అండ్ మౌత్ వ్యాధి నిర్మూలనకు గాను టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న వరద నష్ట నివారణ బకాయిలు చెల్లించేలా తహశీల్దార్లు చొరవ చూపాలని పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా డీసీసీ అధ్యక్షులు నియామకం

- నూతన కమిటీలతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం
- కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా కలిసికట్టుగా కృషి చేద్దాం
- డీసీసీ అధ్యక్షుల అబ్జర్వర్ అబ్రహం జాన్సన్



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): డిసిసి అధ్యక్షుల నియామకాన్ని పారదర్శకంగా నియమించేందుకు గాను కాంగ్రెస్ పార్టీ అందరి అభిప్రాయాలతో ముందుకు వెళ్తుందని ఏఐసీసీ నేత, డిసిసి అధ్యక్షుల అబ్జర్వర్ అబ్రహం జాన్సన్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన సోమవారం డిసిసి అధ్యక్షుల ధరఖాస్తుల స్వీకరణ, నియామక అభిప్రాయాలపై నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అబ్రహం జాన్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా డీసీసీ అధ్యక్షుల నియామకంపై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఇందులో పార్టీ కోసం పని చేసే ముఖ్య నేతలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ చేపట్టి, అందరి అభిప్రాయాలు సేకరించి పారదర్శకంగా అధ్యక్షుల నియామకం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా అబ్జర్వర్లుగా తాము హాజరు కావడం జరిగిందన్నారు. డిసిసి అధ్యక్షుల నియామకాలతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానుందని దాని ద్వారా అందరూ కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ అంచలంచెలుగా ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాలతో ముందుకు వెళ్లాలని చెప్పారు. పదవులు వచ్చినా, రాకున్నా అధైర్య పడకుండా ముందుకు సాగాలని ధైర్యం చెప్పారు. కష్టపడిన నాయకులు కార్యకర్తలను గుర్తించి పార్టీ తగిన నిర్ణయం తీసుకుంటుందని, వారికి తగిన పదవులు ఇస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశంలో అబ్జర్వర్లు సాగరికరావు, నాగేందర్ రెడ్డి, సుబ్బారావు, సంజీవ్, నాయకులు కోట రాజబాబు, గూటోజు కిష్టయ్య, గుమ్మడి శ్రీదేవి, గాజర్ల అశోక్, చల్లూరి మధు, బట్టు కర్ణాకర్, సుంకరి రామచంద్రయ్య, గాదె సమ్మిరెడ్డి, భువన సుందర్, వివిధ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా గ్రీవెన్స్ సమస్యల పరిష్కారం

- ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్
- వివిధ విభాగాలకు సంబంధించి 70 ఫిర్యాదుల స్వీకరణ

వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 13(జనంసాక్షి): ప్రజలకు జవాబుదారిగా గ్రీవెన్స్ సమస్యల పరిష్కారం జరగాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకార కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా ఇంజనీరింగ్ 31, హెల్త్, సానిటేషన్ 4, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 5, టౌన్ ప్లానింగ్ 26, నీటి సరఫరా 4 ఇలా మొత్తంగా 70 వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సిఏంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఎస్ఈ సత్యనారాయణ, సిహెచ్ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని సంబంధిత శాఖాధికారులకు తక్షణ పరిష్కారానికి ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకోవాలని, సమయానికి చర్యలు తీసుకుని నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని ఉప కలెక్టర్ నవీన్ రెడ్డి, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

- పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి

నిర్మల్ బ్యూరో, అక్టోబర్13 (జనంసాక్షి) : నిర్మల్ పట్టణ కేంద్రంలో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తిని పోలీసులు గుర్తించి, మద్యం మోతాదును పరీక్షించి కేసు నమోదు చేశారు. ఈ కేసు న్యాయస్థానానికి తరలించగా సోమవారం ప్రత్యేక న్యాయమూర్తి విచారణ జరిపి, నిందితుడు చిందం రమేష్ కు, రెండు రోజుల సాదారన కారాగార శిక్ష విధించారు. ఈసందర్భంగా నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలుగుతుందని, అందువల్ల మద్యం తాగి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించి రోడ్డు భద్రత నియమాలను పాటించాలి అని సూచించారు.

8 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 13 (జనం సాక్షి) : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండలం లోన వెళ్లి గ్రామానికి చెందిన 8 మంది పేకాట ఆడుతుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. ఆదివారం రాత్రి వారు గ్రామానికి చెందిన ఆలూరి ప్రకాష్ ఇంట్లో పేకాట ఆడుతుండగా టాస్క్ ఫోర్స్ ఎస్సై కందూరి రాజు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈ దాడి నిర్వహించారు. వారి నుంచి రు.17,670 నగదు తో పాటు పేకాట కార్డ్స్ స్వాధీ నపరచుకున్నారు. పోలీసులకు పట్టుబడ్డ వారిలో గ్రామానికి చెందినబెం దారి శ్రీనివాస్, పి రిసింగుల లచ్చన్న, బొద్దు రవి, ఆలూరి కిషోర్, డోంగ్రే రూపులాల్, టేకుల శంకర్, బుద్ధ స్వవ్ నిల్, బోనగిరి నవీన్ లను పట్టుకొని సిర్పూర్ టి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్కడ వారి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి. సోమవారం కోర్టులో వారిని హాజరు పరిచారు. మరో ఇద్దరూ తప్పించుకొని పారిపోయినట్లు తెలిపారు. వారిలో గ్రామానికి చెందిన ఫుల్ జులే అనిల్, జునారి ప్రశాంత్ ఉన్నట్లు ఎస్సై రాజు తెలిపారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుళ్లు విజయ్, రమేష్, హెూంగార్డ్ శేఖర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదివాస్

- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజలు నిర్భయంగా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి వచ్చిన మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని, చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

సూర్యదేవర ఆరో సాయికి సౌత్ ఇండియా క్రాంతి పురస్కార్ అవార్డు

గణపురం,అక్టోబర్ 13 (జనం సాక్షి) : గణపురం మండలంలోని ప్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థి సూర్యదేవర ఆరవ సాయి కి మ్యాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డు లభించింది. మండల కేంద్ర వాస్తవ్యులు సూర్యదేవర కార్తీక్ స్రవంతి దంపతుల కుమారుడు సూర్యదేవర ఆరవ సాయి ప్రోబెల్ మోడల్ హైస్కూల్లో యూకేజీ చదువుతున్నాడు తనకు చిన్నతనం నుండే శ్లోకాలు పద్యాలు హనుమాన్ చాలీసా గణపతి తాళం గరుడ గమన వంటి మొదలగు పద్యాలు శ్లోకాలు ధారలంగా ఇట్టే వల్లే వేసి అవలీలగా అద్భుతంగా చదవగలడు ఇతనిక చిన్నతనం నుండే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రోత్సాహం, శ్రద్ధతో భక్తి భావం క్రమశిక్షణ అలవర్చే విధంగా ప్రోత్సహిస్తున్నారు. సోమవారం పాఠశాల జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మేనేజ్మెంట్ శాలువాతో సత్కరించి మేమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి పిల్లలు అరుదుగా ఉంటారని ఇలాంటి పిల్లలను ప్రోత్సహించడం ద్వారా ఇంకా స్టేట్ సెంట్రల్ లెవెల్ లో మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తారని ఇలాంటి పిల్లల్ని ప్రోత్సహించడం వల్ల పేరెంట్స్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పేరెంట్స్ తీసుకునే శ్రద్ధ చాలా అద్భుతమని ఇలాగే ఇతర పేరెంట్స్ కూడా తమ తమ పిల్లల్ని భక్తి భావం పెంపొందే విధంగా క్రమశిక్షణ పెంపొందించే విధంగా లక్ష్య సాధన దిశగా ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తుల వద్ద గంజాయి స్వాధీనం

ఏటూరునాగారం, అక్టోబర్ 13(జనంసాక్షి) : సోమవారం సాయంత్రం ఇద్దరు వ్యక్తులు వాజేడు నుండి ఏటూరునాగారానికి గంజాయి తీసుకువ స్తున్నారని సమాచారం రాగా ఏటూరునాగారం ఎస్ఐ రాజ్ కుమార్ తన సిబ్బందితో ఎం జె ఫంక్షన్ హాల్ దగ్గర వాహన తనిఖీలు చేయుచుండగా హెూండా షైన్ మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పంచల సమక్షంలో విచారించగా వారి పేర్లు తన్నూరి భాను ప్రకాష్ సుందరయ్య కాలనీ వాజేడు మండలం, చిడం సురేందర్ వాజేడు మండలం అని తెలిపారు. వారు వెంకటాపురం లోని ముత్తేబోయిన ప్రేమ్ చందు అనే వ్యక్తి దగ్గర తక్కువ ధరకు గంజాయి కొని అట్టి గంజాయిని ఏటూరునాగారం లో ఎక్కువ ధరలకు అమ్ముకుందామని వస్తుండగా పోలీసు వారు పట్టుకున్నారని ఒప్పుకున్నారు. ఆ తర్వాత నిందితుల నుండి 330 గ్రాముల గంజాయిని మోటార్ సైకిల్ స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్ తరలించి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి స్వాదీన పరచుకున్న గంజాయి విలువ 13,500 రూపాయలు ఉంటుంది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సుధాకర్, సదానందం, గోపి, ధ్రువ, మహేందర్ పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 13 (జనంసాక్షి) : వివిధ సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు చేస్తున్న దరఖాస్తులపై సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం గద్దరాగడి గ్రామానికి చెందిన కట్కూరి దేవేందర్ రెడ్డి తాము గతంలో 6 మంది కలిసి భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, రెవెన్యూ శాఖ జారీ చేసిన పట్టాలో విస్తీర్ణం వివరాలు తప్పుగా నమోదు చేయడం జరిగిందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన మారుపెల్లి పోచమ్మ తన భర్త మరణించినందున వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం పోతనపల్లి, ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు తమ భూములు గొల్లవాగు ప్రాజెక్టులో ముంపుకు గురయ్యాయని, ఈ క్రమంలో తమ గ్రామానికి కేటాయించిన ప్రయోజనాల వివరాలు అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం 11వ వార్డుకు చెందిన కల్వల ప్రేమలత ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేర్లు వచ్చినప్పటికీ, కొందరు కక్షపూరితంగా ఇండ్ల పట్టా రాకుండా అడ్డుకుంటున్నారని, తనకు ఇందిరమ్మ ఇండ్ల పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన మంద అనిత మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలోని వెంకటేశ్వర, తిరుమల టౌన్ షిప్ కాలనీవాసులు తమ కాలనీలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన సోదర అంకమ్మ తనకు తనకు అంగన్వాడి కేంద్రంలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం రాజారాం గ్రామానికి చెందిన సూదు బాపు తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేస్తారు. ప్రజావాణి కార్యక్రమంలో 43 దరఖాస్తులు అందాయని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సి.పి.ఆర్. అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్యాధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నీట్ పరీక్షలో 432 మార్కులు సాధించి నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం. బి. బి. ఎస్. సీటు సాధించిన మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని సఫురా ఫాతిమాను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మీ రెడ్డి రాజేశ్వరి, ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త డా. రాజేందర్ లతో కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రానికి చెందిన సఫురా ఫాతిమా మంచిర్యాల పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్య అభ్యసించి అత్యున్నత ప్రతిభ కనబరిచి వైద్య కళాశాలలో సీటు పొందడం అభినందనీయమని తెలిపారు. నాణ్యమైన విద్య అందించి మైనారిటీ విద్యార్థులను శక్తివంతం చేయడంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీలత, ప్రత్యూష, కోటేశ్వరరావు, సుధాకర్ నాయక్, ప్రసాద్, ప్రోగ్రాం అధికారి శివ ప్రతాప్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, విజిలెన్స్ అధికారులు తాహెరుద్దీన్, అబ్దుల్ నజీర్, విద్యా సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.... అపార నష్టం..

- చేతికి వచ్చిన పంట నేల పాలు..
- కూలీల కొరతతో వర్షాలకు చేనుమీదనే తడిసి ముద్దయిన తెల్ల బంగారం

కనగల్, అక్టోబర్ 13 (జనం సాక్షి) : గిట్టుబాటు ధరలు లేక దిగాలు చెందుతున్న అన్నదాతకు అకాల వర్షాలతో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగి నీట మునిగాయి, కూలీల కొరతతో పగిలిన పత్తి పంటను సమయానికి ఏరుకోలేకుండా అనుకోకుండా వస్తున్న వర్షాలతో ఎర్రబారి, తడిసి ముద్దైన పత్తిని మధ్య దళారులకు అరకొర ధరలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతన్నకు తప్పడం లేదు. వ్యవసాయం కోసం తెచ్చిన పెట్టుబడిని సావుకారికి ఇవ్వలేక అప్పులు అధికమై సన్నా, చిన్న కారు రైతులు తనకున్న కొద్దిపాటి సాగు భూమిని అమ్మిఅప్పులు తీర్చే స్థితిలో అన్నదాతలు ఉన్నారు. వ్యవసాయానికి అనుకూలంగా వచ్చే కార్తులలో పత్తి విత్తనాలు నాటితే ఆ కార్తులలో చాలీసాలని వర్షాలు కురవడం దీనితో నాటిన పత్తి విత్తనాలు సరిగా మొలకెత్తకపోవడంతో తిరిగి రెండవసారి విత్తనాలను నాటడం వాటిని మొలిపించడానికి రైతులు విశ్వ ప్రయత్నాలు మొదలుపెట్టిన వారి కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదు. భూమిలో తేమ శాతం తగ్గిపోవడం, భూసారం లోపించి, భూమిలో ఫర్టిలైజర్ విపరీతంగా వేయడంతో క్రిమి కీటకాలు నశించి మొక్క వేరు భాగానికి సరైన బలం చేకూర్చకపోవడంతో వేడి సంభవించి పంట ఆకులు ఎర్రబారడం, రకరకాల తెగులు సోకి పంటలు ఎండిపోవడం జరిగింది. దీంతో చెట్టుకు ఉన్న కొద్దిపాటి పత్తి కాయలు పగిలి వాటిని ఏరుకోవడానికి కూలీల కొరత తీవ్రం కావడంతో అకాలంగా కురుస్తున్న వర్షాలకు తెల్ల బంగారం నల్లబారింది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకుంటున్న కూలీలు ఒక్కసారిగా కూలి రేట్లు పెంచడం, దీనికి ప్రతాన్మయంగా కిలో14 రూ"చొప్పున ఇస్తే పత్తిని ఏరుతామని తేల్చి చెప్పడంతో చేసేది లేక ఎలాగో అలాగా పత్తిని ఏర్పించి తిరిగి అమ్ముకుందామంటే సరైన సమయానికి ప్రభుత్వం సి.సి.ఐ కేంద్రాలు తెరవకపోవడంతో, ఒకవేళ తెచ్చినా 8 శాతము నుంచి 12

శాతం లోపు ఉంటేనే మద్దతు ధర ఇస్తామని కొరివిలు పెట్టడంతో చివరికి అన్నదాత దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడి. పత్తి రైతుల కష్టాలు ఒక భాగమైతే, వరి పంట పండిస్తున్న రైతుల కష్టాలు వర్ణాతీతం, మొన్నటిదాకా యూరియా కొరత బాధలు ఓ పక్క బాధిస్తే, చివరి దశకు వచ్చిన వరి పంటలు ను కోత కోయించుకుందామనే సరికి అనుకోకుండా వస్తున్న వర్షాలకు నేలకొరిగి నీట మునిగాయి. దీనితో మిగిలిన కొద్దిపాటి పంటను దక్కించుకోవడానికిచైన్ మిషన్ల వద్దకు రైతులు పరుగులు తీస్తున్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఇలా చేసినప్పుడే కూలీల కొరత తీరుతుందని వ్యవసాయ కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాయి.

వైద్య వృత్తి మానవాళికి గొప్ప వరం

- ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున్

వనపర్తి బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి) : వైద్య వృత్తి మానవాళికి గొప్ప వరంగా భావించి నిబద్ధతతో సేవ చేయాలనీ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున్ పిలుపునిచ్చారు.సోమవారం వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో 2025-26(4వ) విద్యా సంవత్సరం నూతనవిద్యార్థులు,తల్లిదండ్రులకు నిర్వహించిన ధోరణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్ హాజరయ్యారు.నూతన విద్యార్థులచే ప్రొఫెసర్లు మహర్షి చరక్ శపత్,తెల్ల గౌనుదారణ (ప్రతిజ్ఞ) చేయించారు. కళాశాల నియమ నిబంధనలను విద్యార్థులు నడుచుకోవలసిన నడవడికను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిజ్ఞ సమాజానికి వైద్య వృత్తి పట్ల సమాజానికున్న ప్రగాఢ విశ్వాసానికి ప్రతీకగా విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. కఠోర శ్రమ, పట్టుదలతో పాఠ్యాంశాలను అభ్యసించడం ద్వారా వైద్య వృత్తిలో ఎదురైయ్యే సవాళ్ల ఎదుర్కొగలుగుతారని సూచించారు. వైద్య విద్యలో రాణించేందుకు వైద్య కళాశాల ప్రొఫెసర్లు అన్నివిధాల సహకరించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. ఆదర్శ ప్రాయంగా ఉంటారని తెలిపారు.విద్యార్థులను నిజాయితీ,నిబద్ధత,మానవతా విలువలతో కూడిన డాక్టర్లుగా మలిచే బాధ్యత తమ పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఈ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సునీత,ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఇంచార్జీ సూపరిండెంట్ డాక్టర్ రంగారావు,ప్రొఫెసర్లు హరికృష్ణ, సునీల్ కుమార్, డేవిడ్ ఆనంద్, రాజేశ్వరి, జ్యోతి, రమా క్రాంతి, అనిల్, రవికుమార్,డాక్టర్ కిరణ్ మై,ఏ.ఓ రఘుకుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్

- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు

కొండమల్లేపల్లి, అక్టోబర్ 13 (జనంసాక్షి) : కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో రక్షణ కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్‌తో పెను ప్రమాదం పొంచి ఉంది. ఒకపక్క భారీ వర్షంతో ప్రవహిస్తున్న నీరు, అంబేద్కర్ కాలనీకి వెళ్లే రహదారి, హైదరాబాద్‌కి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కి ఆనుకొని ఉండడమే భయాందోళనకు గురిచేస్తుంది. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి వెళ్లే రోడ్డు, హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కంచె ఏర్పాటు చేయాల్సి ఉన్నా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ కు పక్కనే నడిచి వెళ్ళే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంతో ప్రజలకు, వాహనదారులకు, మూగజీవాలకు పెను ప్రమాదం పొంచి ఉందని అంబేద్కర్ కాలనీ వాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్ల క్రితం అధికారులు రోడ్డు పక్కన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారని అప్పుడు రోడ్డు

ఎత్తు తక్కువగా ఉండడంతో ట్రాన్స్ ఫార్మర్ ఎత్తులో ఉండేదని ప్రస్తుతం రోడ్డు ఎత్తు పెరగడంతో దాని పక్క నుంచి వెళ్లే ప్రజలకు, వాహనదారులకు, మూగజీవాలకు తాకే విధంగా మారింది. అంబేద్కర్ కాలనీవాసులు, వాహనదారులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు తగిలితే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇదే రహదారిలో నిత్యం వేలాదిగా వాహనదారులు ప్రయాణిస్తుంటారు. ఆకస్మికంగా వాహనాలు అదుపుతప్పితే ట్రాన్స్ ఫార్మరు ఢీకొనే అవకాశం ఉంది. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఎలాంటి ప్రాణనష్టం జరగకముందే ట్రాన్సఫార్మర్ కు బలమైన కంచె ఏర్పాటు చేయాలని అంబేద్కర్ కాలనీవాసులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

దేవరకొండ దర్గా భూమి ఆక్రమణలో మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం..?

దేవరకొండ, అక్టోబర్ 13 (జనం సాక్షి) : దేవరకొండ పట్టణంలోని సయ్యద్ హాజ్రత్ సులేమాన్ షావాలి ఖద్రి దర్గాకు చెందిన ఇనాం భూమి (సర్వే నెం. 405) ఆక్రమణకు గురవుతున్నా మున్సిపల్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నారని దర్గా ముతవలీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని అక్రమ ప్రహరీ గోడ కట్టడాలు తొలగించాలని నిర్లక్ష్యం వహించిన కమిషనర్‌పై విచారణ జరిపించాలని కోరుతూ దర్గా ముతవలీలు సోమవారం నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

అక్రమ గోడ తొలగింపులో జాప్యం

దర్గా ముతవలీలు తమ వినతిలో తెలిపిన వివరాల ప్రకారం దర్గాకు చెందిన సర్వే నెం. 405లోని ఇనాం భూమిలో (ఎస్‌బీఐ ఏటీఎం వెనుకల) కొంతమంది వ్యక్తులు అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించారు. దీనిపై తాము తేది: 15-09-2025 నాడు లిఖితపూర్వకంగా మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు.

వక్ఫ్ భూమి, మాకు సంబంధం లేదు

ఈ విషయంపై కమిషనర్‌ను సంప్రదించగా ఆయన "ఈ భూమి వక్ఫ్ బోర్డుకు సంబంధించినది మాకు ఎలాంటి సంబంధం ఉండదు" అని "ఈ విషయం ఎంఆర్ఓ చూసుకుంటారని సమాధానం చెప్పినట్లు ముతవలీలు అదనపు కలెక్టర్‌కు వివరించారు.

నిబంధనల ఉల్లంఘన

ప్రభుత్వ స్థలాలలో ముఖ్యంగా వక్ఫ్ బోర్డు వంటి ధార్మిక సంస్థల స్థలాలలో అక్రమ కట్టడాలను నిరోధించి వాటిని తొలగించాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్‌కు ఉంటుందని కానీ ఆయన తన బాధ్యతను విస్మరించారని ముతవలీలు పేర్కొన్నారు.

ముతవలీల డిమాండ్లు

కమిషనర్ నిర్లక్ష్యం కారణంగా కోట్ల విలువైన దర్గా భూమి ఆక్రమణదారుల పరమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని సర్వే నెం. 405లోని అక్రమ ప్రహరీ గోడను వెంటనే తొలగించాలని నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ కమిషనర్‌పై శాఖాపరమైన విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని దర్గా ముతవలీలు కోరారు.

భూ భారతి దరఖాస్తులను క్లియర్ చేయాలి

నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 13 (జనం సాక్షి) : భూభారతి దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తులు, నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ, సాదా బైనామా, భారత్ మాల ఆక్విటెన్స్, నిషేధిత భూముల జాబితా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది

వివరాలను ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్ నాయక్, ఆర్డీఓ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలను ప్రతి నెలా రెగ్యులర్‌గా తనిఖీలు నిర్వహించాలి

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 13 (జనం సాక్షి) : మండల ప్రత్యేక అధికారులు,జిల్లా అధికారులు సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలను ప్రతి నెల రెగ్యులర్ గా తనిఖీ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు వారికి కేటాయించిన సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, కె. జి.బి.వి లను ప్రతి నెల మొదటి వారం తనిఖీ లు నిర్వహించాలని,తనిఖీ రిపోర్ట్ ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను మెరుగుపరచాలని, ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయం లో ప్రోటోకాల్ ఏర్పాట్లు ఆర్ డి. ఓ,తహశీల్దార్,బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ అదనపు ఎస్.పి., స్టార్ లు ఏర్పాట్లు డి.ఆర్.డి ఓ.,మెప్మా పి.డి,డయాస్ మున్సిపల్ కమిషనర్ లు పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు.సమావేశం లో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి ఆర్టీసీ బస్టాండ్ అధ్వానం

- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు
- కంపచెట్లతో నిండి శిథిలావస్థకు చేరిన వైనం
- నిరుపయోగంగా మరుగుదొడ్లు

తుంగతుర్తి, అక్టోబర్ 13 (జనం సాక్షి) : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మెయిన్ రోడ్ పై ఉన్న ఆర్టీసీ బస్టాండ్ పరిస్థితి అధ్వానంగా మారింది. బస్టాండ్ కనపడకుండా ఒకవైపు కంపచెట్లతో నిండిపోయి ఉంది. మరోవైపు బస్టాండ్ పరిసరాలుచెత్త చెదారంతో

నిండి అధ్వానంగా దుర్గంధం వెలువడుతుంది. బస్టాండ్‌లోకి వెళ్లాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. ప్రస్తుతం బస్టాండ్ బిక్షగాళ్లకు అడ్డా గా మారింది. బస్టాండులో రెండు షెటర్లు కిరాయిల కోసం నిర్మించిన బస్టాండులో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణంతో కూడి ఉండడంతో అవి కూడా నిరుపయోగంగా మారాయి. ఎప్పుడో నిర్మించిన మరుగుదొడ్లు నీటి సౌకర్యం తలుపులు లేక శిథిలావస్థకు చేరుకుంది. బస్టాండు శిథిలావస్థకుచేరుకొని ఉండడంతో ఇటీవల పడిన వర్షాలకు కురుస్తుంది. ప్రస్తుతం బస్టాండ్ లోకి ప్రయాణికులు వెళ్లాలంటేనే అపరిశుభ్రమైన వాతావరణం దుర్గంతో కూడిన వాసన తో లోపటికి వెళ్లలేక మెయిన్ రోడ్డుపైనే బస్సు ఎక్కుతున్నారు. ఈ బస్టాండ్లో బస్సు వేళలు తెలిపేందుకు గతంలో ఇక్కడ కంట్రోలర్ ను ఏర్పాటు చేశారు ఏమైంది ఏమోగానీ గత కొన్ని సంవత్సరాలుగా కంట్రోల్ సైతం ఏర్పాటు చేయలేదు. ఇటీవల పడిన వర్షాలకు బస్టాండు వెనుక నీరు నిలిచిపోయి దుర్గంధం వేద జల్లుతుంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి కంపచెట్లను తొలగించి బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు మరుగుదొడ్లకు వరమ్మతులు చేసి వినియోగం లోకి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయం డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ ను వివరణ కోరగా తుంగతుర్తి బస్టాండ్ లో నెలకొన్న పరిస్థితి తన దృష్టికి వచ్చిందని వారం రోజుల్లో కంపచెట్లు తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయనున్నట్లు తెలిపారు.

డైలీవేజ్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

అచ్చంపేట, అక్టోబర్ 13 (జనం సాక్షి) : నియోజకవర్గ పరిధిలోని మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 32 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం సమస్య పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు ఐటీడీఏ కార్యాలయంలో 72 గంటల నిరసన కార్యక్రమం చేపడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం దిగి రాకపోతే హైదరాబాదును ముట్టడిస్తామని ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. అమ్రాబాద్ మండలం మన్నూరు ఐటిడిఏ కార్యాలయం ముందు డైలీ వేజ్ వర్కర్స్ 72 గంటల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ హాజరై ప్రారంభం చేస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు బాలయ్య లక్ష్మీనారాయణ వెంకటేష్ కేఎన్పీఎస్సీ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మద్దతుగా మాట్లాడారు డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు సురేందర్ భరతు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వతాలు హెూమ్ ప్రకాష్ ఎల్లమ్మ పద్మ నీల మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు సురేష్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శివ ప్రచండ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- శాసనసభ్యులు మందుల సామేలు

తుంగతుర్తి, అక్టోబర్ 13 (జనం సాక్షి) : రైతులు పండించిన ప్రతి దాడినపు గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేసిందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు సోమవారం మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతలకు అన్యాయం చేసిందే గత బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.రైతులను ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడమే బిఆర్ఎస్ నాయకుల పని అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులను మోసం చేసి ఇప్పుడు సానుభూతి నటిస్తున్నారని మండిపడ్డారు. కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి రైతులను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్‌కు రూ. 2389, కామన్ రకానికి రూ.2369 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణా, హమాలీలు, గోనె సంచుల కొరత లేకుండా చూడాలని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యమును తాలు గింజలు, కల్తీ గింజలు,



పొల్లు లేకుండా ఆరబెట్టుకొని తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు తమ ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తేవడానికి ముందుగానే పేరును కొనుగోలు కేంద్రం వద్ద నమోదు చేసుకొని ఆధార్ కార్డు, పట్టా దార్ పాస్ పుస్తకం తో పాటు బ్యాంకు ఖాతా నెంబర్ ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సొసైటీ వైస్ చైర్మన్ మోడం శ్రీలత,సొసైటీ సీఈవో యాదగిరి, ఏఈఓ జోష్న, ఏపీఎం అశోక్,డైరెక్టర్లు, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, యాదగిరి, ఈదప్ప, మజీద్, కాకులారపు బిక్షం రెడ్డి, రేగటి పూలమ్మ, పులుగుజ్జ యాకయ్య, యనగందుల రామచంద్రు, పెండెం యాదగిరి, రామ నర్సమ్మ,సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద బోయిన అజయ్, గంగరాజు, కుంచాల శ్రీనివాస్ రెడ్డి, సంజీవ, హేమ్లా నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణుల అభిప్రాయంతోనే నూతన డీసీసీ అధ్యక్షుని ఎంపిక

- సంఘటన్ సృజన్ అభియాన్‌కు విస్తృత ప్రచారం కల్పించాలి
- ఏఐసీసీ పరిశీలకులు సారత్ రౌత్

సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 13 (జనంసాక్షి) : ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుని ఎంపిక చేయడం కోసం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏఐసిసి పరిశీలకులు సారత్ రౌత్ అన్నారు.సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొదట గుజరాత్‌లో విజయవంతంగా నిర్వహించిన తరువాత మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్,పంజాబ్, జార?ండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పార్టీ శ్రేణుల నుండి అభిప్రాయం సేకరించి డీసీసీ అధ్యక్షులు ఎంపిక చేసినట్టు చెప్పారు.ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడం కోసం, దేశవ్యాప్తంగా యువతను కలవడం కోసం భారతదేశ సమైక్యత, సమగ్రత కోసం భారత్ జోడో యాత్రని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు, మణిపూర్ నుంచి ముంబై వరకు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలిశారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ప్రభుత్వం,పార్టీ పటిష్టమయ్యే విధంగా డీసీసీ అధ్యక్షుని ఎంపిక జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు చెవిటి

వెంకన్న యాదవ్, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పీసీసీ జనరల్ సెక్రటరీ చకిలం రాజేశ్వరరావు, ఓబీసీ నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ చైర్మన్లు అరుణ్ కుమార్, నరేష్, సుమతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, మండల పార్టీ అధ్యక్షులు వీరన్న నాయక్, తూముల సురేష్ రావు, కోతి గోపాల్ రెడ్డి, కందాల వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవరావు, దండి రమేష్, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు కక్కిరెని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్, మండల,బ్లాక్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మొదటిసారి బెంగళూరులో..

• ట్రాఫిక్ సిగ్నల్స్ ముందే చూపించే ఫీచర్

బెంగళూరు:బెంగళూరు వంటి నగరాల్లో ట్రాఫిక్ అనేది చాలా పెద్ద సమస్య. ఈ సమస్యకు పూర్తిగా నివారించడం కష్టం, కానీ కొంత వరకు పరిష్కరించవచ్చు. దీనిని దృష్టిలో ఉంచుకునే లైవ్ ట్రాఫిక్ సిగ్నల్ కౌంట్‌డౌన్‌ను ట్రాక్ చేయడంలో సహాయపడే కొత్త ఫీచర్‌ను ప్రవేశపెట్టారు. ఈ ఫీచర్ ప్రస్తుతం బెంగళూరుకు మాత్రమే పరిమితమైంది. రాబోయే రోజుల్లో ఇది ఇతర నగరాలకు కూడా విస్తరించనున్నట్లు సమాచారం. నావిగేషన్ సంస్థ మ్యాప్‌మైఇండియా సహకారమతో.. ఈ కొత్త ఫీచర్స్ రూపొందించారు. మ్యాప్స్ యాప్‌లో లైవ్ ట్రాఫిక్ సిగ్నల్ టైమ్ చూడవచ్చు. మ్యాప్‌మైఇండియా డైరెక్టర్ రోహన్ వర్మ పేర్కొన్నారు. భారతదేశంలో మొదటిసారి ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఇది మ్యాజికల్, హెల్ప్‌ఫుల్ అని తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు.రైల్వేలు, సమాచార ప్రసారాలు, ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి 'అశ్విని వైష్ణవ్' కూడా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో తాను ఈ ఫీచర్‌ను ఉపయోగిస్తున్న వీడియోను పోస్ట్ చేసి, "స్వదేశీ 'మాప్స్' బై మ్యాప్‌మైఇండియా. మంచి ఫీచర్లు...తప్పక ప్రయత్నించాలి!" అని పేర్కొన్నారు.

కొత్త ఫీచర్ ఉపయోగాలు

మ్యాప్స్ యాప్ ఇప్పుడు బెంగళూరులోని ట్రాఫిక్ సిగ్నెల్ టైమింగ్ తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. కొత్త ఫీచర్ ప్రస్తుతం వెహికల్ యాక్చుయేటెడ్ కంట్రోల్ సిగ్నల్‌లను ఉపయోగించే 169 జంక్షన్‌లలో అందుబాటులో ఉంది. ఇంటిగ్రేషన్‌తో, సిగ్నల్ స్తంభాలపై కనిపించే అదే కౌంట్‌డౌన్ ఇప్పుడు మొబైల్ స్క్రీన్‌లలో చూడవచ్చు. సిగ్నల్స్ గురించి ప్రధాన ఫిర్యాదులలో ఒకటైన ఊహించలేని వెయిటింగ్ పీరియడ్‌లను పరిష్కరించడమే ఈ కొత్త ఫీచర్ ప్రవేశపెట్టడం వెనుక ముఖ్య ఉద్దేశ్యం అని అధికారులు తెలిపారు. జంక్షన్లకు ముందుగా టైమర్‌లను చూపించడం ద్వారా, ప్రయాణికులు ఆలస్యాన్ని ఊహించవచ్చు, అనవసరమైన హారన్ మోగించడం లేదా లేన్ మార్పులను నివారించవచ్చు.

బంగారం భగ..భగలు ఎందుకంటే..

వెండికూడా అదే స్థాయిలో..

బంగారం, వెండి ధరలు ఇటీవలి కాలంలో అసాధారణ రీతిలో పెరుగుతున్నాయి. ఇటీవల కేజీ వెండి ధర ఏకంగా రూ.1.95 లక్షలకు చేరింది. తులంగా బంగారం రూ.1.20 పైమాటే. ఈ పెరుగుదలకు ప్రధానంగా ఆర్థిక అంశాలు దోహదపడుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల, దీనికి విరుగుడుగా సురక్షిత పెట్టుబడి సాధనాలుగా బంగారం, వెండిపై మదుపరుల దృష్టి మళ్లడం ఒక ముఖ్య కారణం. అంతర్జాతీయంగా డాలర్ విలువ బలహీనపడటం, ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు భారీగా బంగారం నిల్వలను కొనుగోలు చేస్తుండడం వంటివి కూడా ఈ ధరల పెరుగుదలకు ఇంధనంగా పనిచేస్తున్నాయి.

జనంసాక్షి:అయితే కేవలం ఆర్థిక కారకాలు, ఆభరణాల తయారీ మాత్రమే కాకుండా ఈ లోహాలకు అనేక పారిశ్రామిక, అత్యాధునిక రంగాల్లో పెరుగుతున్న డిమాండ్ కూడా ధరల పెరుగుదలలో కీలక పాత్ర పోషిస్తోంది. బంగారం, వెండి రెండూ విద్యుత్ వాహకత, తుప్పు నిరోధకత, సులభంగా సాగే రేకులుగా మలిచే గుణం వంటి ప్రత్యేక లక్షణాలను కలిగి ఉన్నాయి. ఈ లక్షణాల కారణంగా వీటి వినియోగం కేవలం పెట్టుబడులు లేదా ఆభరణాల తయారీకే పరిమితం కాకుండా అత్యంత ముఖ్యమైన పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో విస్తరిస్తోంది.

బంగారం వినియోగం

బంగారాన్ని అత్యధికంగా ఆభరణాల తయారీలో వినియోగించినప్పటికీ దాని ప్రత్యేక లక్షణాల కారణంగా అనేక అత్యాధునిక రంగాల్లో దీనికి ప్రాధాన్యత ఉంది.

ఎలక్ట్రానిక్స్, ఉపకరణాల తయారీ:బంగారం అత్యుత్తమ విద్యుత్ వాహకాల్లో ఒకటి. తుప్పు పట్టదు కాబట్టి దీన్ని మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, జీపీఎస్ యూనిట్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల తయారీలో వాడుతున్నారు. ముఖ్యంగా కనెక్టర్లు, స్విచ్‌లు, రిలేలు, సర్క్యూట్ బోర్డులలోని కీలకమైన భాగాలలో దీర్ఘకాలిక విద్యుత్ కనెక్షన్ల కోసం బంగారాన్ని ఉపయోగిస్తున్నారు.

బంగారం, వెండి వాటి ప్రత్యేక భౌతిక, రసాయన లక్షణాలు ఆధునిక సాంకేతిక ప్రపంచంలో వాటి వినియోగాన్ని అనివార్యంగా మార్చాయి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ఎనర్జీ, ఏరోస్పేస్, వైద్య పరికరాలు వంటి కీలక రంగాలలో పెరుగుతున్న డిమాండ్ ఈ లోహాల ధరల పెరుగుదలకు ఒక బలమైన పారిశ్రామిక కోణాన్ని జోడిస్తోంది. భవిష్యత్తులో సాంకేతిక ఆవిష్కరణలు పెరిగే కొద్దీ ఈ అమూల్యమైన లోహాల వినియోగం, వాటి విలువ మరింత పెరిగే అవకాశం ఉంది.

ఏరోస్పేస్, అంతరిక్ష పరిశోధన: ఉపగ్రహాలు, అంతరిక్ష నౌకలు, రాకెట్‌ల్లోని కీలకమైన ఎలక్ట్రానిక్ విడిభాగాలను రక్షించడానికి, విద్యుత్ ప్రసారం కోసం బంగారాన్ని వాడుతున్నారు. అంతరిక్షంలోని అత్యంత కఠినమైన వాతావరణంలో కూడా ఇది అద్భుతమైన పనితీరును కనబరుస్తుంది. అధిక ఉష్ణోగ్రతలను నియంత్రించడానికి బంగారాన్ని పూతగా కూడా ఉపయోగిస్తారు.

వైద్య పరికరాలు:బంగారం జీవసంబంధితంగా స్థిరంగా ఉంటుంది (శరీరంలో సులభంగా చర్యలకు గురికాదు). తుప్పు పట్టదు. నాన్-అలెర్జిక్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ కారణంగా దంతవైద్యంలో క్రౌన్స్, బ్రిడ్జెస్ వంటి వాటికి ఉపయోగిస్తారు. గుండెకు సంబంధించిన కొన్ని శస్త్రచికిత్సా పరికరాలు, అతిపెద్ద వైద్య ఇమేజింగ్ పరికరాల్లో బంగారాన్ని వాడుతున్నారు.

నానోటెక్నాలజీ: బంగారు నానోపార్టికల్స్‌కు వైద్య రంగంలో మెరుగైన సామర్థ్యం ఉంది. వీటిని క్యాన్సర్ చికిత్స, డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ (మందులను లక్షిత ప్రాంతానికి చేర్చడం), జీవసంబంధిత సెన్సార్ల తయారీలో పరిశోధన కోసం ఉపయోగిస్తున్నారు.

గ్లాస్, కిటికీలు:కొన్ని భవనాల అద్దాలు, కిటికీలపై సన్నని బంగారు పూతను ఉపయోగిస్తున్నారు. ఈ పూత వేడిని నిరోధించి, లోపల ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడానికి సహాయపడుతుంది. తద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గిస్తుంది.

వెండి వినియోగం:వెండి కూడా బంగారంతో సమానంగా విస్తృత పారిశ్రామిక అనువర్తనాలను కలిగి ఉంది. ఇది అన్ని లోహాల్లో అత్యుత్తమ విద్యుత్, ఉష్ణ వాహకతను కలిగి ఉంది.

సోలార్ ప్యానెల్స్, విద్యుత్ బ్యాటరీలు:ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన వనరుల వాడకం పెరుగుతున్న నేపథ్యంలో సౌరశక్తి రంగంలో వెండి వినియోగం కీలక పాత్ర పోషిస్తోంది. ఫోటోవోల్టాయిక్ సెల్స్‌లో విద్యుత్తును సేకరించి సరఫరా చేయడానికి వెండి పేస్ట్‌లను వాడుతున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల్లో ఉపయోగించే కొన్ని రకాల బ్యాటరీల్లో కూడా వెండిని వాడుతున్నారు.

ఎలక్ట్రానిక్స్, కండక్టర్లు:వెండి అత్యుత్తమ విద్యుత్ వాహకతను కలిగి ఉండటం వల్ల అధిక పనితీరు గల ఎలక్ట్రానిక్ ఉపకరణాలలో సర్క్యూట్ బోర్డులు, స్విచ్‌లు, ఫ్యూజులు, కనెక్టర్‌లలో దీన్ని ఉపయోగిస్తారు. ముఖ్యంగా అధిక విశ్వసనీయత అవసరమయ్యే పరికరాలలో దీని వినియోగం తప్పనిసరి అవుతోంది.

పారిశ్రామిక రసాయనాలు, ఉత్ప్రేరకాలు: వెండిని రసాయన పరిశ్రమల్లో ఉత్ప్రేరకాలుగా వాడుతున్నారు. ఉదాహరణకు, ఫార్మాల్డిహైడ్ ఉత్పత్తిలో ఇది ప్రముఖంగా ఉపయోగపడుతుంది.

నీటి శుద్ధి, వైద్య రంగం: వెండికి బలమైన యాంటీమైక్రోబియల్ (సూక్ష్మజీవులను నాశనం చేసే) లక్షణాలు ఉన్నాయి. ఈ కారణంగా దీన్ని నీటి శుద్ధి పద్ధతుల్లో, కొన్ని వైద్య ఉపకరణాలు, కట్టులు తయారీలో వాడుతున్నారు. ఆసుపత్రి పరికరాలపై క్రిమిసంహారక పూతగా కూడా వెండిని ఉపయోగిస్తున్నారు.

ఫొటోగ్రఫీ: సాంప్రదాయ ఫిల్మ్ ఫొటోగ్రఫీలో ఫిల్మ్, పేపర్‌పై కాంతిని గుర్తించడానికి వెండి హాలైడ్లను విస్తృతంగా వాడుతున్నారు. డిజిటల్ ఫొటోగ్రఫీ రాకతో ఈ వినియోగం తగ్గినప్పటికీ ప్రత్యేక ఫొటోగ్రఫీ రంగాలలో ఇంకా ఉపయోగిస్తున్నారు.



బంగారం, వెండి కొనాల్సింది అప్పుడే..

• కమొడిటీ గురు జిమ్ రోజర్స్

బంగారం, వెండి కొనే విషయంలో భారతీయ మహిళలను చూసి నేర్చుకోవా లంటున్నారు ప్రముఖ కమొడిటీ ఇన్వెస్టర్ జిమ్ రోజర్స్. పెట్టుబడి పాఠాలకు సంబంధించి ఆయన రాసిన పుస్తకం 'స్ట్రీట్ స్మార్ట్స్: అడ్వెంచర్స్ ఆన్ ది రోడ్ అండ్ ఇన్ ది మార్కెట్స్' చాలా ప్రసిద్ధి చెందింది. ఇటీవల జిమ్ రోజర్స్ బిజినెస్ టుడేకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను బంగారం, వెండిని కలిగి ఉన్నానని, కానీ వాటిని అమ్మే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత ధరల వద్ద కొత్తగా కొనుగోలు చేసే ఆలోచన తనకు లేకపోయినా, ధరలు తగ్గితే మరింత కొనడానికి ఆసక్తిగా ఉన్నానని తెలిపారు.తాను మార్కెట్ భవిష్యత్తు గురించి లెక్కలు వేస్తూ కూర్చోనని, ఎప్పుడైతే వస్తువుల ధరలు పడిపోతాయో అప్పుడే ఎక్కువగా కొనుగోలు చేస్తానని జిమ్ రోజర్స్ చెప్పుకొచ్చారు. బంగారం వెండి వంటి విలువైన లోహాలు తన వద్ద ఉన్నాయని, అవి తన పిల్లలకు మిగలాలని ఆశిస్తున్నానని చెప్పారు. ఇటీవల వెండి ధరలు దూసుకుపోతున్న తరుణంలో తానూ కొంత వెండి కొనుగోలు చేసినట్టు పేర్కొన్నారు.ప్రపంచంలోని చాలా దేశాలు భారీగా డబ్బును ముద్రిస్తున్నాయి. అప్పుల్లో కూరుకుపోయాయి. ఈ నేపథ్యంలో బంగారం వంటి లోహాలు కరెన్సీ డీ-వాల్యుయేషన్ నుండి తమను తాము రక్షించుకునేందుకు మంచి మార్గమని రోజర్స్ చెప్పారు. 'భారతీయ మహిళలు శతాబ్దాలుగా బంగారం, వెండి కొనుగోలు చేస్తున్నారు. వారికి ఉన్న తెలివితేటలు నేనూ నేర్చుకుంటున్నాను' అని ఉదహరించారు.చైనా మార్కెట్లో కొంత ఈక్విటీ ఎక్స్‌పోజర్ ఉన్నప్పటికీ, తన ఇతర పోర్ట్‌ఫోలియోలో చాలా భాగం విక్రయించానన్నారు. ఇటీవల స్టాక్ మార్కెట్లు బలంగా ఉండటాన్ని చూస్తే, తన అభిప్రాయం ప్రకారం ఇది అమ్మే సమయం అని చెప్పారు.

ప్రముఖ ఐఏఎస్‌పై అవినీతి దుమారం

• రూ.51 కోట్ల ఫైన్ 4వేలకు తగ్గించారా?

భోపాల్: ప్రముఖ ఐఏఎస్ అధికారిణి సృష్టి దేశ్‌ముఖ్ గౌడ భర్త ఐఏఎస్ నాగార్జున బి.గౌడ చుట్టూ అవినీతి అరోపణల ఉచ్చు బిగుస్తోంది. మైనింగ్ శాఖలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఓ కంపెనీకి భారీ మొత్తంలో ప్రభుత్వం జరిమానా విధించింది.ఆ మొత్తాన్ని కోట్ల నుంచి రూ.10వేల లోపుకు తగ్గించేలా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చింది. ఆ అవినీతి ఆరోపణల్ని జిల్లా మేజిస్ట్రేట్ మేజ సిద్ధార్థ్ జైన్ ఖండించారు.2019 బ్యాచ్ మధ్యప్రదేశ్ కేడర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ నాగార్జున బి. గౌడ, ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్రం ఖాండ్వా జిల్లా పంచాయతీ సీఈవోగా పనిచేస్తున్నారు. గతంలో హర్దా అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గా పనిచేసే సమయంలో మైనింగ్ శాఖ ఓ సంస్థకు విధించిన కోట్ల రూపాయాల జరిమానాను భారీ మొత్తంలో తగ్గించారనే ఆరోపణలు వివాదానికి దారితీశాయి.ఆర్టీఐ యాక్టివిస్ట్ ఆనంద్ జాట్ ఇదే అంశాన్ని వెలుగులోకి తెచ్చారు. ఐఏఎస్ నాగార్జున గౌడ ఓ ప్రైవేట్ సంస్థపై విధించిన రూ. 51 కోట్ల అక్రమ మైనింగ్ జరిమానాను కేవలం రూ. 4,032 కు తగ్గించారని ఆరోపణలు గుప్పించడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ క్రమంలో హర్దా జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ మేజ సిద్ధార్థ్ జైన్ మాట్లాడుతూ.. మైనింగ్‌లకు సంబంధించిన కేసులలో ప్రాథమిక నోటీసులను వివరణ కోరుతూ ఇచ్చారని గుర్తు చేశారు. అందులో అవినీతికి తావులేదన్నారు. సంబంధిత ప్రిసైడింగ్ అధికారి (ఐఏఎస్ నాగార్జున గౌడ) చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించారు. ఈ ఆర్డర్‌పై ఎవరైనా సంతృప్తి చెందకపోతే, దానిపై కోర్టుకు అప్పీల్ చేసుకునేలా స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చారు. ఇది న్యాయ ప్రక్రియ'అని జైన్ అన్నారు. విచిత్రం ఏంటంటే?.యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, స్టేట్ సర్వీసెస్ పరీక్షల్లో పోటీ పడుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా గతేడాది 'ద మ్యాన్యువల్ ఆన్ ఎథిక్స్, ఇంటిగ్రిటీ అండ్ ఫర్ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, స్టేట్ సర్వీసెస్ ఎగ్జామినేషన్' అనే బుక్ సైతం రాశారు. అలాంటి వ్యక్తి చుట్టూ అవినీతి ఆరోపణలు రావడం సంచలనంగా మారింది.

తొలి ప్రయత్నంలోనే ఐఏఎస్

ఐఏఎస్ సృష్టి జయంత్ దేశ్‌ముఖ్ 2018 యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఆలిండియా ఐదవ ర్యాంక్ సాధించారు. ఆమె 2019 బ్యాచ్‌కు చెందిన ఐఎస్ అధికారిణి. మొదటి ప్రయత్నంలోనే యూపీఎస్సీ పరీక్షల్ని క్లియర్ చేశారు.ఆమె శ్రమ, క్రమశిక్షణ, స్వయంగా చదివే విధానం యూపీఎస్సీ అభ్యర్థులకు ప్రేరణగా నిలుస్తోంది. ఓ వైపు మధ్యప్రదేశ్‌లో ఐఏఎస్ అధికారిణిగా విధులు నిర్వహిస్తూనే యూపీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు మోటివేషనల్ మెసేజ్‌లు,యూపీఎస్సీ టిప్స్, పాజిటివ్ ఆలోచనలు తరచూ షేర్ చేస్తూ ప్రేరణగా నిలుస్తున్నారు.

మెక్సికోలో తుపాను బీభత్సం

• 44 మరణాలు.. మేయర్‌పై దాడికి యత్నం

పొజారికా: మెక్సికోలో మధ్య, ఆగ్నేయ ప్రాంతాల్లో తుపాను బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు, వరదలకు సంబంధించిన ఘటనల్లో కనీసం 44 మంది ప్రాణాలు కోల్పోయారు.పదుల సంఖ్యలో గల్లంతయ్యారు. వెరాక్రుజ్ రాష్ట్రంలో ఈ నెల 6-9 తేదీల మధ్యలో అత్యధికంగా 54 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో, కజొనెస్ నది పొంగి ప్రవహించింది. శుక్రవారం వేకువజామున పొజారికా వీధుల్లో నాలుగు మీటర్ల మేర వరద ప్రవహించింది. వందల సంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి.తుపాను బీభత్సం కారణంగా పొజారికాలో ప్రజలు బురద నీటిలోనే జీవనం కొనసాగిస్తున్నారు. వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో పరిస్థితిని పరిశీలించేందుకు అక్కడికి వచ్చిన మేయర్‌పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ దాడికి ప్రయత్నించారు. ఆయన కారులో ప్రయాణిస్తున్న సమయంలో ఆగ్రహంతో స్థానికులు.. మేయర్ వాహనంపై రాళ్లు రువ్వి, బురద చల్లారు. విపత్తు సమయంలో ముందస్తుగా తమను ఎందుకు హెచ్చరించలేదని ప్రశ్నించారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.మరోవైపు.. వర్షాల కారణంగా దేశవ్యాప్తంగా వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ప్రాణనష్టం పెరిగింది. దీంతో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాల గవర్నర్‌లను సమావేశపరిచి అత్యవసర ప్రతిస్పందన ప్రణాళికను నిర్దేశించారు. కాగా, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.

ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ట్రంప్ ప్రసంగానికి నిరసన సెగ

ఇద్దరు ఎంపీలను బహిష్కరణ

టెల్‌అవీవ్:ఇజ్రాయిల్-హమాస్‌ల మధ్య జరిగిన శాంతి ఒప్పందంలో భాగంగా ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రసంగిస్తుండగా నిరసన సెగ ఎదురైంది.ట్రంప్ ప్రసంగించే సమయంలో ఇద్దరు ఎంపీలు ట్రంప్ ప్రసంగానికి అడ్డుతగిలారు. స్లోగాన్స్‌తో ట్రంప్ ప్రసంగాన్ని పదే పదే అడ్డుకున్నారు. ఇలా ట్రంప్ ప్రసంగానికి అంతరాయం ఏర్పడటంతో ఆ ఇద్దరు ఎంపీలను బహిష్కరించారు. పార్లమెంట్ నుంచి వారిని మార్షల్స్ సాయంతో బయటకు తీసుకెళ్లిపోయారు.2023, అక్టోబర్ 7వ తేదీన హమాస్ కిడ్నాప్ చేయబడినప్పటి నుండి వారు బందీలుగా పట్టుకున్న చివరి సజీవ బందీలను ఇజ్రాయెల్‌కు తిరిగి పంపడాన్ని ట్రంప్ గుర్తు చేస్తున్న సందర్భంగా ఆయన ప్రసంగానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తమైంది. హమాస్‌తో తొలి దశ ఒప్పందంలోని ఇది సువర్ణాధ్యాయంగా మిగిలిపోతుందని ట్రంప్ వ్యాఖ్యలలపై వారు నిరసన వ్యక్తం చేశారు.

శాంతి శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని బదులు మంత్రి కేవీ సింగ్

న్యూఢిల్లీ: ఈజిప్టులోని ఎర్ర సముద్ర తీర నగరం షర్మ్ ఎల్ షేక్‌లో సోమవారం జరిగే శాంతి శిఖరాగ్ర సదస్సు(పీస్ సమిట్)కు మన దేశం తరఫున కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ హాజరవనున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహా 20కి పైగా దేశాల నేతలు పాల్గొనే ఈ సమావేశానికి రావాలంటూ ఈజిప్టు అధ్యక్షుడు ఎల్ సిసి ప్రధాని మోదీకి ఆదివారం ఆహ్వానం పంపించారు. అయితే, ఆయన తన బదులుగా మంత్రి కేవీ సింగ్‌ను పంపిస్తున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గాజాతోపాటు పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పు దమే లక్ష్యంగా జరిగే కార్యక్రమానికి ఈజిప్టు అధ్యక్షు డు ఎల్ సిసి, ట్రంప్ సహాధ్యక్షత వహించనున్నారు. గాజా శాంతి ఒప్పందంపై ఈ సందర్భంగా సంతకాలు జరుగుతాయి. శిఖరాగ్రానికి ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటె రస్, యూకే ప్రధాని స్టార్మర్, ఇటలీ ప్రధాని మెలోనీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ తదితర నేతలు హాజరవ నున్నారు.

బాంబు పేల్చిన హమాస్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ఒప్పందం అమలుపై అప్పుడే అనుమానాలు ముసురుకుంటున్నాయి. ఆదివారం హమాస్ చేసిన ప్రకటనే ఇందుకు తాజా ఉదాహరణ. సోమవారం ఈజిప్టులో జరిగే శాంతి శిఖరాగ్రాన్ని తాము బహిష్కరిస్తున్నామని హమాస్ తెలిపింది. ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ఒప్పందంపై తాము సంతకం చేసేది లేదని స్పష్టం చేసింది.

లాలూ కుటుంబానికి

ఢిల్లీకోర్టు షాక్

దశకు చేరుకుంది. ఈ స్కామ్‌లో లాలూ.. కుట్రకు పాల్పడ్డారని, తన పదవిని దుర్వినియోగం చేశారని కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ కేసులో నిందితులపై అవినీతి, క్రిమినల్ కుట్ర, మోసం వంటి పలు అభియోగాలను ఖరారు చేశారు. కాగా, ఐఆర్‌సీటీసీ కసులో లాలూ కుటుంబంపై సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. పూరి, రాంచీ హోటల్స్ కాంట్రాక్టుల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించింది. ఇదంతా లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో జరిగిందని పేర్కొంది. 2017లో లాలూ కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసిన సీబీఐ, తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. సీబీఐ ఆరోపణలతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఏకీభవించింది. అనంతరం, ఐఆర్‌సీటీసీ కేసులో అభియోగాలు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో లాలూ స్పందిస్తూ.. అభియోగాలు మోపినంత మాత్రాన దోషులం కాదు. విచారణను ఎదుర్కొంటామని వెల్లడించారు.కాగా, ఈ కేసు 2004 నుంచి 2009 వరకు లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్న కాలం నాటిది. రెండు ఐఆర్‌సీటీసీ హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టులను సుజాత హోటల్స్ అనే ప్రైవేట్ కంపెనీకి ఇవ్వడంలో అక్రమాలు జరిగాయని దర్యాప్తు సంస్థ ఆరోపించింది.

150 ఏళ్లు బతకడం సైన్స్ ఫిక్షన్ కాదు

• రష్యా శాస్త్రవేత్త వ్యాఖ్య

మాస్కో: వందేళ్లు హాయిగా జీవించిన వ్యక్తులను పూర్ణాయుష్కులు అంటుంటాం. అయితే అంతకంటే మరో 50 ఏళ్లు ఎక్కువే జీవించగల ఎంతో మంది వ్యక్తులు మన మధ్యే ఉన్నారని రష్యా శాస్త్రవేత్త విటాలీ కోవల్యోవ్ వ్యాఖ్యానించారు. రష్యాలోని వోల్గోగ్రాడ్ ప్రభుత్వ వైద్య విశ్వవిద్యాలయంలో శాస్త్రవేత్తగా సేవలందిస్తున్న ఈయన ఈయన తాజాగా వైద్య, ఆరోగ్య సంబంధ విషయాలను వివరించే బయోపాలిటిక్స్ ఛానల్‌లో వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ పలు అంశాలపై మాట్లాడారు.''వృద్ధాప్య ఛాయల్లోకి పడిపోవడం ఇటీవల తగ్గింది. 150 ఏళ్లు జీవించడం అనేది సైన్స్ ఫిక్షన్ కానేకాదు. 150 ఏళ్లు జీవించగల సత్తా ఉన్న మనుషులెందరో ఇటీవల పుట్టారు. వాళ్లలో కొందరు ఇప్పుడు 20 ఏళ్లు, 30 ఏళ్లు, 40 ఏళ్ల వయసులో ఉన్నారు. వృద్ధాప్యాన్ని నెమ్మదింపజేసే ప్రయోగాలెన్నో జరుగుతున్నాయి. వృద్ధాప్య వేగాన్ని తగ్గించడం అసాధ్యం అనేది తప్పుడు భావన. 150 ఏళ్లు పైబడిన తర్వాత కూడా మనిషి హాయిగా జీవించగలిగే ఔషధాల సృష్టికి ప్రయోగాలు జరుగుతున్నాయి''అని ఆయన అన్నారు.గత నెలలో బీజింగ్‌లోని తియాన్మెన్‌స్క్వేర్‌లో జరిగిన చైనా సైనిక పరేడ్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్యే అచ్చం ఇలాంటి అంశంపైనే మాటామంతీ జరగడం తెల్సిందే. ''జీవసాంకేతిక శాస్త్రం అద్భుతంగా పురోగమిస్తోంది. ముసలివైపోతున్న, పాడవుతున్న అంతర్గత అవయవాలను ఎప్పటిక ప్పుడు మార్పిడి చేసుకుంటూ మనిషి చాన్నాళ్లు జీవించవచ్చు. ఇలా నూతన అవయ వాలతో యవ్వన ఛాయతో మెరుగైన జీవనం సాధ్యమే. బయోటెక్నాలజీతో సాధ్యమైతే చివరకు మృత్యువునూ జయించవచ్చు''అని జిన్‌పింగ్‌తో పుతిన్ వ్యాఖ్యానించడం తెల్సిందే.

కాంగ్రెస్‌లోకి మాజీ ఐఏఎస్ అధికారి

న్యూఢిల్లీ: జమ్మూ కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని తొలగింపును నిరసిస్తూ ఆరేళ్ల క్రితం తన ఐఏఎస్ పదవికి రాజీనామా చేసిన కన్నన్ గోపీనాథన్.. తాజాగా కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యారు.2019లో ఆర్టికల్ 370 రద్దు చేసి జమ్మూ %డ% కాశ్మీర్ స్వయం ప్రతిపత్తిని తొలగించిన కేంద్ర నిర్ణయానికి నిరసనగా, ఆయన తన ఐఏఎస్ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు మాజీ ఐఏఎస్ గోపీనాథన్.ఢిల్లీలో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, పార్టీ సీనియర్ నేత పవన్ ఖేరా సమక్షంలో గోపీనాథన్.. సోమవారం(అక్టోబర్ 13వ తేదీ) కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీనిలో భాగంగా గోపీనాథన్ మాట్లాడుతూ.. దేశం సరైన దిశలో పోవాలంటే కాంగ్రెస్ పార్టీనే సరైన మార్గమని నమ్మే ఇందులో జాయిన్ అయినట్లు పేర్కొన్నారు.'2019లో నేను నా పదవికి రాజీనామా చేశా. ఆ సమయంలో ప్రభుత్వం సరైన మార్గంలో పయనించలేదు,. అదే నాకు అర్థమైంది. వారు చేసిన దానిని నిరసిస్తూ నా పదవికి రాజీనామా చేశా. నేను దేశ వ్యాప్తంగా 80 నుంచి 90 జిల్లాలు తిరిగాను. ప్రజలతో మాట్లాడాను. అదే సమయంలో చాలా మంది పార్టీ నేతల్ని కూడా కలిశాను. న

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

- ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,అక్టోబర్ 13(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనులకు ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించే దిశగా అభివృద్ధి పనులు జరగాలని, అభివృద్ధి పనులు పూర్తి చేసిన తర్వాత వచ్చే మార్పును ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన ఆరు నెలలోగా జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం అవుతున్న జడ్పి కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని, నిర్దేశిత గడువు ఆరు నెలల లోగా నిర్మాణ పనులు పూర్తి కావాలని అన్నారు. జెడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ నరేందర్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, తహసీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి నిలయంగా మంథని అభివృద్ధి

- 45 కోట్లతో మంథనికు నూతన ఏటిసి మంజూరు
- కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి 10 కోట్ల మంజూరు
- ఏటీసీ విద్యార్థులకు ప్రతి నెలా 2,000 రూపాయల స్కాలర్ షిప్
- మంథని క్యాంపు కార్యాలయంలో సీ.ఎం.ఆర్.ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) :
సరస్వతి నిలయంగా మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. సోమవారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని క్యాంపు కార్యాలయంలో రామగిరి కమాన్పూర్ మంథని ముత్తారం మండలాలకు సంబంధించి 87 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి వారంలోనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని అన్నారు. వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వ ఉద్యోగులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సకాలంలో వేతనాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే చెక్కులు, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు అమలు ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని పేద ప్రజలను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి రికార్డు స్థాయిలో నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించే దిశగా ఐటిఐ కేంద్రాలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని అన్నారు. ఏ.టి.సి కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఇటీవలే కాటారం లో 35 కోట్ల రూపాయలతో ఏటిసి ప్రారంభించామని మంత్రి తెలిపారు. 45 కోట్ల రూపాయల ఖర్చు చేసి మంథని పట్టణంలో నూతనంగా ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సరస్వతి నిలయంగా మంథని నియోజకవర్గం తీర్చిదిద్దుతున్నామని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడ ఏ.టి.సి కేంద్రం ఏర్పాటు కాబోతుందని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రి కు మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ సెంటర్, రైతు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. యువతకు మార్గదర్శకం చేసేందుకు ఏ.టి.సి సెంటర్ ఏర్పాటు కాబోతుందని అన్నారు. మంథని ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టణంలో వివిధ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. పట్టణంలో నిర్మించే కమ్యూనిటీ హాల్స్ మంథని ప్రజలు ఎవరైనా ఉపయోగించుకోవచ్చని అన్నారు. మంథనీ పట్టణ హెడ్ క్వార్టర్ లో 30 కోట్ల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు వేసామని, అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ నిర్మాణానికి కోటి రూపాయలు, మున్నూరు కాపు భవనానికి 60 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు.
మధుర పోచమ్మ ఆలయ అభివృద్ధికి 25 లక్షల, వినాయక మండపం 10 లక్షలు, మహా లక్ష్మి దేవాలయానికి 10 లక్షలు, చిన్నప్ప-పెద్దప్ప ఆలయానికి 10 లక్షలు, మహిళా భవనానికి 50 లక్షల కేటాయించామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు రిక్రియేషన్ అయ్యేందుకు 50 లక్షల మంజూరు చేశామని అన్నారు. పేద ప్రజల ఇంట్లో వివాహాల సమయంలో ఇబ్బందులు కాకుండా ఉండేందుకు కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి కమ్యూనిటీ వాళ్లు చిన్న కమిటీ ఏర్పాటు చేసుకుని త్వరగా తిను కమిటీ హాల్స్ నిర్మాణం పూర్తి చేసుకోవడంలో కృషి చేయాలని అన్నారు. కమిటీ హాల్స్ నిర్మాణానికి అవసరమైన భూమి ఎంపిక చేసి త్వరగా టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఏటీసీ కేంద్రంలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతినెల 2000 రూపాయలను స్కాలర్షిప్ అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా, నగర కాంగ్రెస్ పదవులకు ఆశావహుల జాతర

- కరీంనగర్ డీసీసీ అధ్యక్ష పదవికి వెలిచాల రాజేందర్ రావు దరఖాస్తు
- అధిష్ఠానానికి కాంగ్రెస్ నాయకుల దరఖాస్తుల సమర్పణ

కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి):
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవి కోసం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు తరపున సోమవారం డీసీసీ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించారు. మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు ఈ దరఖాస్తును డీసీసీ పీఆర్వోలు దొంతి గోపి, న్యాత శ్రీనివాస్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ, రాజేందర్ రావు 1981 నుంచి కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ ప్రస్థానం కొనసాగిస్తున్నారని తెలిపారు. రాజేందర్ రావు సమర్థత, అర్హతలను పరిగణనలోకి తీసుకుని డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. ఇదే రోజు కరీంనగర్ జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవుల కోసం ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కూడా జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం 32 మంది, నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం 22 మంది దరఖాస్తు చేశారు. డీసీసీ కార్యాలయ కార్యదర్శులు న్యాత శ్రీనివాస్, దొంతి గోపిలకు ఆశావహులు దరఖాస్తులను అందజేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసిన వారిలో వెలిచాల రాజేందర్ రావు, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆరేపల్లి మోహన్, పత్తి కృష్ణారెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్నా రెడ్డి, కాశి పాక రాజేష్, సత్తు మల్లేశం, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఉట్కూరి నరేందర్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, నెల్లి నరేష్, మహమ్మద్ తాజుద్దీన్, మాచర్ల ప్రసాద్, దాసరి భూమయ్య, తిప్పారపు సంపత్, మహమ్మద్ ఖాలీముద్దీన్, మ్యాకల రవీందర్, సయ్యద్ జమాలుద్దీన్, మూల జైపాల్, మహమ్మద్ అబ్దుల్ సలాం, ఎస్.కె. సిరాజ్ హుస్సేన్, శ్రీపురం నాగప్రసాద్, పడాల రాహుల్, దీకొండ శేఖర్, రుద్ర సంతోష్, ప్యాట రమేష్, గూడెపు సారంగపాణి, చర్ల పద్మ ఉన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసిన వారిలో బానోతు శ్రావణి నాయక్, ముల్కల ప్రవీణ్, షబానా మహమ్మద్, కొరివి అరుణ్ కుమార్, మహమ్మద్ తాజుద్దీన్, మాచర్ల ప్రసాద్, సయ్యద్ ముజీబ్ హుస్సేన్, కంకణాల అనిల్ కుమార్, సర్దార్ ధన సింగ్, మహమ్మద్ అబ్దుల్ సలాం, అస్తపురం రమేష్, ఎస్.కె సిరాజ్ హుస్సేన్, మహమ్మద్ జమాలుద్దీన్, అబ్దుల్ రెహమాన్, బోనాల శ్రీనివాస్, కొట్టే ప్రభాకర్, దీకొండ శేఖర్, గడ్డం శ్రీనివాస్, వీర దేవేందర్ పటేల్, వైద్యులు అంజన్ కుమార్, మహమ్మద్ ఇంతియాజ్ అలీ ఉన్నారు. స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కాంగ్రెస్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులకు అందజేయనున్నట్లు డీసీసీ కార్యాలయ కార్యదర్శులు తెలిపారు.

కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

గొర్రెల మేకల పెంపకం దారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసి గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీతో రెండో విడత గొర్ల పంపిణీ చేయాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సం ఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ డిమాండ్ చేశారు.ఈ రోజు కామారెడ్డిలోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశానికి సురేష్ గోండ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన రవిందర్ మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తున్నారని విమర్శించారు. రెండు సంవత్సరాల నుండి జీవాలకు కనీసం నట్టల మందు కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రతీ రోజు వందలాది గొర్లు వివిధ ప్రమాదాల్లో చనిపోతున్నాయని, ఈ కుటుంబాలకు ఎలాంటి సహకారం అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గొర్లకు ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ పథకం పెట్టాలని కోరారు. పండుగల సందర్భంగా ఉచితంగా గొర్రెలు ఇవ్వాలని గ్రామ పెద్దలు, విడిసి ల వేధింపులు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలన్నారు. వివిధ ప్రమాదాల్లో చనిపోతున్న గొర్ల కాపర్లకు 10లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని కోరారు. గొర్ల పంపిణీ కోసం కొన్ని గ్రామాల్లో కట్టిన డిడిలను వాపస్ ఇవ్వకుండా, గొర్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే గొల్ల కురుమలను సమీకరించి ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కన్వీనర్‌గా సురేష్ గోండా, కో కన్వీనర్లుగా చెల్మేటి గంగాధర్, పెద్దోళ్ల కనుకరాజులను ఎన్నుకున్నారు.

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇస్రో క్విజ్ ఫలితాల విడుదల

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఆధ్వర్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు నిర్వహించిన ఇస్రో క్విజ్ పోటీ ఫలితాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వన్ విడుదల చేశారు. ఈ పోటీ ఈ నెల 8వ తేదీన స్థానిక వశిష్ట డిగ్రీ కళాశాలలో నిర్వహించబడింది. ఇందులో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వివిధ యాజమాన్య పాఠశాలల నుండి పదో తరగతి చదువుతున్న బాలికలు సుమారు 235 మంది విద్యార్థులు ఈ క్విజ్ లో పాల్గొన్నారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి ఎస్.రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధరాం రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సాంగ్వాన్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగంలో ఆసక్తి కనబరచడం అభినందనీయం అని, ఇస్రో క్విజ్ వంటి కార్యక్రమాలు వారి విజ్ఞాన పరిధిని విస్తరించి, భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి మార్గం చూపుతాయి అని, ఇందులో ఎంపిక చేయబడిన విద్యార్థినులను ఇస్రో సందర్శనార్థం తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.

అక్టోబర్ 16న జాబ్ మేళా నిర్వహణ

జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

పెద్దపల్లి,(జనంసాక్షి) : జిల్లాలోని నిరుద్యోగ యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్‌లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 16న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తు న్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ , రిటైల్ ట్రైన్ మొత్తం 50 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35లోపు ఉండాలని, తెలిపారు.ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 16న ఉ.11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 824765 6356,7207917714, 8985336947,8121262441 ఫోన్‌నెంబర్‌లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

మైనార్టీ కోటాలో డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలి

జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ దరఖాస్తు

కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నదనీ, ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి మైనార్టీ కోట కింద తనకు ఇవ్వాలని అధిష్ఠానాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ అభ్యర్థించారు. లేదా కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగానైనా నియమించాలని కోరారు. ఈ మేరకు సోమవారం డిసిసి కార్యాలయంలో పిఆర్ఓలు శ్రీనివాస్, గోపికి, సిరాజు హుస్సేన్ దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో తాను సుదీర్ఘకాలంగా పని చేస్తు న్నానని తమ సేవలను గుర్తించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా లేదా నగర కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమించాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాదేవపూర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశానని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వక్ బోర్డు డైరెక్టర్గా పనిచేశానని అధిష్ఠానం ఏ బాధ్యత అప్పగించిన సమర్థవంతం గా నిర్వర్తిస్తున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని అందులో భాగంగా తనకు డిసిసి లేదా నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి కేటాయించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి చీఫ్ ఎలక్షన్ ఏజెంట్గా పని చేశానని అదేవిధంగా గత పార్లమెంటు ఎన్నికల్లో గుల్బర్గాలో ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించానని తెలిపారు. ఈ సేవలను గుర్తించి తనకు అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. డిసిసి లేదా నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి అప్పగిస్తే తన సామర్థ్యం, సమర్థత నిరూపించు కుంటానని తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకొస్తానని సిరాజు హుస్సేన్ తెలిపారు.

అల్ఫోర్స్‌కు అత్యుత్తమ సిబిఎస్ఈ పాఠశాల అవార్డ్

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి

కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి చాలా విశిష్టమైనదని స్ఫూర్తిదాయకమైనదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఆదివారం రోజు (12వ అక్టోబర్) సాయంకాలం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో నిర్వహించినటువంటి ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలకు అత్యుత్తమ సీబీఎస్ఈ పాఠశాల అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యాసంస్థల ఆరంభం నాటి నుండే విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ, భారతదేశం లోని అగ్రశ్రేణి అధ్యాపకులచే నాణ్యతమైన విద్యను అందిస్తూ, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడమే కాకుండా భారతదేశంలోని ప్రఖ్యాతిగాంచిన విద్యా సంస్థలైన ఐఐటీలు, ఐఐఎంలు, ఎన్ఐటీలు, ఎయిమ్స్, మెడికల్ కళాశాలలో, సీఏ పరీక్షల ఫలితాలలో సీట్లు సాధించే విధంగా విజయం సాధింప చేస్తున్నామని పటిష్టంగా స్థిరపడేటట్టు చేస్తున్నామని గర్వంగా తెలిపారు. విద్యాసంస్థల్లో అవలంబిస్తున్నటువంటి విద్యా విధానాలను అంతర్జాతీయ జాతీయస్థాయిలో ప్రశంసింపబడి విద్యారంగానికి తలమానికంగా నిలుస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని వారు చెప్పారు. విద్యాసంస్థల్లో విద్యా , క్రీడల పట్ల అవలంబిస్తున్నటువంటి విధివిధానాలకు ఆకర్షితులై జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆల్ఫోర్స్ కు పురస్కారాలు వస్తున్నాయని అందులో భాగంగానే ఆదివారం హైదరాబాద్లో గ్లోబల్ ట్రైంఫ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఇండియా కంక్లేవ్ సమావేశంలో రాజకీయ ప్రముఖులు సముద్రాల వేణుగోపాల చారి, సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా బెస్ట్ సీబీఎస్ఈ పాఠశాల అవార్డును స్వీకరించడం జరిగింది. ఈ అవార్డు రావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి చేయూతనందిస్తున్నటువంటి తల్లిదండ్రులకు అంకితమిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బాధ్యతను పెంపొందించినదని చెప్పారు. అవార్డు రావడం పట్ల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాల నేతలు, యువజన, క్రీడా సంఘం ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నరేందర్ రెడ్డి కృషి చాలా స్ఫూర్తిదాయకమని వారి విద్యాసంస్థలు తెలంగాణ, మహారాష్ట్రకు వన్నెతెస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వివిధ విద్యా సంస్థల యజమాన్యాలు, యువజన, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కనీస మద్దతు ధర పోస్టల్ ఆవిష్కరణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) : సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కనీస మద్దతు ధరలు పోస్టర్లు విడుదల చేశారు. సంచాలకులు,మార్కెటింగ్ శాఖ హైదరాబాద్ వారు సరఫరా చేసిన ఎం ఎస్ పి ధరలు మరియు కాటన్ కాపాస్ కిసాన్ యాప్ కి సంబంధించిన కాటన్ ప్రొక్యూర్మెంట్ పోస్టర్ లను సోమవారం కలెక్టరేట్లో ఆవిష్కరించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ వారు రూపొందించిన కనీస మద్దతు ధరలు పోస్టర్లను రైతులకు ఉపయోగం కోసం రిలీజ్ చేయడం జరిగిందని వీటిని జిల్లాలోని ప్రతీ వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సరఫరా చేయడం జరిగినది. ఇక్కడి నుండి గ్రామ పంచాయతీలకు, రైతు వేదికలకు, మండల ఆఫీసులకు సరఫరచేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అధికారులు ముందు సర్వే చేసిన బ్రిడ్జినే నిర్మించాలి

- ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన మడిపల్లి, చెల్పూర్ గ్రామాల ప్రజలు

జమ్మికుంట, అక్టోబర్ 13 (జనం సాక్షి): జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో 18ఇ గేటు ఫ్లైఓవర్ బ్రిడ్జి సంబంధించి రైల్వే అధికారులు ముందు సర్వే చేయించినటువంటి బ్రిడ్జి ప్లానింగ్ ఎవరికీ ఎక్కువగా నష్టం కలుగకుండా పాతదారిలోనే ప్లానింగ్ చేశారని, ఎక్కువగా గవర్నమెంట్ బాటలో వచ్చేటట్లుగా ప్లానింగ్ చేశారని దాన్ని కొందరు కావాలని అడ్డుకుంటున్నారని,ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే మడిపల్లి,చెల్పూర్ గ్రామాల రైతులకు ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటుందని మడిపల్లి, చెల్పూర్ గ్రామాల ప్రజలు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చామన్నారు.ఈ సందర్భంగా రెండు గ్రామాల ప్రజలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో మడిపల్లి,చెల్పూర్ గ్రామాల మధ్య సుమారు 5 కోట్లతో తారు రోడ్డు నిర్మించాలని,అలాగే మడిపల్లి, చెల్పూర్ మధ్యలో గల వాగు మీద సుమారు 2 కోట్లతో బ్రిడ్జి నిర్మించారని ఈ రెండు గ్రామాల ప్రజలే కాకుండా ఇల్లంతకుంట మండలంలోని కనగర్తి శ్రీరాములపల్లె, లక్ష్మాజీ పల్లి జమ్మికుంట మండలంలో అంకుశ పూర్, కమలాపూర్ మండల్ భీంపల్లి గ్రామాల ప్రజలు వారి అవసరాల కొరకు నిత్యం తరచూ హుజురాబాద్,కరీంనగర్ ఈ రోడ్డు మార్గం ద్వారానే నిత్యం ప్రయాణం చేస్తారన్నారు. ఎందుకంటే వారికి సుమారుగా 12 నుండి 15 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని,మడిపల్లి ప్రజలకు చెల్పూర్ శివారుకు భూములు ఉన్నాయని, అలాగే చెల్పూర్ వాసులకు మడిపల్లి శివారుకు భూములు ఉన్నాయని నిత్యం గేటు అటు ఇటు దాటుతుంటారని, కొందరు కావాలని బ్రిడ్జిని అడ్డుకుంటున్నారన్నారు. రైల్వే అధికారులు ప్లానింగ్ చేసినట్టుగానే బ్రిడ్జిని కట్టవలసిందిగా రైతులు ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గత సంవత్సరం నుండి రోడ్ సైడ్ టెస్టింగ్ బోర్లు మట్టి సాయిల్స్ తీసి బ్రిడ్జి ఇక్కడ ఓకే అనిఅధికారులు చెప్పారన్నారు. ఇక్కడ బ్రిడ్జి నిర్మించకుంటే మడిపెల్లి, చెల్పూర్ గ్రామాల రైతులు, ప్రజలు వ్యవసాయ పనుల నిమిత్తం రోజు రాకపోకలు సాగిస్తుంటారని వారికి చా

భారీ వర్షాలు.. గ్రామాలకు నిలిచిన రాకపోకలు

ఎర్రవల్లి, గోకారం, చంద్రాయిన్ పల్లి గ్రామాలకు అంతరాయం

చారకొండ, అక్టోబర్ 13 (జనంసాక్షి) : మండల పరిధిలో ఆదివారం రాత్రి ఎడతెరిపి లేకుండా సుమారుగా నాలుగు గంటల పాటు భారీ వర్షం కురిసింది.భారీ వర్షాలకు ఎర్రవల్లి, గోకారం, చంద్రాయిన్ పల్లి గ్రామాలకు వెళ్లే వారికి వాగులు ప్రవహించడంతో మూడు గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగామారింది.చారకొండ మండలంలోని గ్రామాలలో వర్షాలకు అధిక జలపాతం రావడంతో వాగులు ఉప్పొంగి పలు గ్రామాలకు అంతరాయం ఏర్పడి నిత్యవసర సరుకులు, తెచ్చుకోవడానికి చారకొండ, కల్వకుర్తి ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు,ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కల్వకుర్తి నుండి గోకారం చంద్రాయన్ పల్లి వెళ్లే బస్సు వర్షాలకు రోడ్లు తెగిపోవడంతో ఎర్రవల్లి వరకే వచ్చి వెళ్ళిపోతుందని,కల్వకుర్తి,తాండ్ర గ్రామాలకు వెళ్లే విద్యార్థులకు చదువుకు ఆటంకం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారు.ఎర్రవల్లి వాగు ఉధృత తగ్గిన తర్వాత రోడ్డు మరమ్మతులు చేయించి బస్సు వచ్చే మార్గం చేయాలని ఇరు గ్రామాల ప్రజలు గ్రామ పెద్దలను, అధికారులను వేడుకుంటున్నారు. మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల వెళ్లే రహదారిలో వాగు ఉధృతంగా ప్రవహించడంతో అటువైపు వెళ్లే వ్యవసాయ దారులకు మరియు ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పలేదు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి,అక్టోబర్ 13(జనంసాక్షి) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజా వాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా వాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ బనావత్ వనజతో కలిసిలి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వేములవాడ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన బండి వెంకటమ్మ ధర్మారం మండలం పత్తిపాక రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 785, 786, మల్లాపూర్ గ్రామం లోని సర్వే నెంబర్ 132 లో గల తమ భూమి ఆక్రమణకు గురైందని, రికార్డులను పరిశీలించి ఆ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి రాయమల్లు సర్వేనెంబర్ 314 లో ఉన్న ఎకరం ఎనిమిది గంటల భూమి తన కుమారునికి పట్టా చేశానని, వృద్ధాప్యంలో తనకు తిండి పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆ భూమి తిరిగి తన పేరు మీద పట్టా చేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.డి.ఓ కు రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన రాజేశ్వరి తమకు భూమి లేదని, ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన బి.లావణ్య తనకు కల్వచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, తనకు భూమి రత్నాపూర్ గ్రామంలో ఉందని అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ గురుకులంలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

- మల్దకల్ నుంచి బదిలీ తర్వాత విషాదం
- పూర్తి విచారణకు కలెక్టర్ ఆదేశాలు

మహబూబ్‌నగర్/మల్దకల్ అక్టోబర్ 13 (జనంసాక్షి) : మహబూబ్‌నగర్ జిల్లా రూరల్ మండలం రామ్‌రెడ్డి గూడెం సోషల్ వెల్ఫేర్ గురుకులంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని ప్రియాంక (15) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రానికి చెందిన నగేష్, పద్మమ్మ దంపతుల ఐదు మంది కుమార్తెల్లో మూడోవ వారు ప్రియాంక. పదవ తరగతి వరకు మల్దకల్ మండలం గురుకులంలోనే చదువుకున్న ఆమెకు ఇంటర్‌లో సీటు వచ్చాక మల్దకల్ గురుకులం నుంచి మహబూబ్‌నగర్ గురుకులానికి బదిలీ చేశారు. మూడు రోజుల క్రితం హాస్టల్ వాతావరణం బాగాలేదని, అసౌకర్యంగా ఉందని తల్లిదండ్రులకు చెప్పిన ప్రియాంక సోమవారం వస్తామని తల్లిదండ్రులు నచ్చజెప్పినా, సోమవారం ఉదయం హాస్టల్ బాత్‌రూంలో ఆత్మహత్యకు పాల్పడింది. బాత్‌రూం తలుపు తెరవక పోవడంతో ఇతర విద్యార్థులు గమనించి వార్డెన్‌కు తెలిపారు. వెంటనే తలుపు తెరిచి ప్రియాం కను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించినా, వైద్యులు ఆమెను మృతిప్రకటించారు. హాస్టల్‌లో 800 మందికిపైగా విద్యార్థులు ఉండటంతో అసౌకర్యంగా ఉండటమే ఆత్మహత్యకు కారణమని తండ్రి నగేష్ ఆరోపించారు. మృతురాలి వద్ద సూసైడ్ నోట్ లభ్యమైందని, హాస్టల్ వాతావరణమే ప్రధాన కారణమని పోలీసులు తెలిపారు. ఘటనపై తీవ్ర విషాదం చోటు చేసుకుంది. జిల్లా విద్యార్థులు, కుటుంబ సభ్యులు షాక్‌లో మునిగారు. పూర్తి విచారణకు ఆదేశించిన కలెక్టర్, ఘటన వెనుక దాగిన కారణాలు తెలుసుకోవాలని అధికారులు ఆదేశించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంచుల కోసం బయటికి వెళ్లిన వారికి పార్టీలో స్థానం లేదు

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

జడ్చర్ల, అక్టోబర్ 13 (జనంసాక్షి): పార్టీకి మోసం చేసి సంచుల కోసం బయటికి వెళ్లిన వారికి పార్టీలో చోటు లేదని, పార్టీకి మోసం వారిని తిరిగి తీసుకోవడం జరగదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలు లేవని, సర్పంచ్ పదవి కోసం సొంత తమ్ముడిని హత్య చేశారు. ఇక ముందు ఎమ్మెల్యే పదవి కోసం నన్ను కూడా చంపొచ్చు అంటూ వ్యాఖ్యలు చేశారు. వారి కోసం నేను ప్రభుత్వాన్ని జెడ్ కేటగిరి సెక్యూరిటీ అడగాలా అని అన్నారు. ఎన్నికల ముందు మేము ఓడిపోవాలని ప్రయత్నం చేసిన వారిని పార్టీలోకి తీసుకోవడాన్ని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరు ఒప్పుకునే పరిస్థితి లేదన్నారు. పార్టీకి మోసం చేసి సంచుల కోసం పార్టీ నుంచి బయటికి వెళ్లిన వారికి పార్టీలో స్థానం లేదని, వారికి అపాయింట్ మెంట్ కూడ దొరకదని, కావాలనే ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. పార్టీకి ద్రోహం చేసిన వారిని తిరిగి పార్టీలో చేర్చుకోవడంపై ముఖ్యమంత్రి, పిసిసి చీఫ్ క్లారిటీతో ఉన్నారన్నారు. నేను ఎవరు పేరు తీసుకొని అనట్లేదని, కాంగ్రెస్ పార్టీలో ఫ్యాక్షనిస్టులకు స్థానం లేదని ఒకసారి పిసిసి ఇచ్చిన స్టేట్మెంట్ మేరకే చెప్పానని అన్నారు.

గద్వాల జిల్లాకు బహుముఖ అభివృద్ధి ప్రణాళికలు

నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి

గద్వాల్ నడిగడ్డ, అక్టోబర్ 13 (జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లాకు బహుముఖ అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి అన్నారు. నాగరికర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డా. మల్లు రవి ని గద్వాల సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మోహన్ రావు కలిసి గద్వాల అభివృద్ధి కోసం పలు వినతులను సమర్పించినట్లు అందుకు స్పందించిన మల్లు రవి జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై హామీలు ఇచ్చినట్లు మోహన్ రావు తెలిపారు. మండలల పునర్విభజనలో భాగంగా బిజ్వారం,పూడూరులను నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలని సూచించినట్టు అలాగే దేవాదాయ శాఖ పరిధిలో గద్వాల నది అగ్రహారం సమీపంలో ఉన్న పురాతన ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఎండోమెంట్ లో విలీనం చేసే చర్యలు తీసుకుంటామని చెప్పారని,విద్యా రంగంలో, ఐటీఐ కాలేజీని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ గా అభివృద్ధి చేయడానికి కృషి జరుగుతోందని, దీనిని టెండర్ దశకు తీసుకువచ్చిన ఘనత తనదే అన్నారు. అలాగే అర్ధన్తరంగా నిలిచిన ఐటిఐ కాలేజ్ బిల్డింగ్ ను పూర్తి చేస్తామన్నారనీ, గద్వాల మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ డిగ్రీ కళాశాల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా జిల్లాలో వెటర్నరీ, ఫిషరీస్ కాలేజీలు స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ప్రతిపాదనలు పంపుతామని హామీ ఇచ్చారనీ,వైద్య రంగంలో, గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం హార్ట్ సంబంధిత చికిత్సలకు అవసరమైన 2డి ఎకో, అల్ట్రాసౌండ్ మిషన్లకు టెక్నీషియన్, రేడియాలజిస్ట్ లేనందున వీరిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించేందుకు కలెక్టర్ , మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌లకు ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారనీ,స్మృతి వనంలో యోగా కేంద్రం, తాగునీటి సదుపాయం, విద్యుత్, వసతి వంటి అన్ని ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశిస్తానని చెప్పారనీ, గద్వాల కోట పరిరక్షణలో భాగంగా రాజులు నిర్మించిన మెట్ల బావులు యథాతథ స్థితిలో ఉండేలా సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారనీ,అదే విధంగా గద్వాల రైల్వే మిగులు భూమిలో ఇ ఎస్ ఐ ఆసుపత్రి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని, గద్వాల రైల్వే జంక్షన్‌గా ఉన్నందున ప్రతీ ఎక్స్‌ప్రెస్ రైలు ఇక్కడ ఆగేలా రైల్వే మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేస్తానని, అదనంగా రవాణా సౌకర్యాల కోసం ఓఆర్‌ఆర్ బ్రిడ్జి ప్రతిపాదనను కూడా పంపుతానని,రైతు సంక్షేమం కోసం జిల్లాలో పత్తి, సీడ్ పంటల పరిశోధన కేంద్రం, అలాగే ధరూర్ మండల శివారులో 50 ఎకరాల ప్రభుత్వ భూమిలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు కోసం కలెక్టర్‌కు ఆదేశాలు ఇవ్వనున్నట్టు తెలిపారనీ,ఈనెల 16న శ్రీశైలం దేవస్థానం కు పీఎం నరేంద్ర మోడీ రాక సందర్భంగా ఆలంపూర్ నవ బ్రహ్మాలయాలు జోగులాంబ దేవాలయానికి యునెస్కో గుర్తింపు పొందేందుకు కృషి చేస్తానని డా. మల్లు రవి తెలిపారనీ సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కె.మోహన్ రావు తెలిపారు.

పరామర్శించేందుకొస్తే ప్రాణం పోయింది!

మహబూబ్ నగర్ బ్యూరో 13(జనం సాక్షి) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రణయ్ కార్డియాక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నాగర్ కర్నూల్ జిల్లా తాడూరుకు చెందిన అబ్దుల్ సలీం(52) మృతి చెందాడు. చికిత్స పొందుతున్న బందువులను పరామర్శించేందుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంకు వచ్చిన సలీంకు చెమటలు పట్టడం, నలతగా ఉండటంతో సమీపంలోని ప్రణయ్ కార్డియాక్ ఆసుపత్రికి వెళ్ళాడు. పరీక్షించిన వైద్యులు అత్యవసరంగా స్టంట్ వేయాల్సి ఉందని శస్త్ర చికిత్స చేయాలన్నారు. డబ్బులు చెల్లించిన అనంతరం చికిత్స ప్రారంభించారని బందువులు తెలిపారు. స్టంట్ వెస్తున్న సమయంలో వైద్యుల నిర్లక్ష్యంతో సలీం మృతిచెందాడని, ఏ విషయం తమకు చెప్పకుండా గోప్యంగా ఉంచారన్నారు. ఆ తర్వాత కూడా వెంటిలెటర్‌పై ఉంచామని మెరుగుపడుతున్నారని అంటునే.. 2 గంటల తర్వాత మృతి చెందినట్టు వైద్యులు తెలిపినట్టు బొరుమన్నారు. దీంతో మృతుడి కుటుంబసభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని కుటుంబసభ్యులకు నచ్చజెప్పి అంబులెన్స్‌లో పార్థివదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స కోసం వస్తున్న రోగులకు సరైన చికిత్స అందక మృత్యువాత పడుతుంటే వైద్యారోగ్య శాఖకు పట్టింపులేదని బందువులు మండిపడ్డారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులలో సరైనా చికిత్స అందక ఎంతోమంది చనిపోతున్నారని మైనారిటి రిజర్వేషన్ ఫ్రంట్ హనీఫ్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు.

స్విమ్మర్ ఎమ్ఎ రెహమాన్‌కు ఇర్ఫానీ అవార్డు

ఖాక్ ఎ తైయిబా ఫౌండేషన్ తరపున నగదు పురస్కారం

సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 13 (జనం సాక్షి) స్విమ్మింగ్‌లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించి విజయ వాడ, బెంగళూర్‌లో జాతీయస్థాయిలో పాల్గొన్న సంగారెడ్డి పట్టణానికి చెందిన యువ స్విమ్మర్ మహమ్మద్ అబ్దుర్ రహమాన్ సిద్ధీఖ్ కు ఇర్ఫాని దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ, స్థానిక ఎమ్మెల్యే తనయుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతా సాయినాథ్, టియు డబ్ల్యూజేఐ జేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏకె పైసల్ చేతుల మీదగా ఇర్ఫానీ అవార్డును అందజేశారు అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ యువత క్రీడలలో ముందుకు సాగి రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. స్విమ్మింగ్ లో ప్రతిభ కనబరిచిన ఎమ్ ఎ రెహమాన్ క్రమశిక్షణతో, కష్టపడి సాధించిన విజయం అందరికీ ఆదర్శమని అభినందించారు. పేద కుటుంబం నుంచి వచ్చి మెడికల్ కాలేజీలో ఫ్రీ సీట్ సంపాదించిన మహమ్మద్ ఒబేద్ కు అదేవిధంగా స్విమ్మింగ్ లో ప్రతిభ కనబరిచిన మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ లకు ఒక్కొక్కరికి 15 వేల చొప్పున 30 వెళ్ళ రూపాయలు ఖాక్ ఎ తైయిబా ఫౌండేషన్ తరపున మహమ్మద్ అలీ అసీర్ సాహాబ్ నగదు పురస్కారాన్ని అందజేశారు.

ప్రియాంక హత్య వెనుక ఉన్న వారిని అరెస్టు చేయాలి

జిల్లా ఎస్పీకి ప్రజా సంఘాల నాయకుల ఫిర్యాదు

గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 13 (జనం సాక్షి): జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ ని కలిసి ప్రియాంక హత్య వెనుక ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి, రిమాండ్ చేయాలని సోమవారము జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకు ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు.జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామంలో ప్రియాంక హత్య వెనుక ఉన్న నిందితులు ను వెంటనే రిమాండ్ చేయాలని ఎస్పీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదే విధంగా ప్రియాంక హత్యకు కారణమైనటు వంటి వాళ్ళును వెంటనే రిమాండ్ చేసి ప్రియాంక ఆత్మకి శాంతి చేకూరాలని అని ఎస్పీకి విన్నవించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు పాల్గొన్నారు.

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీలో బయటపడ్డ వర్గ విభేదాలు

చేవెళ్ల, అక్టోబర్13 (జనంసాక్షి) : చేవెళ్ల కాంగ్రెస్ పార్టీలో మరోమారు వర్గ విభేదాలు బయటపడ్డాయి. డిసిసి అధ్యక్ష పదవి కోసం కాంగ్రెస్ ముఖ్య నేతల నుంచి అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని అట్లాస్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకులుగా తమిళనాడు చెందిన పార్లమెంట్ సభ్యుడు రాబర్ట్ బ్రూస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేదికపై నేతల ప్రసంగం అనంతరం మండల నాయకుల రచ్చ మొదలైంది. మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తనను వేదికపైకి పిలువ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేయరా అంటూ ప్రశ్నించారు. వేదికపై డమ్మీ బీసీలను కూర్చోబెట్టారంటూ మండిపడ్డారు. పరుష పదజాలంతో దూషణలకు దిగాడు. దీంతో అక్కడే ఉన్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి సైతం వాదనకు దిగారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇంతకు ఏ పార్టీ, అధికారిక, పార్టీ సమావేశాలకు తమను ఆహ్వానించడం లేదని వాపోయారు. ఆనాడు నీవేం చేశామంటూ శ్రీనివాస్ గౌడ్‌పై ధ్వజమెత్తారు. ఈ సమయంలో కొంతసేపు గందరగోళం ఏర్పడింది. ప్రస్తుత ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి స్థానిక సీనియర్ నేతలు కలుగజేసుకొని శాంతింపజేశారు.

సోయాబీన్ కొనుగోలు కేంద్రాలు ఎక్కడ?

- అయోమయంలో రైతన్నలు
- సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ వ్యాపారులు

ఝరాసంగం, అక్టోబర్ 13(జనం సాక్షి): ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా క్షేత్ర స్థాయిలో అది కనిపించడం లేదు. అరు గాలం వ్యయ ప్రయాసాలకు ఓర్చి పంటలు పండించిన రైతులు ప్రభుత్వాలు సకాలంలో నాఫెడ్ లేదా మార్కెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పంటను కొనుగోలు చేయక రైతులు అయోమయంలో ఉన్నారు. ప్రస్తుతం సోయాబీన్ పంట చేతికి వచ్చింది. మండలంలో ఈ సీజన్లో 4721 ఎకరాలలో రైతులు సోయాబీన్ పంట వేశారు. ఈ సంవత్సరం వర్షాలు ఎడతెరిపి లేకుండా కురియడంతో సోయాపంట దిగుబడి తగ్గిందని రైతులు వాపోతున్నారు. చివరకు ఉన్న పంటను రాసులు పట్టినా ఇప్పటికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. ఒక ఎకరంలో సోయాబీన్ పంట పండించడానికి సుమారు 25వేయిల రూపాయల పెట్టుబడి అయితుందని రైతులు చెబుతున్నారు. ఈ సీజన్లో ఎకరానికి 6 లేదా ఏడు క్వింటాళ్ళ దిగుబడి మాత్రమే వస్తుందని ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరకు అమ్మితే గిట్టుబాటు కాదని రైతులు వాపోతున్నారు.

ప్రారంభంకాని కొనుగోలు కేంద్రాలు

సోయాబీన్ పంటను పండించిన రైతులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. చేతికి వచ్చిన పంటను అమ్ముకుని పెట్టుబడులకు తెచ్చిన అప్పులు చెల్లిద్దామంటే ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. దిగుబడి తగ్గి మార్కెట్లో ధర లేకపోవడంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే మద్దతు ధరకు అమ్ముకుని కొంతలో కొంతైనా ఉపశమనం పొందవచ్చని రైతులు భావిస్తున్నారు. సోయాబీన్ పంటకు కేంద్ర ప్రభుత్వం క్వింటాల్కు 5328 రూపాయలు మద్దతు ధర ప్రకటించింది. ప్రైవేట్ వ్యాపారలు క్వింటాల్కు3800 నుండి 4000 రూపాయల వరకు ధర వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు,క్వింటాల్ వద్ద సుమారు 1500 రూయాలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు.ఇదే అదునుగా భావించి ప్రైవేట్ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రాంభించి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ధ్వని కాలుష్యంపై ఉక్కుపాదం

పటాన్చెరు అక్టోబర్13 (జనం సాక్షి) : గల్లీ రోడ్లపైన జాతీయ రహదారులపైన రయ్,రయ్ అంటూ దూసుకెళ్తూ దుమ్ము రేపుతూ మితిమీరిన ధ్వని కాలుష్యాన్ని సృష్టిస్తున్న మోటార్ సైకిళ్లను, వాహనదారుల పైన పటాన్చెరు పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. సోమవారం ఒక రోజున 31 వాహనాలను పట్టుకొని చలాన్లు విధించారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఉదయం నుండి పటాన్చెరు సబ్ డివిజన్‌లోని మూడు చోట్ల ఇస్నాపూర్ జాతీయ రహదారి పైన అలాగే అమీన్పూర్ లోని బీరంగుడ నుంచి కృష్ణారెడ్డిపేట వైపు వెళ్లే దారిలో అలాగే పటాన్చెరు పట్టణంలో జాతీయ రహదారిపైన లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ వెహికల్ చెకింగ్ నిర్వహించారు. అందులో భాగంగా మితిమీరిన ధ్వని కాలుష్యాన్ని సృష్టిస్తున్న 31 మోటార్ సైకిళ్లను పట్టుకొని వాటి సైలెన్సర్లను తొలగించి చలాన్లు విధించినట్లు తెలిపారు. మోటార్ సైకిళ్ల ధ్వని కాలుష్యంపై నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని అన్నారు.ఈ వాహన తనిఖీల్లో ట్రాఫిక్ సీఐ లాలూ నాయక్ మరియు లా అండ్ ఆర్డర్ ఎస్ఐలు ఆసిఫ్ అలీ, అభిమాన్ సింగ్ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో అందరిచూపు డిసిసివైపే..



- హైదరాబాద్‌లో ఆశావహుల ప్రయత్నాలు
- సీటు ఇప్పటికే కన్ఫర్మ్ అంటూ ప్రచారం

మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) : మహబూబ్ నగర్ జిల్లాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నిక ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. జిల్లా కాంగ్రెస్ డిసిసి పదవి ఎవరిని వరిస్తుందోని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డజన్ మందికిపైగా ఆశావాహులు డిసిసి పదవి దక్కించుకునేందుకు ఇప్పటికే హైదరాబాద్ కేంద్రంగా లాబియింగ్ మొదలుపెట్టారు. మొదటినుంచి కాంగ్రెస్ లో పని చేసిన సీనియర్ నాయకులతో పాటు ప్రస్తుత నాయకులు కూడా డిసిసి పీఠంపై కన్నేయడంతో ఈ పదవికి తీవ్ర పోటీ నెలకొంది. వాస్తవానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కోసం పోటీ చేసే దరఖాస్తుదారులు కేవలం 6 మందికి అవకాశం కలిపిస్తామని ఎన్నికల పరిశీలకులు నారాయణస్వామి స్పష్టం చేశారు. గతంలో ఎలాంటి పదవులు లేకున్నా పార్టిలో పనిచేస్తున్న వారితో పాటు ప్రస్తుతం పదవులు అనుభవిస్తున్న నాయకులు కూడా డిసిసి అధ్యక్ష పదవి రేసులో ఉండటం ఇక్కడ ఆసక్తి రేపుతుంది.

రేసులో ఉన్నవారు వీరే..

ప్రస్తుత డిసిసి అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డితో పాటు అనేకమంది నాయకులు డిసిసి అధ్యక్ష పదవి కోసం మహానేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జిఎంఆర్ కాంగ్రెస్ నాయకులైన ఎన్ పి వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్, ఎం.సురేందర్ రెడ్డి, మన్నే జీవన్ రెడ్డి, అమరేంద్ర రాజు, రాఘవేంద్ర రాజు, భీమకవి వసంత, సిరాజ్ ఖాద్రి, ఎస్ వినోద్ కుమార్, వంటి నాయకులు మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని ఆశిస్తూ తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రజావసరాలు పట్టకుండా కబ్జాలు

- లే ఔట్లలో పార్కుల ఆక్రమణలు
- హైడ్రా ప్రజావాణికి 48 ఫిర్యాదులు

హైదరాబాద్, అక్టోబర్ 13 (జనంసాక్షి) : ప్లాట్ పక్కన పార్కు ఉంటే మాయం చేస్తున్నారు. డెడ్ ఎండ్ రోడ్డు ఉంటే కబ్జా చేస్తున్నారు. లే ఔట్ స్వరూపాలను మార్చేస్తున్నారు. చెరువులను కలుపుతూ సాగే వరద కాలువలను కూడా ఇష్టానుసారం మలుపులు తిప్పుతున్నారు. దీంతో కాలనీలు, బస్తీలు నీట మునుగుతున్నాయని పలువురు నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. రహదారులను ఆక్రమించేసి వ్యాపారాలు చేస్తుండడంతో ఆ మార్గంలో వెళ్లడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు వాపోయారు. శ్మశానవాటికలతో పాటు చెరువులను చెరబడుతున్నారని పలురువు హైడ్రాను ఆశ్రయించారు. రావిర్యాల పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ కంటే ఎక్కువ నీరు వచ్చి చేరడంతో పైన ఉన్న హెచ్ఎండీఏ అనుమతి పొందిన లే ఔట్లు కూడా మునిగిపోతున్నాయని పలువురు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ – మల్

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
14 అక్టోబర్ 2025

మహిళా సిఎం ఇలాగే మాట్లాడుతారా?

- సిఎం మమత వ్యాఖ్యలపై మండిపాటు
- ఒడిషా మహిళా కమిషన్ ఆగ్రహం

భువనేశ్వర్, అక్టోబర్ 13 (జనంసాక్షి) : ఒడిషా వైద్యవిద్యార్థినిపై బెంగాల్లో అత్యాచార ఘటనపై సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై మహిళలు, మహిళా సంఘాలు మండిపడుతున్నాయి. పశ్చిమ బెంగాల్లో ఒడిశాకు చెందిన వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచార ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఆ బాధ ఆమెకు ఏం అర్థమవుతోందని ఒడిశాకు చెందిన మహిళా నేతలు మండిపడ్డారు.మహిళల భద్రతకు భరోసా ఇవ్వకుండా.. రాత్రి బయటకు వెళ్లొదంటూ మమత చేసిన వ్యాఖ్యలు సరికాదని ఒడిశా మహిళా కమిషన్ ఛైర్పర్సన్ శోవ్నా మోహంతీ విమర్శించారు. దీదీగా పేరుపొందిన ఒక మహిళా నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం షాక్కు గురిచేసిందన్నారు. బెంగాల్ లోని మహిళలకు ఇది అవమానం అని ఒడిశా డిప్యూటీ సీఎం ప్రవతి పరిదా తీవ్రంగా స్పందించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోకుండా.. లింగ ఆధారిత అసమానత్వాన్ని తీసుకువస్తూ, బాలికల హక్కులు ప్రశ్నించడం ఏమాత్రం సరికాదన్నారు. ఆ విద్యార్థినిపై ఎలాంటి కనికరం లేకపోతే.. ఆ విషయాన్ని ఒడిశా ప్రభుత్వానికి రాతపూర్వకంగా తెలియ జేయండని అసహనం వ్యక్తంచేశారు. బాధితురాలు ప్రైవేటు మెడికల్ కాలేజీలో చదువుతోంది. అర్ధరాత్రి 12.30కి అమ్మాయి బయటకు ఎలా వచ్చింది? నాకు తెలిసినంతవరకు ఈ ఘటన అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. ఆ సమయంలో ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది. తీవ్ర దిగ్భ్రాంతి కలిగించే ఘటన. ఇటువంటి వాటిని తమ ప్రభుత్వం సహించదు. దోషులను కఠినంగా శిక్షిస్తాం అని మమత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆమె బయటకు వెళ్లింది రాత్రి ఎనిమిది గంటలకు అని భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఒడిశా లోని బాలేశ్వర్ జిల్లాకు చెందిన యువతి(23) పశ్చిమబెంగాల్ దుర్గాపుర్లోని ఓ ప్రైవేటు వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం రాత్రి ఆమె ఫ్రెండ్తో కలిసి బయటకు వెళ్లగా, పలువురు దుండగులు వారిని వెంబడించారు. ఆ ఫ్రెండ్ను తరిమేసి.. ఆ విద్యార్థినిని సమీప అడవిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తాజాగా నాలుగో నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. దీనిపై బెంగాల్లోనూ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. గతంలోనూ ఓ మెడికోపై అత్ఆచారం చేసి హతమార్చారు.

బీసీ గురుకుల విద్యార్థికి స్వర్ణ పథకం

- జాతీయ రికార్డును బద్దలు కొట్టి స్వర్ణ పథకం సాధించిన బీసీ గురుకుల విద్యార్థి
- అభినందించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు

హైదరాబాద్ (జనంసాక్షి) : హన్మకొండ బాయ్స్ బీసీ గురుకుల పాఠశాల లో పదో తరగతి చదువుతున్న లవ్లిత్ సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య'లో పాల్గొని జాతీయ రికార్డు ను బద్దలు కొట్టాడు. స్వర్ణ పతకం సాధించాడు. భువనేశ్వర్లో నిర్వహించిన నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో ట్రయథ్లాన్ కేటగిరీలో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి కంచు లవ్లిత్ బంగారు పతకాన్ని సాధించాడు. తెలంగాణకు చెందిన లవ్లీత్.. ట్రయథ్లాన్ ఈవెంట్లో స్వర్ణ పతకం సాధించాడు. రాష్ట్ర కీర్తిని జాతీయ స్థాయిలో నిలబెట్టాడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సెక్రటరీ శ్రీధర్, ఎంజెపి కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు. 2510 పాయింట్లతో జాతీయ రికార్డును బద్దలు కొట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో ఉన్నా క్రీడా స్ఫూర్తిని గుర్తించి ప్రభుత్వం వారిని ప్రోత్సహించడం ద్వారా జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని క్రీడా పోటీల్లో తెలంగాణ విద్యార్థులు పతకాలు సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

సీజనల్ వ్యాధులు తగ్గుముఖం

- గతేడాది కంటే తక్కువగా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ కేసులు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖాన్ల పనితీరు, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం సెక్రటేరియట్లో ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెండేండ్లతో పోల్చితే, ఈ ఏడాది డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర కేసులు గణనీయంగా తగ్గాయని హెల్త్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తూ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవీంద్ర నాయక్ మంత్రికి వివరించారు. గతేడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకూ చికున్గున్యా కేసులు 361 నమోదవగా, ఈ ఏడాది జనవర్ నుంచి సెప్టెంబర్ వరకూ 249 కేసులు మాత్రమే నమోదయ్యాయని వెల్లడించారు. ఇదే సమయంలో గతేడాది 226 మలేరియా కేసులు నమోదవగా, ఈ ఏడాది 209 కేసులు మాత్రమే వచ్చాయన్నారు. గతేడాది టైఫాయిడ్ కేసులు 10,149 నమోదవగా, ఈ ఏడాది 4600 మాత్రమే నమోదయ్యాయని అధికారులు వివరించారు. గతేడాదితో పోలిస్తే డెంగీ కేసులు 2900 తక్కువగా నమోదయ్యాయని అధికారులు తెలిపారు. ఈ మేరకు అధికారులు మంత్రికి నివేదిక అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల ప్రభావం తక్కువగా ఉండడం అభినందనీయమన్నారు. మొత్తంగా చూసినప్పుడు కేసులు తక్కువగా ఉన్నప్పటికీ, గ్రేటర్ హైదరాబాద్, మరో నాలుగైదు జిల్లాల్లో స్వల్పంగా కేసులు పెరిగాయని, ఆయా జిల్లాల్లో యాంటిలార్వల్ ఆపరేషన్ను విస్తృతం చేయాలన్నారు. ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయని, ఆయా జిల్లాల్లోని హాస్పిటళ్లలో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బందిని అప్రమత్తం చేయాలని మంత్రి సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాతావరణంలో వస్తున్న మార్పులు, ఆ మార్పుల వల్ల ప్రబలే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేసి, ప్రజలకు అవగాహన కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు పడుతున్న జిల్లాల్లో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పర్యటించాలని మంత్రి ఆదేశించారు. ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకున్నట్టే, ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలను ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇంట్లో, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు. ఒకవేళ సీజనల్ వ్యాధుల బారినపడితే, ప్రభుత్వ దవాఖాన్ల వైద్య సేవలను ఉపయోగించుకోవాలని మంత్రి కోరారు. ప్రభుత్వ దవాఖాన్లలో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

అలాంటి వార్తలు షేర్ చేయొద్దు

తెలంగాణ పోలీసుల హెచ్చరిక

హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ పోలీసులు సామాజిక మాధ్యమాల వినియోగదారులకు హెచ్చరిక జారీ చేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఏ వార్తను లేదా సమాచారాన్ని అయినా క్షుణ్ణంగా పరిశీలించకుండా, నిజానిజాలు నిర్ధారించుకోకుండా గుడ్డిగా ఫార్వార్డ్ చేయవద్దని సూచించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రకటన విడుదల చేశారు. తప్పుడు సమాచారాన్ని తొందరపడి ప్రచారం చేయరాదని, వార్తల్లోని సత్యాసత్యాలను నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే వాటిని ఇతరులతో పంచుకోవాలని సూచించారు. అసత్య వార్తల ప్రచారంలో భాగస్వాములు కావొద్దని హితవు పలికారు. వాట్సాప్ గ్రూపులు, ఇతర సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తప్పుడు వార్తలను ప్రచారం చేస్తే చట్టపరమైన చిక్కుల్లో పడతారని హెచ్చరించారు.

జూబ్లీహిల్స్లో 200 నామినేషన్లు వేస్తాం

- తెలంగాణ మాల సంఘాల జేఏసీ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్13 (జనంసాక్షి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం జిల్లాల వారీగా 200 మంది మాలలు నామినేషన్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలంగాణ మాల సంఘాల జేఏసీ ప్రకటించింది. రాష్ట్రంలో ఆరు నెలలుగా జరిగిన ఉద్యోగ నియామకాల్లో ఎస్సీల్లోని 58 కులాలకు తీరని అన్యాయం జరిగిందని పేర్కొంది. కాంగ్రెస్ను ఓడించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జేఏసీ ఛైర్మన్ మందాల భాస్కర్, అధ్యక్షుడు చెరుకు రాంచందర్ పేర్కొన్నారు. సోమవారం సోమాజిగూడలోని ప్రెస్క్లబ్లో వారు మాట్లాడారు. 'ఎంపెరికల్ డేటా తీసుకుని, అన్ని వర్గాలతో చర్చించి వర్గీకరణ చేస్తామన్నారు. అవేవీ చేయకుండానే వర్గీకరణ చేసి 58 కులాల గొంతు కోశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం అని జేఏసీ నేతలు తెలిపారు.

చర్లపల్లి జైలు దేశానికి ఆదర్శం

- ఖైదీల సంక్షేమంలో నెంబర్ వన్
- జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా విజన్ భేష్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడి
- చర్లపల్లి జైలును సందర్శించిన కేంద్ర మంత్రి

హైదరాబాద్ (జనంసాక్షి) : ఖైదీల సంక్షేమంలో చర్లపల్లి జైలులో చేపడుతున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఖైదీలకు బీమా సౌకర్యం కల్పించడంతోపాటు, వారి కుటుంబ సభ్యులకు వడ్డీలేకుండా రుణ సదుపాయం కల్పించడం అభినందనీయమన్నారు. మహిళా ఖైదీల పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదవిస్తూ ఫీజులను కూడా జైళ్ల శాఖ చెల్లించడం గొప్ప విషయమన్నారు. ఈ విషయంలో జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా విజన్ ను అభినందించకుండా ఉండలేమన్నారు. కస్టడీ-కేర్-కరక్షన్కు సౌమ్య మిశ్రా నిజమైన ఆచరణ రూపమిస్తున్నారని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు చర్లపల్లి జైలును సందర్శించారు. జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రాతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. చర్లపల్లి జైలులో చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి పరిశీలించారు. ఖైదీల కోసం ఏర్పాటు చేసిన ఇండస్ట్రీలను, వారు తయారు చేస్తున్నఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు. గోశాలను సందర్శించారు. గోవులకు స్వయంగా తన చేతితో మేత తిన్పించారు. ఒక లేగకు 'క్రిష్ణ' అంటూ నామకరణం చేశారు. జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన రిక్రియేషన్ క్లబ్, బంతి పూల వనాన్ని సందర్శించారు. తేనె టీగలతో తేనె ఏ విధంగా పడుతున్నారనే విషయాన్ని స్వయంగా తిలకించారు. అనంతరం ఖైదీల కోసం జైళ్ల శాఖ చేపట్టిన సంస్కరణలను కేంద్ర మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఖైదీల సంక్షేమం, చర్లపల్లి జైలు అభివృద్ధి విషయంలో జైళ్ల శాఖ డీజీ విజన్ అద్భుతమని కేంద్ర మంత్రి కొనియాడారు. ఇతర రాష్ట్రాల జైళ్ల శాఖలు సైతం చర్లపల్లి జైలును సందర్శించి సంస్కరణలు అమలు చేసేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఖైదీలు తయారు చేస్తున్న ఉత్పత్తులు నాణ్యమైనవిగా ఉన్నందున హైదరాబాద్ లో 'ప్రత్యేకంగా మేళా' నిర్వహించి ఆయా ఉత్పత్తులు ప్రజలకు అందించాలని సూచించారు. జైళ్ల శాఖకు కేంద్రం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, చర్లపల్లి జైలు సూపరింటెండ్ శివకుమార్ గౌడ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రూ.251 కోట్లతో సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి

- శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య పెరుగుతుంది
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ములుగు ప్రతినిధి/ మేడారం, అక్టోబర్ 13(జనంసాక్షి) : అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జీ మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారానికి హెలీకాప్టర్లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారంలో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు. సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తి చేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జీ స్థానిక మంత్రి, జిల్లా అధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు. పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్ని విషయాలలో అధికారులకు తగు సూచనలు కూడా చేశామని పేర్కొన్నారు. ఈ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధి చేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతో విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. 2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణ లో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూరదృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు.

ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరిష్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రూ.25 లక్షల నగదు స్వాధీనం

హైదరాబాద్, అక్టోబర్ 13 (జనంసాక్షి) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఎన్నికల తనిఖీల్లో భాగంగా స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ (ఎస్ఎస్టీ) రూ.25 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. ఈ నగదు శ్రీ జైరాం తలాసియా అనే వ్యక్తి నుండి స్వాధీనం చేసుకున్నారు. ఆయన విశాఖపట్నం జిల్లాలోని సీతమ్మధార ఎన్ఈ లేఅవుట్, ఫ్లాట్ నెం.194 నివాసి. ఆయన కారులో యూసుఫ్గూడ వైపు ప్రయాణిస్తుండగా మైత్రీవనం ఎక్స్ రోడ్ వద్ద సారథి స్టూడియో సమీపంలో ఎస్ఎస్టీ బృందం తనిఖీ చేయగా, రూ.25 లక్షల నగదు లభ్యమైంది. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా స్వాధీనం చేసిన నగదును మధురానగర్ పోలీస్స్టేషన్లో అప్పగించారు.

చిరుత గోర్లు చోరీ కేసులో వ్యక్తికి మూడేండ్ల జైలు

కొత్తగూడెం, అక్టోబర్ 13 (జనంసాక్షి) : చనిపోయిన చిరుత పులి గోర్లు చోరీ చేసిన వ్యక్తికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.సాయి శ్రీ సోమవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాలు.. చంద్రుగొండ మండలం అబ్బుగూడెం బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నంబర్ 35 (బి-2) ప్రాంతంలో 2016 జూలై 3న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం.రమేష్బాబు వ్యక్తిగత సమా చారం ఆధారంగా తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి మృతదేహం కనబడింది. దానికి గోర్లు కోసి తీసుకెళ్లినట్లు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు సమీప ప్రాంతంలో వెతికినప్పుడు మరో చిరుత పులి మృతదేహాన్ని కనుగొన్నారు. ఈ ఘటనపై రామవరం రేంజ్ ఆఫీసర్ జి.మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు. విచారణలో ముద్దాయిలు రెండు మేకలు కనబడక పోవడంతో అడవిలో వెతుకుతూ చిరుత పులులు వాటిని చంపేశాయని భావించి, మోనోక్రో టోఫాస్ అనే విషమం దును మేకలపై ప్రయోగించినట్లు తేలింది. ఆ మేకల ను తిన్న రెండు చిరుత పులులు చనిపోయాయి. తదుపరి దర్యాప్తులో మొదటి చిరుత పులి నాలుగు కాళ్ల గోర్లు మరకల లక్ష్మారెడ్డి వద్ద నుండి రికవరీ చేశారు. ఈ కేసులో అబ్బు గూడెం గ్రామానికి చెందిన భూష సత్యం, పోతిని మంగయ్య, బుస హనుమంతరావు, కర్రీ ఆశయ, మరకల లక్ష్మారెడ్డి, మిడియా లక్ష్మయ్యలపై చార్జ్షీట్ దాఖలు చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370